

# రంగాతో అంబటికి పోలికా?

## వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం -విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం-ప్రభాతవార్త

వంగవీటి రంగా వంటి మహా నాయకుడితో అంబటి రాంబాబు ను పోల్చడం సిగ్గుచేటని విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ మండి పడ్డారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పేదల కోసం ప్రాణాలు అర్పించిన వంగవీటి రంగా స్థాయికి అంబటిని తీసుకు రావడం వైసీపీ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని రంగా వంటి నేతతో పోల్చడం అవమాన కరమని ఆయన వ్యాఖ్యానించారు. వంగవీటి 8వ పేజీలో

# గాజువాక అభివృద్ధిపై 'పల్లా' స్పెషల్ ఫోకస్!

## వీఎంఆర్‌డీఏ కమిషనర్‌తో ఎమ్మెల్యే సమీక్ష -ఫీల్డ్‌లోకి వెళ్లి సమస్యల పరిశీలన.. అధికారులకు కీలక ఆదేశాలు



గాజువాక, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం జీవీ ఎంసీ జోనల్-6 కార్యాలయంలో వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనం తో కలిసి ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అభి వృద్ధి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**నిధుల వినియోగం.. పనుల్లో వేగం**

సమావేశంలో భాగంగా వీఎంఆర్‌డీఏ నిధులతో చేపడు తున్న వివిధ పనుల ప్రస్తుత స్థితిగతులను పల్లా సమీక్షించారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి జాప్యం జరగకూడదని, గడువులోగా పనులు పూర్తి చేయాలని కమిషనర్‌ను కోరారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల విస్తరణ వంటి కీలక అంశాలపై చర్చించారు.

**క్షేత్రస్థాయిలో పర్యటన**

సమీక్ష అనంతరం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. క్షేత్రస్థాయిలో పనుల నాణ్యతను 8వ పేజీలో

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు భేటీ



8లో

# రైల్వే పనులు వేగవంతం చేయాలి




8లో

# నేడు 'గ్రేటర్' బడ్జెట్



## రూ.4047.12 కోట్లతో రూపకల్పన -ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో చర్చ

(ప్రభాతవార్త- విశాఖపట్నం)

మహా విశాఖ నగరపాలక సంస్థ భారీ అంకెలతో ఒక రాష్ట్రాన్ని తలపించే బడ్జెట్ ను నేడు బడ్జెట్ ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రవేశ పెట్టనున్నారు. 2026 -27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.4047.12 కోట్లతో తయారుచేసిన బడ్జెట్ ను ఇప్పటికే స్టాండింగ్ కమిటీ ఆమోదించిందని కార్యదర్శి బివి రమణ తెలిపారు. జీవీఎంసీలో అత్యధిక ఆదాయం ఆస్తి పన్నులు ద్వారా రూ. 550 కోట్లు, స్థిరాస్తుల బదలాయింపు ద్వారా రూ. 200 కోట్లు, ఖాళీ స్థలాల పన్నుల ద్వారా రూ.80 కోట్లు, సాధారణ పరిపాలన ద్వారా రూ .126.26 కోట్లతో పాటు వివిధ పద్ధతుల ద్వారా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వివిధ ప్రాజెక్టులు రూపంలో మరో రూ .264.56 కోట్లు నిధులు వస్తాయని అంచనా వేశారు. టౌన్ ప్లానింగ్ విభాగం నుండి రూ.543 కోట్లు, అమృత్ ద్వారా రూ.162 కోట్లు, 8వ పేజీలో

# ఎన్ఎడి పై ఓవర్ ఆర్వోబి పనులను పరిశీలన

## వాహనాల రాకపోకలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని మెట్రోపాలిటన్ కమిషనర్ ఆదేశం



విశాఖపట్నం, ప్రభాతవార్త

క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా విఎంఆర్డీఎ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మంగళవారం వేగవంతంగా జరుగుతున్న ఎన్ఎడి పై ఓవర్ ఆర్వోబి పనులను పరిశీలించి పనులను ఫిబ్రవరి 10వ తేదికల్లా వాహనాల రాకపోకలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పెదగంట్యాడ సెంట్రల్ మీడియన్ పనులను అదేవిధంగా గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుతో కలిసి దయాళ్ నగర్ వెంకటాద్రి కొండపైనున్న వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి కైలాసగిరి తరహాలో పార్కు అభివృద్ధి చేయడానికి, అదేవిధంగా పెదగంట్యాడలో ఉన్న సుమారు 5.00 ఎకరాల ఖాళీ స్థలాన్ని స్థానిక యువతకు ఉపయోగపడేవిధంగా క్రీడా మైదానం అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. నగరంలోని వన్ టౌన్ నుంచి యారాడ బీచ్ వరకు ప్రతిపాదిత రోడ్డు ప్రాంతాలను కూడా శాసన సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మెట్రోపాలిటన్ 8వ పేజీలో

# సూపర్ బజార్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



13లో

# సముద్రంలో వలలో చిక్కుకున్న ఆలివ్ రిడ్లీ తాబేళ్లను రక్షించిన భారత నౌకాదళం



విశాఖపట్నం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

సముద్రంలో పాత చేపల వలకి చిక్కుకున్న రెండు ఆలివ్ రిడ్లీ తాబేళ్లను భారత నౌకాదళం రక్షించింది. తీరప్రాంత భద్రతా గస్తీ నిర్వహిస్తున్న భారత నౌకాదళ నౌక తర్ముగ్లికి చెందిన డైవర్లు, నీటిలో కొట్టుకుపోతున్న చేపల వలల్లో చిక్కుకున్న రెండు ఆలివ్ రిడ్లీ తాబేళ్ల తారస్పడ్డాయి. దీంతో వాటిని పరీక్షించి తాబేలు బ్రతికే ఉన్నాయని గుర్తించి వాటిని వలలు నుండి తప్పించి రక్షించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాథమిక విధులతో పాటు, అవకాశం లభించినప్పుడల్లా సముద్ర పర్యావరణ వ్యవస్థ పరిరక్షణతో సహా విస్తృత సముద్ర ప్రయోజనాలను పరిరక్షించడానికి భారత నౌకాదళం కట్టుబడి ఉంది అని చెప్పారు.

# కూటమి నేతల ఆగడాలపై పోలీసులకు ఫిర్యాదు

## కూటమి నేతలకు రోజులు దగ్గర పడ్డాయి -గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి



8లో

# తాయత్తు చేతిలో పెట్టి గిరిజన మహిళ నుండి బంగారం చోరీ



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

పూజ చేస్తే నీకుటుంబం బాగు పడుతుందంటూ తాయత్తు చేతిలో పెట్టి బంగారు నగలు తీసుకొని ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పరారయ్యారు. మారు మూల గ్రామం కావడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజవొమ్మంగి మండలం కొమరాపురం గ్రామానికి చెందిన కె.లోవకుమారి అనే గిరిజన మహిళ రాజవొమ్మంగి ఆశ్రమ పాఠశాలలో చదువు తున్న తన కుమార్తెని చూడటానికి ఒకటో తేదీ మధ్యా హ్నం గ్రామ చింత చెట్టు వద్ద దిమ్మ పై కూర్చోంది. వాతంగి వైపు నుండి మోటార్ బైక్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు మేము జడ్డంగి వైపు వెళుతున్నామని చెప్ప డంతో ఆమె బైక్ 8వ పేజీలో

# ఏఎస్‌సి అర్జున్ ఏఐ శక్తితో నేరస్తులను గుర్తింపు



విశాఖపట్నం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రైల్వే స్టేషన్‌లో ఏఐ-శక్తితో కూడిన రైల్ రోబో కాప్ "ఏఎస్‌సి అర్జున్" అతిపెద్ద విజయాన్ని సాధించింది. రైల్ రోబోకాప్ "ఏఎస్‌సి అర్జున్" తన ఏఐ-శక్తితో నేరస్తులను గుర్తించింది. సోమ వారం రాత్రి 20:10 గంటలకు, నిఘా మరియు పెట్రోలింగ్ కోసం నియమించబడిన రైల్ రోబోకాప్ " అర్జున్", తెలిసిన నేరస్తుల డేటాను లోడ్ చేశారు. దీంతో రోబో డేటా బేస్ ఉప యోగించి నేరస్తుల ముఖ చిత్రాన్ని సరిపోల్చడం ద్వారా ఒక అనుమానితుడిని గుర్తించింది. ఈ వ్యవస్థ వెంటనే విశాఖపట్నంలోని ఆర్పిఎఫ్ సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను అప్రమత్తం చేసింది. హెచ్చరిక అందిన వెంటనే, విధుల్లో ఉన్న సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బిఎస్. నారాయణ ప్రత్యక్ష సీసీటీవీ ఫీడ్‌ను విశ్లేషించి, వెంటనే స్టేషన్‌లో ఉన్న వాల్టెయిర్ డివిజన్‌కు చెందిన క్రైమ్ ప్రివెన్షన్ డిటెన్షన్ స్క్వాడ్ బృందంతో పాటు విధుల్లో ఉన్న అధికారి సబ్ ఇన్‌స్పెక్టర్ 8వ పేజీలో

# పంజాబ్ నేషనల్ బ్యాంక్ రెండు నూతన బ్రాంచులు ప్రారంభం





8లో

# రంగాతో అంబటికి పోలికా?

7వ పేజీ తరువాయి ..

రంగా పేరు పలకడానికి కూడా అర్హత లేని వ్యక్తిని ఆయనతో సరిపోల్చడం ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. కాపులపై దాడులు అంటూ కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ కావాలనే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వంగవీటి రంగా, ముద్రగడ వంటి అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడటం సరికాదని స్పష్టం చేశారు. హింస, దాడులు వైసీపీ పాలనకు గుర్తులుగా మారాయని విమర్శించారు. తిరుపతి లడ్డూ విషయంలో నిజాలు వెలుగులోకి రావడంతో వాటిని ఎదుర్కోలేక కులాల ప్రస్తావన తెరపైకి తెస్తున్నారని అన్నారు. గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు భయం, అసహనంతో చేసిన ఆరోపణలేనని పేర్కొంటూ, వైసీపీ తన రాజకీయ పంథాను మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# గాజువాక అభివృద్ధిపై 'పల్లా' స్పెషల్ ఫోకస్!

7వ పేజీ తరువాయి ..

పరిశీలించడమే కాకుండా, స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల నిర్వహణపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించారు.

### అధికారులకు డెడ్ లైన్....

పర్యటనలో ఎమ్మెల్యే వెంట ఉన్న అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. "సమస్య ఏదైనా సరే.. పరిష్కారం త్వరగా ఉండాలి. ప్రజల ఇబ్బందులను గమనిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి" అని పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ పర్యటనలో స్థానిక కార్పొరేటర్లు, జీవీఎంసీ మరియు వీఎంఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.

# ఏఎస్‌సి అర్జున్ ఏఐ శక్తితో నేరస్తులను గుర్తింపు

7వ పేజీ తరువాయి ..

వి. కీర్తి రెడ్డికి సమాచారం అందించారు. అప్రమత్తంగా వ్యవహరించిన బృందం సమన్వయంతో తనిఖీ నిర్వహించి, అలవాటు పడిన హడప శివ (39 సంవత్సరాలు) అతని సహచరుడు జి.భాంగారు ను విజయవంతంగా పట్టుకుంది. ఇద్దరు ప్రయాణ టిక్కెట్లను చూపించకపోవడంతో తదుపరి చర్య కోసం విశాఖపట్నంలోని ఆర్పిఎఫ్ పోస్ట్‌కు తరలించారు. వారి తల్లిదండ్రుల వివరాలుతోపాటు ధృవీకరణలో ఇద్దరూ రాయగడ పోలీస్ స్టేషన్‌లో విస్తృతమైన నేర చరిత్రలు నమోదు చేయబడిన కఠినమైన అలవాటు పడిన నేరస్థులని, అనేక సంవత్సరాలుగా దొంగతనం, దోపిడీ, దోపిడీ, దాడి ఆయుధ సంబంధిత కేసులు వంటి బహుళ తీవ్రమైన నేరాలకు పాల్పడినట్లు తేలింది. అరెస్టును వెంటనే జీఆర్పి విశాఖపట్నంకు సమాచారం అందించబడింది ఆర్పిఎఫ్, జీఆర్పి వారి బృందాలు మరింత ఉమ్మడి విచారణను నిర్వహించాయి. వివరణాత్మక విచారణ తర్వాత, అనుమానితులు చెల్లుబాటు సరైన టికెట్లు కూడా లేకుండా స్టేషన్ ప్రాంతంలోకి ప్రవేశించారని రైల్ రోబోకాప్ " అర్జున్" ముఖ గుర్తింపు వ్యవస్థ ద్వారా ప్రారంభ దశలోనే గుర్తించబడ్డారని నిర్ధారించారు. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా మాట్లాడుతూ, విశాఖపట్నం స్టేషన్‌లో రైల్ రోబోకాప్ "ఏ ఎస్ సి అర్జున్" ద్వారా రద్దీగా ఉండే ప్రజా ప్రాంతంలో అలవాటు పడిన నేరస్థులను గుర్తించి పట్టుకోవడంలో ఈ సంఘటన విజయవంతమైందని అన్నారు. రైల్వే భద్రతను పెంచడంలో, నేరాలను ముందస్తుగా నిరోధించడంలో ఆధారిత నిఘా ముఖ గుర్తింపు సాంకేతికత యొక్క ప్రభావాన్ని ఈ విజయం స్పష్టంగా ప్రదర్శిస్తుందని, తద్వారా ప్రయాణీకులకు సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారిస్తుందని ఆయన అన్నారు.

# ఎన్ఎడి ఫై ఓవర్ ఆర్వోబి పనులను పరిశీలన

7వ పేజీ తరువాయి ..

కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో స్పష్టమైన ప్రణాళిక, కాలపరిమితి, పారదర్శకత ఉండాలని తెలిపారు. ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా అధికారుల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని సూచించారు. కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్, కార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్‌విఎస్ఎన్ రాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే పనులు వేగవంతం చేయాలి..

విశాఖపట్నం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

డిఆర్ఎం కార్యాలయంలో జరిగిన డిఆర్‌యుసిసి సమావేశంలో పలు అంశాలను సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రస్తావనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఎంతో పేరు ప్రఖ్యాతలుగాంచిన శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి దేవాలయానికి రైల్వే స్థలం కేటాయించాలని రైల్వే స్టేషన్ నుంచి చిలకపేట వరకు కాంపౌండ్ వాల్ నిర్మించి గ్రీనరీ ఏర్పాటు చేయాలని జ్ఞానాపురం రైల్వే స్టేషన్ వెనక గేటు దగ్గర ఫుట్ బాత్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని తగినంత భద్రత కల్పన, ఫుట్ పాత్ నిర్మాణం చేపట్టాలని రైల్వే జోన్ పనులు వేగవంతం చేయాలని విశాఖపట్నం ప్రయాణించే రైళ్ల లో విశాఖ ప్రజలకు రిజర్వేషన్ కోట పెంచాలని జ్ఞానాపురం అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద కాంపౌండ్ వాల్ లేకపోవడం వలన అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ నేపధ్యంలో రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలని సౌత్ నియోజకవర్గంలో పొల్యూషన్ నుంచి నివారణకు విశాఖపట్నం నుండి రేకులు పెంచి తొందరగా ఏ రోజుకు ఆరోజు కార్గోను క్లియర్ చేయవలెనని పోర్ట్ ఏరియా (జ్ఞానపురం , అంబేద్కర్ విగ్రహం వద్ద ) అధిక సంఖ్యలో శానిటరీ సిబ్బంది ఏర్పాటు చేయాలని విశాఖ రైల్వే కళ్యాణ మండపం ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంక్ రెండు నూతన బ్రాంచులు ప్రారంభం

విశాఖపట్నం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

పంజాబ్ నేషనల్ బ్యాంక్ వినియోగదారుల సౌకర్యార్థం రెండు నూతన బ్రాంచ్‌లు ప్రారంభించారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్బి), విశాఖపట్నం సర్కిల్ పరిధిలోని సీతమ్మధార, ఎండాడ ప్రాంతాల్లో రెండు నూతన బ్రాంచ్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ మేనేజర్ వందనా పాండే ముఖ్యఅతిథిగా పాల్గొని బ్రాంచ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్ ఇతర బ్యాంకు అధికారులు సిబ్బంది హాజరయ్యారు. సీతమ్మధార బ్రాంచ్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ విశాఖపట్నం సర్కిల్లో 68వ బ్రాంచ్గా, ఎండాడ బ్రాంచ్ 69వ బ్రాంచ్గా ప్రారంభమైంది. విశాఖపట్నం సర్కిల్ పశ్చిమగోదావరి నుండి శ్రీకాకుళం వరకు అన్ని జిల్లా కేంద్రాలను కవర్ చేస్తూ గ్రామీణ, నగర ప్రాంతాల్లో విస్తృత సేవలను అందిస్తోంది. జోనల్ మేనేజర్ వందనా పాండే మాట్లాడుతూ, ప్రతి పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్లో రిటైల్, అగ్రి, ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) సంబంధిత అన్ని బ్యాంకింగ్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బ్యాంక్ ఉత్పత్తులన్నీ డిజిటలైజ్ చేయబడి, పీఎన్బీ అధికార వెబ్సైట్ ద్వారా డిజిటల్ ప్లాట్ఫారమ్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న 132వ స్థాపన దినోత్సవం (ఏప్రిల్ 12, 2026) నాటికి డిజిటల్ లెండింగ్లో రూ.1 లక్ష కోట్ల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంక్ కృషి చేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్కు విజయవాడ, విశాఖపట్నం అనే రెండు సర్కిళ్ళు ఉన్నాయని ఆమె వివరించారు. నూతన ప్రభుత్వ పాలనలో అమరావతి, విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలుగా ఎదుగుతున్నాయని, ఈ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణకు పీఎన్బీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని అన్నారు. సర్కిల్ హెడ్ ఆనందకుమార్ నాయకత్వంలో విశాఖ పట్నం సర్కిల్ జోన్ స్థాయిలో అగ్రస్థానంలో, దేశవ్యాప్తంగా రెండో స్థానంలో నిలుస్తూ విశేష ప్రగతి సాధిస్తోం దని బ్యాంక్ అధికారులు తెలిపారు. నూతన బ్రాంచ్ల ద్వారా స్థానిక ప్రజలకు మరింత సమర్థవంతమైన, ఆధునిక బ్యాంకింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు. సీతమ్మధార బ్రాంచ్ మేనేజర్ కాశీ విశ్వనాథం ఎండాడ బ్రాంచ్ మేనేజర్ ధర్మేందసూరె పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో..

విశాఖపట్నం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం న్యూఢిల్లీలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు గారు తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. పౌర విమానయాన శాఖ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ప్రధానంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కిన ప్రాధాన్యత, వివిధ రంగాలకు కేటాయించిన నిధులు మరియు కేంద్రం నుంచి అందనున్న ప్రోత్సాహకాలపై వీరు అభిప్రాయాలను పంచుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఏ విధంగా దోహదపడుతుందనే అంశంతో పాటు, పౌర విమానయాన రంగంలో రాష్ట్రానికి చేకూరే లబ్ధిని గురించి చర్చించారు.

# నేడు 'గ్రేటర్' బడ్జెట్

డిపాజిట్లు అడ్వాన్సుల ద్వారా రూ.382.79 కోట్లతో కలిపి మొత్తంగా రూ.3814.41 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. పబ్లిక్ వర్క్స్ ఇంజనీరింగ్ విభాగానికి రూ.1018.18 కోట్లు ఖర్చు అవుతుందని, పారిశుద్ధ్య నిర్వహణ పాటు పట్టణ ఆరోగ్యానికి రూ.544.94 కోట్లు, నీటి సరఫరాకు రూ.260.08 కోట్లు, సాధారణ పరిపాలన విభాగాలకు రూ.375.82 కోట్లు, వీధి దీపాలకు రూ.12.91 కోట్లు , వివిధ ప్రాజెక్టులకు రూ.67.35 కోట్లు , యు సి డి కి రూ.16.43 కోట్లు, టౌన్ ప్లానింగ్ కు 23.93 కోట్లు, విద్యకు రూ.2.25 కోట్లు, పార్కులు , లీజర్స్ , సెమీట్రీల కు 36.14 కోట్లు ద్వారా మొత్తం 4047.12 కోట్లు ఖర్చు అవుతుందని ఈ బడ్జెట్ రూపకల్పనలో సిద్ధం చేశారు.

### ఇప్పటికే 'స్థాయీ' ఆమోదం

జీవీఎంసీ బడ్జెట్ ను ఇప్పటికే స్థాయి సంఘం ఆమోదం లభించడంతో కౌన్సిల్ ఆమోదానికి నేడు మేయర్ కౌన్సిల్లో బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే ఈ బడ్జెట్ పై విపక్షాలు మండిపడ్డాయి. విశాఖ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని, జీవీఎంసీ లో వస్తున్న ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో ఇతర అవసరాలకు వాడుకొని అంకెల గారడీతో మహా బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారనీ ఇది విశాఖ ప్రజలను మోసం చేయడమేనని విపక్షాల కార్పొరేటర్లు అభిప్రాయపడ్డారు.

# కూటమి నేతల ఆగడాలపై పోలీసులకు ఫిర్యాదు

గాజువాక, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులే లక్ష్యంగా దాడులు చేయడం, ప్రజల మనోభావాలను దెబ్బతీయడం పరిపాటిగా మారిందని గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి న్యూపోర్టు పోలీస్ స్టేషన్ కు చేరుకుని, సిఐ కామేశ్వర రావుకు ఫిర్యాదు అందజేశారు.

### శాంతిభద్రతలు క్షీణించాయి..

ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కూటమి నేతలు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. హిందువుల మనోభావాలను కించపరిచేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడమే కాకుండా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి వంటి నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఫ్లెక్సీలు పెట్టడం దారుణమన్నారు.

### భౌతిక దాడులపై ఆగ్రహం..

వైయస్ఆర్ సీపీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజిని, బ్రహ్మనాయుడు వంటి వారిపై భౌతిక దాడులకు పాల్పడటం, ఆస్తులను ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు. శాంతిభద్రతలను గాలికొదిలేసి కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ గుడివాడ అనూష, మొహమ్మద్ ఇమ్రాన్, ఉరుకూటి చందు, నాయకులు గుడివాడ లతీష్, మర్దపూడి పరదేశి,పల్లా చిన్నతల్లి, మడిష అప్పలరాజు, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, కొయ్య భారతి, రోజారాణి,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాపురంలో భారీగా రేషన్ బియ్యం పట్టివేత

## -కార్డన్ సెర్చ్‌లో దొరికిన 10 క్వింటాళ్ల అక్రమ నిల్వలు

గాజువాక, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త



పేదల బియ్యం పక్కదారి పడుతున్న వైనాన్ని మల్కాపురం పోలీసులు మరోసారి బట్టబయలు చేశారు. మంగళవారం మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీ కాలనీ, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో పోలీసులు మెరుపు తనిఖీలు (కార్డన్ సెర్చ్) నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 1000 కిలోల పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మల్కాపురం సిఐ గొలగాని అప్పారావు తెలిపిన వివరాలు ప్రకారం.. మల్కాపురం ఎస్.హెచ్.ఓ నేతృత్వంలో సిబ్బంది బాపూజీ కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తుండగా ఒక ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు సదరు ఇంటిపై దాడి చేశారు. ఈ తనిఖీల్లో సుమారు 40 కిలోల బరువున్న 25 బియ్యం బస్తాలు లభ్యమయ్యాయి. మొత్తం టన్ను (1000 కిలోలు) బరువున్న ఈ బియ్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచినట్లు పోలీసులు గుర్తించి, వాటిని సీజ్ చేశారు. ప్రభుత్వం నిరుపేదల కోసం పంపిణీ చేసే బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి, అధిక ధరకు విక్రయించేందుకు నిల్వ ఉంచినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ అక్రమ నిల్వలకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ఈ సందర్భంగా మల్కాపురం సిఐ గొలగానిఅప్పారావు హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎస్ ఐ అప్పలనాయుడు,కానిస్టేబుల్ మురళి పాల్గొన్నారు.

# రాజకీయాలకు తావులేని

## సేవాతత్పరులు ఎం.వి.ఆర్ -నేడు అంగరంగ వైభవంగా

## అనకాపల్లిలో జన్మదిన వేడుకలు

అనకాపల్లి, ఫిబ్రవరి 3; ( ప్రభాత వార్త)



ప్రముఖ పారిశ్రామిక వేత్త, ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు ( ఎం. వి ఆర్) గడచిన దశాబ్ద కాలంగా నిరంతరం వివిధ సేవా కార్యక్రమాలతో తన ఉదారతను చాటుకుంటున్నారు. విద్య, వైద్యం, ఆధ్యాత్మికం, ఇతర విబిన్నవార్గాలకు చెందిన నిరుపేదలకు అర్ధిక బరోసా కల్పిస్తూ సేవాతత్పరతలో తనకంటూ ఒక ప్రత్యేక ఒరవడి చాటు కుంటున్నారు. ఎం వి ఆర్ జన్మదిన వేడుకలను ఆయన అబిమానులు బుధవారం ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎం వి ఆర్ అనకాపల్లి వాసి అయినప్పటికి విశాఖ ఉమ్మడి జిల్లాల కు చెందిన ఏప్రాంతం వారైనా సహాయం ఆడిగిందే తడువుగా ఇట్టే స్పందిస్తూ తన సేవాతత్పరతను చాటుకుంటున్నారు.మారుమూల గ్రామీణులకు తీర్ధయాత్రలకు ఉచిత బస్సు వసతి కల్పిస్తూ వినూత్నవరవడి లో ఆధ్యాత్మిక సేవలను అందిస్తున్న ఘనతను చాటుకుంటున్నారు. ఎం వి ఆర్ అందించిన ఆర్ధిక తోడ్పాటుతో



అనకాపల్లి జిల్లాలో పెద్ద సంఖ్యలో శిధిలమైన దేవాలయాల పునర్ నిర్మాణానికి నోచుకున్నాయి. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు సమకూర్చడం, పేదలకు అన్నదానం, ప్రబుత్వపాఠశాలలో వసతుల మెరుగు, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల సదుపాయాల కల్పన కు పెద్దమొత్తంలో స్వంత నిదులు ఖర్చు చేశారు. అయ్యప్ప అంబలం పూజా కార్యక్రమాలు తోపాటు సుమారు 50 వేల మందితో అనకాపల్లి లో ఎం వి ఆర్. నిర్వహించిన వెంకటేశ్వరకళ్యాణానికి పలువురు ప్రముఖ ఆద్యాత్మిక గురువులు విచ్చేశారు. గత ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనాలని లివింగ్ రాజకీయ పార్టీల నుండి అందిన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించారు. ప్రత్యేక్ష రాజకీయాల్లో పాల్గొనాలని అబిమానులు నుండి చాలా కాలంగా నెలకొన్న వత్తిడి మరింత పెరుగుతోంది. వచ్చే ఉగాది తరువాత ప్రముఖ రాజకీయపార్టీ కండువా తప్పుకోవడం ఖామనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఎం వి ఆర్ వీరాబిమాని అవ్వ స్పష్టం చేశారు.

# టీడీపీ లీగల్ సెల్ విస్తృత స్థాయి సమావేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త



విశాఖపట్నం పార్లమెంట్ టీడీపీ లీగల్ సెల్ విస్తృత స్థాయి సమావేశం విశాఖపట్నం జిల్లా టీడీపీ కార్యాలయంలో లీగల్ సెల్ విస్తృత స్థాయి సమావేశం పార్లమెంట్ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ సమక్షంలో జరిగినది. ఈ సమావేశంలో టీడీపీ బలపరచిన డాక్టర్ నర్రా వెంకట రమణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ నర్రా వెంకట రమణ నెం.136 కి మొదట ప్రాధాన్యత ఓటు వేయాలని తీర్మానించారు.

# విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రేమ్ కుమార్

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్ ప్రేమ్ కుమార్ అన్నారు. చిన్న గదిలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బక్కన్నపాలెంను మంగళవారం డీఈవో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం ఎలా ఉందో స్వయంగా తిని పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థులు పాఠశాలలో మౌలికల వసతులు అభివృద్ధిపై చర్చించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య పరీక్షలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం క్వీన్ మేరీ బాలికల పాఠశాల పాత పోస్ట్ ఆఫీస్ దరి నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉచిత కంటి అద్దముల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆ స్కూల్ లో 87 మంది విద్యార్థులు కి కళ్ళద్దాలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వర రావు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ వీ మీనాక్షి,39 వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ సాదిక్, ఎం ఇ వో పుష్పరాగం, హెడ్ మాస్టర్ జోగేంద్రనాథ్, హెల్త్ ఎడ్యుకేటర్ బేగం,ఆప్తాల్మిక్ ఆఫీసర్ లు ఉమా శ్రీనివాస్, సురేష్, అనిత తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఎఫ్ఆర్‌కు బీచ్ రోడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి :జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ) కు దేశ విదేశాల నుండి ఎంతోమంది అతిథులు వస్తారని అందుకు విశాఖ బీచ్ రోడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఫిబ్రవరి 15వ తేదీ నుండి జరుగనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొరకు జీవీఎంసీ పనులపై ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాలను జీవీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ ముందుగా ఆర్కే బీచ్ వద్ద ఒక పొర వేసిన బీటీ రోడ్డును పరిశీలించారు. బీచ్ రోడ్డులో, బీచ్ లో వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్మికులతో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని, బీచ్ క్లీనింగ్ మిషన్ల సహాయంతో ఇసుకలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని , రాత్రి పారిశుద్ధ్య పనులపై నిత్య పర్యవేక్షణ జరపాలని ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. విద్యుత్ దీపాలు, సోలార్ లైటింగ్ అన్ని పూర్తిస్థాయిలో వెలిగేలా నిరంతర పర్యవేక్షణ జరుపుతూ తగిన చర్యలు చేపట్టాలని, ఫుట్ పాతులను మరమ్మతులు చేపట్టి పెయింటింగ్ పనులు, రోడ్డు మార్కింగ్ లు పూర్తి చేయాలన్నారు.

# తాయత్తు చేతిలో పెట్టి గిరిజన మహిళ...

7వ పేజీ తరువాయి ..

ఎక్కింది. మార్గమధ్యంలో బైక్ ఆపినీ కుటుంబం కష్టాల్లో ఉందని పూజలు చేస్తామని చెప్పిచేతులో తాయత్తు, ఒక రాగి రేకును పెట్టి దిష్టి తీస్తామని చెప్పి బంగారు వస్తువులు తీసుకొని అక్కడ నుండి పరారయ్యారు. ఇలాంటి సమస్యలపై వెంటనే పోలీసులు దృష్టి కి తేవాలని ఎస్.ఐ చినబాబు అన్నారు. గ్రామాల్లో అవగాహన సదస్సులను పెడతామన్నారు.

# ఉక్కు జీతాల్లో 'కోత'.. 12న సమ్మె!

గాజువాక,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త




విశాఖ స్టీల్ ప్లాంట్‌లో వరుసగా మూడో నెల ఉత్పత్తి ఆధారిత వేతనాలు చెల్లించడంపై కార్మికులు భగ్గుమంటున్నారు. కేవలం 9,200 మంది సిబ్బందితో పని చేయించుకుంటూ, సాంకేతిక సమస్యల సాకుతో జీతాలు తగ్గించడం అన్యాయమని సీఐటీయూ నేత అయోధ్య రామ్ మండి పడ్డారు. యాజమాన్యం తీరుకు నిరసనగా ఈ నెల 12న సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించారు.


**వార్త CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ నేను సామోజు లీల సాయి శ్రీనివాస్ (Samoju Leela Sai Srinivas), తండ్రి: సామోజు బ్రహ్మాజీ, జననం: 21-12-1997, నివాసం: డోర్ నెం. 32-12-331/102, ఫ్లాట్ నెం. 514, ఎం.కే. గ్రాండ్, షీలా నగర్, విశాఖపట్నం – 530012. నా పేరు ఆధార్, పాన్ కార్డులు మరియు ఇతర రికార్డుల్లో "సామోజు లీల సాయి శ్రీనివాస్" (Samoju Leela Sai Srinivas) గా, అలాగే విద్యా, ఉద్యోగ మరియు ఇతర చట్టబద్ధ పత్రాల్లో "సాయి శ్రీనివాస్ ఎస్ ఎల్" (Sai Srinivas S L) గా నమోదు అయి ఉంది. ఇకపై అన్ని అధికారిక మరియు ఇతర ప్రయోజనాల కొరకు నేను "సాయి శ్రీనివాస్ సామోజు" (SAI SRINIVAS SAMOJU) అనే పేరును స్వీకరించినట్లు ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను. పై పేర్కొన్న అన్ని పేర్లు ఒకే వ్యక్తిని (నన్ను) సూచిస్తున్నవి. అఫిడవిట్ ది.22-01-2026 నోటరీ జి.జే.ఆర్. అజయ్ కుమార్, విశాఖపట్నం.
(Ro.No.41376)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**యలమంచిలి (06501) బ్రాంచ్**
మెయిన్ రోడ్డు, యలమంచిలి, అనకాపల్లి జిల్లా, ఆం.ప్ర-531005.
ఫోన్ : 08931-231042. ఇ-మెయిల్ : ubin0806501@unionbankofindia.bank.in

**APPENDIX IV స్వాధీనత ప్రకటన** [రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం.54/2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యలమంచిలి (06501) బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **10.11.2025 తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు** మీకు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.42,55,701.42 (అక్షరాల నలభై రెండు లక్షల యాభై ఐదు వేల ఏడు వందల ఒక్క రూపాయలు మరియు నలభై రెండు పైసలు మాత్రమే)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు : 1) శ్రీ కట్టుమూరి సురేష్,** S/o. **కట్టుమూరి అర్జునుడు,** డోర్ నెం 1-76, హై స్కూల్ వెనుక, దిమిలి పోస్ట్, దిమిలి గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి, ఆం.ప్ర-531061. **2) శ్రీమతి కట్టుమూరి శిరీష,** W/o. **కట్టుమూరి సురేష్,** డోర్ నెం 1-76, హై స్కూల్ వెనుక, దిమిలి పోస్ట్, దిమిలి గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి, ఆం.ప్ర-531061. **హామీదారు : శ్రీ ధనుమంతరావు గంగాధరావు,** S/o. **ది సత్యనారాయణ,** హెచ్.నెం. 1-7, కర్నాల వీధి, కట్టబోలు, దిమిలి గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి, ఆం.ప్ర-531061 వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు & హామీదారులు సదరు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **20 జనవరి 2026 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఏట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించవలసిన బకాయి **తేది.20.01.2026 నాటికి రూ.43,32,793.07/- (అక్షరాల నలభై మూడు లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల తొంభై మూడు రూపాయల ఏడు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు మరియు హామీదారు'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

ప్రైమరీ సెక్యూరిటీ : అనకాపల్లి జిల్లా, యలమంచిలి యస్ఆర్ఒ, రాంబిల్లి మండలం, దిమిలి గ్రామం & పంచాయితీ, రాజీవ్‌వీధి పడమర వైపు, సర్వే నెం.214/2 లో 205.33 చ॥గ॥లో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ (జీఎఫ్+ఎఫ్+యస్ఎఫ్). **హద్దులు: తూర్పు:** నాగిరెడ్డి మోజేష్ యొక్క స్థలం, **దక్షిణం:** సిగిరెడ్డి కృష్ణ యొక్క స్థలం, **పడమర:** దబ్బిరి సుబ్రహ్మణ్యం యొక్క ఆస్తి, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు.

తేది : 20.01.2026 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : యలమంచిలి — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**బ్యాంక్ ఆఫ్ బరోడా**
**NAD కొత్త రోడ్ బ్రాంచ్**
డోర్ నెం.58-1-348, బుచ్చిరాజుపాలెం మెయిన్ రోడ్డు, NAD జంక్షన్, విశాఖపట్నం-530009, ఆం.ప్ర. ఫోన్ : 0891-2549168, 2549169, ఇ-మెయిల్ : nadvis@bankofbaroda.com

**ఋణగ్రహీత కొరకు డిమాండ్ నోటీసు**
(సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (2) క్రింద)

**ఋణగ్రహీత : శ్రీ కంద రమేష్ నాయుడు,** డోర్ నెం.58-18-3/24, ఫ్లాట్ నెం.సి-4, రెండవ అంతస్తు (నార్త్-ఈస్ట్ కార్నర్), రామ్ రెసిడెన్సీ, NAD క్రాస్ రోడ్, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం.

**విషయము: మా NAD కొత్త రోడ్డు బ్రాంచ్, విశాఖపట్నం నుండి పొందిన ఋణసౌకర్యాలు – అకౌంట్ నెం.36560600019674 శ్రీ కంద రమేష్ నాయుడు గారి పేరున కలదు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.09.01.2026** న మీకు తిరుగు రశీదులతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మేము మీకు పంపిన రిజిస్టర్డ్ నోటీసు యొక్క ఎక్నాలెడ్జ్‌మెంట్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా అందజేయబడలేదు కావున, మేము ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.08.01.2026** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **తేది.09.01.2026 నాటికి రూ.28,60,457/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల అరవై వేల నాలుగు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ రూ.16,812.35/- (అక్షరాల పదహారు వేల ఎనిమిది వందల పన్నెండు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) ప్లస్ వసూలుకాని వడ్డీ రూ.59,289/- (అక్షరాల యాభై తొమ్మిది వేల రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) ప్లస్ చక్ర వడ్డీ రూ.672/- (అక్షరాల ఆరు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) తేది.10.01.2026** నుండి వర్తించని వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేదీ వరకు పేర్కొన్న విధంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు**

**ఋణానికి హామీగా ఉన్న శ్రీ కంద రమేష్ నాయుడు గారు ఈ క్రింది ఆస్తిని తనఖా ఉంచారు :** గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, బుచ్చిరాజుపాలెం గ్రామం, నరసింహ నగర్, సర్వే నెం.11/6 నందు మొత్తం విస్తీర్ణం 470.66 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 36.16 చ॥గ॥లు స్థలం నందు రామ్ రెసిడెన్సీ యొక్క రెండవ అంతస్తులోని (నార్త్-ఈస్ట్ కార్నర్) ప్లింత్ ఏరియా 920 చ॥అ॥లుతో ఫ్లాట్ నెం.C-4 డోర్ నెం.58-18-3/24 తో కలదు. **మొత్తం ఆస్తి హద్దులు: తూర్పు:** డి. పెద బాపులు గారికి చెందిన పెట్రోల్ బంక్, **దక్షిణం:** సర్వే నెం.11/8A నందు భూమి, **పడమర:** 20 అ॥ల రోడ్డు, **ఉత్తరం:** 20 అ॥ల రోడ్డు. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.C-4 హద్దులు: తూర్పు:** డి. పెద బాపులు గారికి చెందిన పెట్రోల్ బంక్ వైపు ఉన్న ఖాళీ స్థలం, **దక్షిణం:** ఫ్లాట్ నెం.C-3, **పడమర:** కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.C-1, **ఉత్తరం:** 20 అ॥ల రోడ్డు వైపు ఉన్న ఖాళీ స్థలం.

తేది : 09.01.2026 — సం/- అధీకృత అధికారి
స్థలం : విశాఖపట్నం — బ్యాంక్ ఆఫ్ బరోడా

# హెల్మెట్ లేకపోతే పెట్రోల్ లేదు

## గాజువాకలో 'నో హెల్మెట్--నో పెట్రోల్'పై పోలీసుల అవగాహన కార్యక్రమం




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగరంలో రోడ్డు భద్రత, వాయు కాలుష్య నియంత్రణ లక్ష్యంగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి కార్యక్రమమైన 'నో హెల్మెట్–నో పెట్రోల్', 'నో పొల్యూషన్ సర్టిఫికెట్–నో ఫ్యూయల్' నిబంధనలను కఠినంగా అమలు చేయాలని గాజువాక పోలీసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం గాజువాకలోని ఎస్‌బీటీ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో, గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలోని 14 పెట్రోల్ బంకుల మేనేజర్లతో పోలీసులు సమావేశమయ్యారు. హెల్మెట్ లేకుండా వాహనదారులకు ఇంధనం అందించ కూడదని, చెల్లుబాటు అయ్యే పొల్యూషన్ అండర్ కంట్రోల్ (పీయూసీ) సర్టిఫికెట్ లేకుంటే ఇంధనం విక్రయిం చవద్దని కఠినంగా అమలు చేయాలని సూచించారు.అదే విధంగా, ఓల్డ్ గాజువాక జంక్షన్ వద్ద ప్లే కార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ వాహనదారులకు ఈ నిబంధనల ప్రాముఖ్యతను పోలీసులు, పెట్రోల్ బంకు సిబ్బంది వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరి అని, కాలుష్య నియంత్రణలో ప్రతి వాహనదారుడి బాధ్యత కీలకమని అవగాహన కల్పించారు. గాజువాక ట్రాఫిక్ సిఐ షేక్ హుస్సేన్ ఆధ్వర్యం లో గాజువాక ట్రాఫిక్ ఎస్సైలు శాంతారాం, రాధాకృష్ణలు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల మేనేజర్లు, సూపర్వైజర్లు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.రోడ్డు భద్రతకు ప్రజల సహకారం అవసరమని, నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు, కాలుష్యం తగ్గుతాయని పోలీసులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సోషల్ మీడియాలో మహిళలపై డిజిటల్ దాడులు

## - మార్ఫింగ్ వికృతాలకు అడ్డుకట్ట వేసిన విశాఖ సైబర్ పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సోషల్ మీడియా మహిళలకు అవకాశాల తో పాటు ప్రమాదాలను కూడా తెచ్చి పెడుతోంది. పరిచయం ఉన్నవారో, అపరి చితులో మహిళల ఫోటోలను దుర్వినియోగం చేస్తూ, మార్ఫింగ్ చేసి అసభ్యకరంగా ప్రచారం చేసే ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే ఇలాంటి డిజిటల్ నేరాలకు విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు గట్టి అడ్డుకట్ట వేస్తున్నారు. ట్విట్టర్, డేవింట్ వంటి సోషల్ మీడియా వేదికల్లో మహిళ ఫోటో లను నగ్న చిత్రాలుగా మార్ఫింగ్ చేసి పోస్టు చేసిన గోపాలపట్నానికి చెందిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ చర్య మహిళల భద్రతపై సైబర్ పోలీసులు ఎంత అప్రమత్తంగా ఉన్నారనే దానికి నిదర్శనంగా నిలిచింది.

### ఎలా జరిగింది?

విశాఖ నగరానికి చెందిన ఓ మహిళ తన సోషల్ మీడియా ఖాతాల్లో పెట్టుకున్న ఫోటోలను 'మిల్క్ ఫ్యాక్టరీ' అనే ట్విట్టర్ ఖాతా ద్వారా గుర్తుతెలియని వ్యక్తి డౌన్‌లోడ్ చేసుకున్నాడు. వాటిని మార్ఫింగ్ చేసి అసభ్యక రంగా, నగ్న చిత్రాలుగా మార్చి ట్విట్టర్‌తో పాటు డేవింట్ అనే అప్లికేషన్‌లో పోస్టు చేశాడు. అంతేకాకుండా, పలు ఇన్‌స్టాగ్రామ్ గ్రూప్‌లలోనూ ఈ చిత్రాలను షేర్ చేశాడు. ఈ ఘటన బాధితురాలికి తీవ్ర మానసిక వేదన కలిగించింది. ఆమె ఫిర్యాదు మేరకు విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

### సాంకేతిక ఆధారాలతో నిందితుడి గుర్తింపు..

పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు సాంకేతిక ఆధారాలతో లోతైన దర్యాప్తు చేపట్టారు. చివరకు గోపాలపట్నానికి చెందిన మోహన్ కృష్ణ అనే వ్యక్తిని నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు. చట్టపరమైన ప్రక్రియల అనంతరం అతడిని రిమాండ్‌కు తరలించారు.

### మహిళలకు భరోసా..నేరగాళ్లకు హెచ్చరిక..

ఈ కేసుతో మహిళల గౌరవం, గోప్యతపై దాడి చేసే వారికి సైబర్ పోలీసులు స్పష్టమైన హెచ్చరిక ఇచ్చినట్లైంది. సోషల్ మీడియాలో జరిగే నేరాలపై తక్షణమే స్పందిస్తామని, బాధితులకు పూర్తి న్యాయం చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

### సైబర్ పోలీసుల సూచనలు

మహిళలు అపరిచితుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దని, సోషల్ మీడియా ఖాతాలను ప్రైవేట్‌గా ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. తెలియని లింక్‌లపై క్లిక్ చేయకూడదని, ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారం పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్లు.సైబర్‌క్రైం.జీవోవి.ఇన్ లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930, లేదా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ కార్యాలయం: 7995095799 కు వెంటనే సంప్రదించాలని సూచించారు.

# పద్మనాభం మండల వైసిపీ గ్రామ కమిటీల నియామకంను పరిశీలించిన సిరమ్మ



పద్మనాభం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

పద్మనాభం మండల వైసీపీ గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీల నియా మక ప్రక్రియను మంగళవారం మండల వైసీపీ కార్యాలయంలో చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షులు సిరమ్మ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ కమిటీల డిజిటలైజేషనపై సమీక్ష సమా వేశంను నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ కమిటీల నియామకం పార్టీ బలోపేతంలో కీలకమని అన్నారు. ప్రతి కార్యకర్త వివరాలను డిజిటలైజేషను చేయడంతో పార్టీని మరింత సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, నాయకులు పద్ధు, గాడు అప్పలరాజు, నర్సింహనాయుడు పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్ బాధితులకు సీపీ శంఖబ్రత బాగ్చి భరోసా

## - రోడ్డు ప్రమాద సహాయక కేంద్రం ద్వారా రూ.2.50 లక్షల పరిహారం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రోడ్డు ప్రమాదాల్లో బాధితుల కుటుంబాల కు అండగా నిలుస్తూ విశాఖపట్నం సిటీ పోలీసులు మరోసారి మానవీయత చాటుకు న్నారు. సిటీ పోలీస్ కమిషనర్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా హిట్ అండ్ రన్ కేసులో చనిపోయిన ఒకరికి, గాయపడిన మరో వ్యక్తికి మొత్తం రూ. 2.50 లక్షల పరిహారం అందజేశారు.ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ ప్రమాదంలో విశాఖపట్నం సిటీ ఆదర్శనగర్, ఓల్డ్ డైరీ ఫారం, ఇందిరానగర్‌కు చెందిన కొల్లి వెంకటరమణ మృతి చెందగా, ఆయన కుమారుడు కొల్లి అనిల్ కుమార్‌కు రూ.2 లక్షల పరిహారాన్ని నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేశారు.అదే విధంగా, అదే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మరో హిట్ అండ్ రన్ కేసులో గాయపడిన జోడు గుళ్లపాలెంకు చెందిన దౌలపల్లి పవన్ రూ.50 వేల పరిహారాన్ని ఆయన బ్యాంకు ఖాతాకు నేరుగా జమ చేశారు.రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం తీసుకున్న చర్యల ఫలితంగా బాధితులకు పరిహారం అందే వరకు అవసరమైన సహాయం అందజేస్తున్నామని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.ఇప్పటివరకు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ ప్రమాద కేసుల్లో 113 మంది బాధితులకు మొత్తం రూ.94 లక్షల పరిహారం అందజేయడం జరిగిందని వెల్లడించారు.హిట్ అండ్ రన్ కేసుల్లో పరిహారం పొందేందుకు సహాయం కావాలనుకునే వారు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయం, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రంను లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793ను సంప్రదించవచ్చని ఆయన సూచించారు.రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు న్యాయం, ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ సహాయక కేంద్రం కీలక పాత్ర పోషిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

# క్రమశిక్షణ, మౌలిక సదుపాయాలు, భవిష్యత్ ఆర్థిక వ్యవస్థతో వృద్ధికి కొత్తదిశ

ఆరిలోవ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్ 2026--27 కర్తవ్య భవన్ నుండి ప్రవేశపెట్టబడిన తొలి బడ్జెట్‌గా, ఆర్థిక మంత్రి వరుసగా తొమ్మిదవ బడ్జెట్‌గా నిలిచింది. బలమైన ఆర్థిక వృద్ధి, క్రమబద్ధమైన ఆర్థిక నిర్వహణ ఒకే దిశగా ముందుకు సాగగలవనే స్పష్టమైన సందేశాన్ని ఇది బలపరుస్తోంది. ఏకీకృత ఆర్థిక మార్గంలో ఈ బడ్జెట్ స్థిరంగా కొనసాగుతూ, ద్రవ్య లోటునుజిడిపిలో 4.4% నుండి 4.3%కి, రుణ--జిడిపి నిష్పత్తిని 56.1% నుండి 55.6%కి తగ్గించింది. దీంతో ఎఫ్ వై 31 నాటికి 50%ా 1% లక్ష్యాన్ని సాధించే దిశగా భారత్ గట్టిగా ముందుకెళ్తున్నది. ఈ పరిణామాలు పెట్టుబడిదారులు, మార్కెట్లకు స్థూల ఆర్థిక స్థిరత్వం, విధాన విశ్వసనీయతపై బలమైన సంకేతాన్ని సూచిస్తున్నాయి. మునిసిపల్ బాండ్లకు కొత్త ప్రాధాన్యత కల్పించడం ద్వారా పట్టణ ఆర్థిక వ్యవస్థకుఊతం లభించనుండగా, విదేశీ మారక ద్రవ్యం, మూలధన మార్కెట్లలో చేపట్టిన నియంత్రణాత్మక సంస్కరణలు వ్యాపారం చేయడంలో సౌలభ్యాన్ని పెంపొందించి ప్రపంచ మార్కెట్లతో భారత ఆర్థికవ్యవస్థ సమైక్యతను మరింత బలోపేతం చేస్తాయి. అలాగే, ఎన్ ఆర్ ఐ లకు భారతీయ ఈక్విటీలలో ప్రత్యక్షపోర్ట్‌ఫోలియో ప్రాప్యతను అనుమతించడం ద్వారా దీర్ఘకాలిక డయాస్పోరా మూలధనాన్ని సమర్థవంతంగావినియోగించుకునే అవకాశాన్ని అందిస్తుంది. ఈ బడ్జెట్ ఆర్థిక క్రమశిక్షణ, మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధి,మార్కెట్ లోతును పెంపొందించే చర్యలు, భవిష్యత్‌కు సిద్ధమైన సంస్కరణలను సమన్వయంచేస్తూ, మొత్తంమీద, బడ్జెట్ పెట్టుబడులు, సమావేశతకు ప్రాధాన్యత ఇస్తూనే ఆర్థికఏకీకరణను సమతుల్యంగా కొనసాగిస్తూ, వికసిత్ భారత్ 2047 వైపు భారతదేశం ప్రయాణానికి బలమైనమద్దతు అందిస్తుంది.

# అమరనగర్‌లో కార్డెన్ సెర్చ్ - 8 వాహనాలు సీజ్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అమరనగర్‌లో త్రీ టౌన్ పోలీసులు మంగళ వారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి, 8 వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ పైడయ్య తెలిపారు.సీజ్ చేసిన వాహనాల్లో నెంబర్ ప్లేట్లు సరిగా లేనివి అవసరమైన రిజిస్ట్రేషన్ పత్రాలు లేనివి ఉన్నట్టు గుర్తించారు. స్థానిక వాహన దారులు, తగిన పత్రాలు, నెంబర్ ప్లేట్లను సరిగా ఉంచుకోవాలని, పోలీసులు హెచ్చరించారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో ఎస్సైలు సురేష్, శకుంతల, చిన్నం నాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న,మధ్యతరహా వ్యాపారాల కోసం పిల్లో ఏఐ

ఆరిలోవ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిన్న, మధ్యతరహా వ్యాపార యజమానులకు శక్తినిచ్చే తదుపరి తరం వాయిస్–ఆధారిత బిల్లింగ్, అకౌంటింగ్ ఏఐ ఏజెంట్ 'పిల్లో ఏఐ'ను అధికారికంగా ప్రారంభించారు. ఈ చారిత్రక ఆవిష్కరణ, స్థానిక వ్యాపారులు, చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు అత్యాధునిక కృత్రిమ మేధస్సు పరిష్కారాలను చేరువ చేసే దిశగా ఒక కీలక ముందడుగుగా నిలుస్తుంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సిఎస్ విజయానంద్ (ఐఏఎస్), మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావు, ముత్తవరపు సురేష్, రామ్ మోహన్, పిల్లో ఏఐ సహ– వ్యవస్థాపకుడు, అలాగే పిల్లో ఏఐ పెట్టుబడిదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లో ఏఐ వ్యవస్థాపకుడు సాయి ప్రణీత్ జి మాట్లాడుతూ చిన్న వ్యాపారాల్లో బిల్లింగ్, అకౌంటింగ్ పట్ల ఉన్న భయం, క్లిష్టతను తొలగించడమే పిల్లో ఏఐ లక్ష్యమని. ఏఐ, ఇంటరాక్టివ్ సంభాషణల ద్వారా ప్రతి వ్యాపారి ధైర్యంగా తమ వ్యాపారాన్ని నిర్వహించి వేగంగా ఎదగాలనుకుంటున్నామని,పిల్లో ఏఐ అనేది ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా పనిచేస్తున్న పిల్లో ఏఐ ప్రైవేట్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత బిల్లింగ్, అకౌంటింగ్ ఏజెంట్. ఈ యాప్ ద్వారా వినియోగదారులు రోజువారీ లావాదేవీలైన అమ్మకాలు, చెల్లింపులు నమోదు చేయడం, బ్యాలెన్స్ షీట్‌లు, రావలసినవి, చెల్లించవలసినవి వంటి స్పష్టమైన వ్యాపార నివేదికలను పొందడం చేయగలరు. బిల్లులు, బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను అప్‌లోడ్ చేయడం ద్వారా కొనుగోళ్లు, బ్యాంక్ లావాదేవీలను స్వయంచాలకంగా నమోదు చేసే సౌకర్యం కూడా ఇందులో ఉందని, సహజమైన సంభాషణల ఆధారంగా రూపొందించబడిన పిల్లో ఏఐ , సాంకేతిక లేదా అకౌంటింగ్ పరిజ్ఞానం అవసరాన్ని తొలగిస్తుంది. ప్రస్తుతం ఐదు భారతీయ భాషల్లో అందుబాటులో ఉన్న ఈ ప్లాట్‌ఫారమ్, భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా 50కి పైగా భాషలకు విస్తరించేందుకు రూపొందించబడింది.

# ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి : పెందుర్తి సిఐ సతీష్ కుమార్

## - విద్యార్థుల్లో చట్ట అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సమాజంలో భద్రత, చట్టాలపై అవగాహన పెంపొందించడానికి పెందుర్తి పోలీసులు అడుగు పెట్టారు. మంగళవారం పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుజాతనగర్ డిఏవి స్కూల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ విద్యార్థులు, విద్యార్థినులతో భద్రత, చట్టాలు, ఆన్‌లైన్ సైబర్ నేరాలపై చర్చించారు. చిన్నారులు ఎవరికైనా వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. వీరి సమక్షంలో, బాలికలు మరియు మహిళలపై వేధింపులకు పాల్పడే వారికి చట్టంలో ఉన్న కఠిన శిక్షల వివరాల ను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. అలాగే, మత్తు పదార్థాల దుర్వినియోగం, గంజాయి కలిగి ఉండడం, రవాణా చేయడం, సేవించడం అన్నీ చట్టపరంగా నేరాలు అని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలన్న సూచన చేశారు.ఇవి మాత్రమే కాదు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల నుండి జాగ్రత్తలు, శక్తి యాప్ ద్వారా మహిళలు, బాలికల భద్రత కోసం అందుబాటులో ఉన్న సేవలు గురించి కూడా అవగాహన కల్పించారు.విద్యార్థుల్లో భద్రతపై అవగాహన, చట్టాల పట్ల గౌరవం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పెందుర్తి సీఐ సతీష్ కుమార్ తెలిపారు.

# మహిళల రక్షణ కోసం శక్తి యాప్ అవగాహన కార్యక్రమం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మహిళల భద్రత కోసం త్రీ టౌన్ పోలీసులు మంగళవారం ఆర్కే బీచ్ వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సమీప కాలేజీల విద్యార్థినులు పాల్గొని, వారి మొబైల్ ఫోన్లలో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసు కున్నారు. అత్యవసర సమయంలో ఈ యాప్ ద్వారా సాయం ఎలా పొందాలి, సమాచారం ఎలా అందించాలి అనే విషయాలను పోలీసులు విద్యార్థులకు వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో భయ పడకుండా యాప్ ఉపయోగించాలన్న సూచనను విద్యార్థినులకు ఇచ్చారు.శక్తి యాప్ మహిళలకు అత్యవసర సమయంలో నేరుగా పోలీసుల సహాయం అందించడానికి రూపొందించబడిందనీ పోలీసులు విద్యార్థులకు తెలిపారు. ప్రతి యువతీ ఈ యాప్ సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు..

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలి -అమోగ్ లీలా ప్రభు

విశాఖపట్నం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



సిరిపురం ఉడా చిల్డ్రన్స్ ఏరినాలో అంతర్జా తీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ ఇస్కాన్ అనుబంధ విద్యా సంస్థ డివైన్ టచ్ పాఠశాల 15వ వార్షి కోత్సవం " ఆనంద ఉత్సవ్ " పేరున ఘనంగా జరిగింది. డివైన్ టచ్ పాఠశాల 15వ వార్షికోత్స వాన్ని ఇస్కాన్ న్యూఢిల్లీ ద్వారకాశాఖ వైస్ ప్రెసిడెంట్ అమోగ్ లీలా ప్రభు, సాంబ దాస్ ప్రభుజీ, నేహాదాస్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. సభ అధ్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపల్ నేహాదాస్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలను తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అమోగ్ లిలా ప్రభు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థికి విలువల తో కూడిన విద్యను అందించాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని అత్యున్నత శిఖరాలను అధిరోహిం చాలని కోరారు. విద్యార్థి దశ ఎంతో విలువైనదని విద్యార్థి దశ యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబ దాస్ ప్రభుజీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకోవడమే కాకుండా ఆధ్యాత్మిక చింతన కూడా అలవర్చుకోవాలన్నారు ఈ విషయంలో తల్లితండ్రుల ప్రోత్సాహం మెండుగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు ఆధ్యాత్మిక భావనతో విద్యను నేర్పించినట్లయితే సంస్కారవంతులుగా రాణించడమే కాకుండా ఉత్తమ విద్యార్థులుగా రాణిస్తారని పేర్కొన్నారు. 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు సంబంధించిన డివైన్ టచ్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక అంశాలు ఎంతగానో అలరించాయి . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబ దాస్ ప్రభుజీ, పాఠశాల ప్రిన్సిపల్ నేహాదాస్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ రైల్వే స్టేషన్‌లో ఏఐ రోబో -పాత నేరస్తులను పట్టుకున్న ఘట్టం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో ప్రయాణి కుల భద్రతను మరింత పటిష్టం చేయ డంలో ప్రత్యేక ఘట్టం సాధించారు. కొత్తగా అమలు చేసిన ఏఐ (ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్) ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ రోబోకాప్ "ఏ.ఎస్.సి అర్జున్" సహాయంతో పాత నేరస్తులను రియల్ టైమ్‌లో గుర్తించి పోలీసులకు అప్పగిం చడం సాధ్యమైంది. సోమవారం రాత్రి సుమారు 8:10 గంటలకు, రైల్వే స్టేషన్‌లో పర్యవేక్షణలో ఉన్న "ఏ.ఎస్.సి అర్జున్" రోబో ఒక అనుమానితుడి ముఖాన్ని తన డేటాబేస్‌లోని నేరస్తుల చిత్రాలతో పోల్చి చూసింది. తక్షణమే సిసిటివి కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ పంపింది.ఈ మేరకు సిసిటివి హెడ్ కానిస్టేబుల్ బి.ఎస్. నారాయణ, లైవ్ ఫీడ్‌ను పరిశీలించి, ఆన్ డ్యూటీ సబ్ ఇన్‌స్పెక్టర్ వి.కీర్తి రెడ్డి, క్రైమ్ ప్రివెన్షన్ డిటెన్షన్ స్క్వాడ్ (సిపిడిఎస్) బృందాన్ని అప్రమత్తం చేశారు. బృందం సమన్వయంతో తనిఖీలు చేపట్టి హడప శివ (39), అతని అనుచరుడు జి. బంగారు ను పట్టుకున్నారు. పట్టుబడ్డవారి వద్ద ఎటువంటి టిక్కెట్లు లేకపోవడం, మరియు రాయగడ పోలీస్ స్టేషన్‌లో రికార్డు ఉన్న పాత నేరస్తులు కావడం వెలుగు చూసింది. వీరిపై గత కొన్ని సంవత్సరాలుగా దొంగతనం, దోపిడీ, దాడి, ఆయుధ చట్టాల కింద అనేక కేసులు ఉన్నట్టు గుర్తించారు. వీరిని ఆర్పీఎఫ్ వెంటనే జీఆర్‌పీ పోలీసులకు అప్పగించి, సంయుక్తంగా విచారణ చేపట్టారు. రైల్వే స్టేషన్‌లోకి అనుమతి లేకుండా ప్రవేశించడమే కాకుండా, ఎంట్రీ పాయింట్ వద్దనే రోబో ద్వారా గుర్తించబడ్డారని అధికారులు తెలిపారు. నిందితులపై భారతీయ రైల్వే చట్టం, 1989 ప్రకారం చర్యలు తీసుకున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా మాట్లాడుతూ రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాల్లోనూ నేరస్తులను గుర్తించడంలో ఏఐ టెక్నాలజీ ఎంత ప్రభావవంతమో ఈ సంఘటన చూపించిందని భావిస్తున్నాం అన్నారు. ఏ.ఎస్.సి అర్జున్ రోబోకాప్ ద్వారా రైల్వే స్టేషన్ల భద్రత మరింత బలోపేతం అవుతోందన్నారు.

# విశాఖపట్నం రైల్వే డివిజనల్ మేనేజర్ కార్యాలయంలో డిఆర్‌యు సి సి సమావేశం

## రైలు ప్రయాణికుల సమస్యలతో పాటు స్టేషన్ అభివృద్ధి, కొత్త రైళ్ల కోసం డి ఆర్ యు సి సి సభ్యులు చలసాని గాంధీ ప్రతిపాదనలు

విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖపట్నం డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (డిఆర్‌యుసిసి) సమావేశం జరిగింది. రైల్వే ప్రయాణికుల సమస్యలతోపాటు అనేక ఇతర సంబంధిత అంశాలపై సభ్యులతో చర్చించారు. డిఆర్‌యుసిసి సభ్యులు చలసాని గాంధీ పలు అంశాలను ప్రతిపాదించారు. దానికి డిఆర్ ఎం.లలిత్ బోహ్రా సానుకూలంగా స్పందించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు...2027 డిసెంబర్ నాటికి సకల సదుపాయలతో 14 ప్లాట్ ఫారాలతో కూడిన రైల్వే స్టేషన్ అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఇతర ముఖ్యమైన అంశాల్లో వందే భారత్ రైలును దువ్వాడలో హాల్ట్ ఇవ్వడానికి రైల్వే బోర్డుతో చర్చించి నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.. అలాగే ఉత్తరాంధ్ర నుంచి విజయవాడకు గాని గుంటూరుకు గాని ఓవర్ నైట్ ఎక్స్‌ప్రెస్ ను ఇరువైపులా నడిపేందుకు పై అధికారులకు రెకమెండ్ చేస్తామని సభ్యులకు తెలిపారు. విశాఖపట్నం చెన్నై విశాఖపట్నం కిలాను రైళ్లు ప్రస్తుతం వారానికి ఒక్కసారే నడుపుతుండగా వాటికున్న డిమాండ్ ఆధారంగా సర్వీసులు పెంచడానికి డిఆర్‌యుసిసి కమిటీ మెంబర్ చలసాని గాంధీ ప్రతిపాదించారు..అలాగే విశాఖపట్నం విజయవాడ మధ్య జన సాధారణ రైల్ ను ప్రతిపాదించారు. విశాఖపట్నం నుంచి తిరుపతి, బెంగళూరులకు వందే భారత్ రైలు ఏర్పాటుకు వున్న అవసరాన్ని అధికారులకు చలసాని గాంధీ ప్రతిపాదించారు. దువ్వాడ రైల్వే స్టేషన్ లో పార్కింగ్ రుసుము తగ్గించేందుకు కూడా ప్రతిపాదన చేశారు. ఈ అంశాలన్నింటి పైన డిఆర్‌ఎం లలిత్ బోహ్రా సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో సీనియర్ డిసిఎం పవన్ కుమార్, ఏడిఆర్‌ఎం శాంతా రామ్ ఇతర బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన ముగ్గురికి జైలు,జరిమానా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



కులం పేరుతో దూషించిన ముగ్గురు వ్యక్తులకు ఆరు నెలలు జైలు శిక్ష రూ.15 వేలు వంతున జరిమానా విధిస్తూ నగరంలోని ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయ స్థానం న్యాయమూర్తి మంగళవారం తీర్పుని చ్చారు. నిందితులు చెల్లించిన జరిమానాలో సగం డబ్బుని బాధితురాలికి ఇవ్వాలని, మిగతా సగం ప్రభుత్వాన్ని ఇవ్వాలని ఆదేశించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి శెట్టిమీనా అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితులు విశాఖ జిల్లా భీమిలి మండలం దాకమరి పంచాయతీ అల్లిపేట చెందిన అల్లు ముత్యాలు (35) బొట్ట సన్యాసిరావు 39, బొట్టా అపర్ణ 37, ఫిర్యాది బబొట్టా సరిత మార్గరేట్ వైఫ్ ఆఫ్ తణుకు శామ్యూల్ సంపత్ కుమార్ పాత్రో కూడా అదే ప్రాంతానికి చెందిన మహిళ. ఆమె ఎస్సీ కులానికి చెందింది. 2019 సెప్టెంబర్ రెండవ తేదీన నాలుగు గంటలకు పైన పేర్కొనబడిన నిందితులు సరిత వ్యవసాయ భూములకు వచ్చి గొడవపడ్డారు. అప్పటికే వీరి మధ్య భూతగాధలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిందితులు బాధితురాలు పొలంలోకి వచ్చి ఆమెపై రాయడానికి వీల్లేని దుర్భాషలు ఆడారు.కులం పేరుతో దూషించారు. వారిపై సరిత భీమిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నిందితులపై భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 447,323, ఎస్ టి ఎస్ సి ఆర్ సెక్షన్ 3 కింద నార్త్ ఏసిపి కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేసి నేరాభియోగ పత్రం దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పునిచ్చారు.

# ప్రతి స్కూల్‌లో ప్రాథమిక వసతులు తప్పనిసరి

## అంచనాలు సిద్ధం చేస్తే నిధులు తెస్తా: గంటా



విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని 285 స్కూల్స్ లో ప్రాథమిక వసతుల కల్పనకు అంచనాలు సిద్ధం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారుల తో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. వందేళ్ల ఉత్సవాలు జరుపుకున్న భీమిలి హైస్కూల్‌తో పాటు ఆనందపురం, పద్మనాభం మండలాల్లో ఒక్కో స్కూల్ ఎంపిక చేసి.. ఒక్కొక్కటి రూ.5 కోట్ల కేటాయించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి స్కూల్ కు ప్రహరీ, మంచినీరు.. వాడుక నీటి సదుపాయం, ఫ్లోరింగ్, శుభ్రమైన టాయ్ లెట్ల నిర్వహణకు అవసరమయ్యే నిధులను ప్రభుత్వం లేదా సి.ఎస్.ఆర్. ద్వారా ఏర్పాటు చేస్తానని తెలిపారు. మన బడి.. మన భవిష్యత్ కింద భీమిలి నియోజకవర్గానికి కేటాయించిన రూ.52 కోట్లలో పెయింటింగ్.. ప్లాస్టింగ్ వంటి పనుల కోసం రూ.25 కోట్లు ఖర్చు చేశామని, అదనపు క్లాస్ రూమ్ లు, ప్రహరీలకు మిగిలిన మొత్తాన్ని విడుదల చేయాల్సి ఉందని సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారావు పేర్కొన్నారు. శిధిలావస్థలో ఉన్న మధురవాడ లక్ష్మీవానిపాలెం అప్పర్ ప్రైమరీ స్కూల్ భవనం, ప్రహరీలను విద్యార్థుల రక్షణను దృష్టిలో ఉంచుకుని మరమ్మతులు చేయాలని లేనిపక్షంలో వేరే సురక్షిత భవనంలోకి తరలించాలని గంటా శ్రీనివాసరావుసూచించారు. చంద్రంపాలెం హైస్కూల్ లోకి లక్ష్మీవానిపాలెం స్కూల్ ను మార్చాలని ప్రతిపాదించినా, స్థానికులు అంగీకరించలేదని డి.ఇ.ఓ. ప్రేమ్ కుమార్ చెప్పారు. ప్రహరీ, తరగతి గదుల నిర్మాణం గురించి పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించామని వెల్లడించారు. రాష్ట్రంలో అతిపెద్ద హైస్కూల్ చంద్రంపాలెం హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్య, ఫలితాలు తగ్గడాన్ని సీరియస్ గా తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రాథమిక వసతుల కల్పన అంచనాల వివరాల నివేదిక సిద్ధమైన అనంతరం పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. ఆర్.జె.డి. భాస్కర్, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, 4 మండలాల విద్యాశాఖాధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు ఫుల్ సెక్యూరిటీ సిద్ధం

## విశాఖలో అంతర్జాతీయ కార్యక్రమాల భద్రతా సమీక్ష -పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలు - ఈ నెల 14 నుండి 25 వరకు ప్రతిష్ఠాత్మక ఐ.ఎఫ్.ఆర్, మిలాన్, ఐయాన్స్-కాన్ కార్యక్రమాలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో ఈనెల 14 నుంచి 25 వరకు ప్రతిష్ఠాత్మకంగా మూడు అంతర్జాతీయ కార్యక్రమాలు ఐ.ఎఫ్.ఆర్, మిలాన్, ఐయాన్స్–కాన్ క్లేవ్ ఆఫ్ చీఫ్‌లు జరగనుండటంతో నగర పోలీసు కమీషనర్ డా. శంఖ బ్రత బాగ్చి అధ్యక్షతన మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నగర కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో, సిటీ పోలీస్ ఉన్నతాధికారులతో పాటుగా నేవీ, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్, ఎయిర్ పోర్ట్, సీ పోర్ట్, సి.ఐ.ఎస్.ఎఫ్, ఫిషరీస్ శాఖ, రైల్వే పోలీస్, ఫైర్ డిపార్ట్‌మెంట్, ట్రాఫిక్, ఏ.డి.సి.పి., ఏ.సి.పి. అధికారులు పాల్గొన్నారు. పోలీసు కమిషనర్ బాగ్చి ఈ కార్యక్రమాల సాఫీగా, లోటుపాట్లు లేకుండా నిర్వహణకు అన్ని శాఖలను సమన్వయపరచడం, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, నో–డ్రోన్ జోన్లు, ప్రత్యేక అతిథుల రాక–పోక, రోడ్డు మార్గాలు వంటి అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రధానంగా ఇమ్మిగ్రేషన్, పోలీసు బందోబస్తు, ముఖ్య అతిథుల భద్రత, ప్రాంతాల సురక్షిత నిర్వహణపై చర్చించి తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించినట్టు పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.ప్రతీ కార్యక్రమం సమర్ధవంతంగా, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. విశాఖపట్నం నగరం సేఫ్ అండ్ స్వాగతపూర్ణంగా ఉండేలా తన టీమ్ పూర్తి సిద్ధంగా ఉందన్నారు. ఈ భద్రతా ఏర్పాట్లతో నగరం అంతర్జాతీయ అతిథులు, కార్యకర్తలు, వాణిజ్య అండ్ కల్చరల్ ప్రతినిధుల కోసం సురక్షిత వాతావరణం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ యువతకు వ్యాపార, ఉపాధి అవకాశాలపై చర్చ

## భాగస్వామ్యమైన వివిధ విభాగాల అధికారులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఎస్సీ, ఎస్టీ యువతను ఔత్సాహికులుగా తీర్చిదిద్దడంతో పాటు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకునేలా అవగాహన కల్పించే ఉద్దేశంతో సంక్షేమ భవన్‌లో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించుకొని వివిధ అంశాలపై చర్చించుకున్నారు. జిల్లా మానిటరింగ్ కమిటీ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సామాజిక సంక్షేమ శాఖ, జిల్లా పరిశ్రమల కేంద్రం (డిఐసి), ఏపీఐసీసీ స్కిల్ డెవలప్‌మెంట్, డిఆర్డిఏ, ఎస్సీ కార్పొరేషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డిఎం–యు సి డి), ఉపాధి కార్యాలయం, ఖాదీ అండ్ గ్రామీణ పరిశ్రమల బోర్డు (కెవిఐబి) తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ వివిధ సంక్షేమ, ఆర్థిక సహాయ పథకాలు, రుణ సౌకర్యాలు, శిక్షణ కార్యక్రమాలపై వివరించి, ఎస్సీ, ఎస్టీ యువత స్వయం ఉపాధి ద్వారా ఆదాయాభివృద్ధి సాధించి, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగడానికి దోహదపడే అంశాలపై చర్చించారు. యువతలో వ్యాపార దృక్పథం పెంపొందించి, జిల్లాలో ఉపాధి అవకాశాల విస్తరణకు సమష్టి చర్యలు తీసుకోవాలని, ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు.



## వైభవంగా నల్లమారమ్మా జాతర

### అమ్మవారిని దర్శించుకున్న పలువురు నేతలు



అనకాపల్లి ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

అనకాపల్లి మండలం, కొత్తూరు పంచాయతీలోని రామాపురం, పిసినికాడ పంచాయతీలోని బిఆర్‌టి కాలనీ, రామభద్రపురం కాలనీ, సత్యనారాయణ పురం గ్రామంలోని ఎన్టీఆర్ నగర్ టిడ్కో కాలనీలోని కొలువైయున్న శ్రీ నల్లమారమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆయా ప్రాంతాల్లో భక్తులు తెల్లవారి నుండి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర మండల టీడీపీ అధ్యక్షులు కర్రీ వెంకట సన్యాసి నాయుడు బాబీ, టీడీపీ జిల్లా నాయకులు బిఎస్ఎం కె జోగి నాయుడు,తదితరులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు. భక్తులు పాల్గొన్నారు.

## మీ ప్రయాణం సురక్షితం - మీ ప్రాణం అమూల్యం ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)



రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, వాహనదారులు విధిగా భద్రతా నియమాలు పాటించాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపునిచ్చారు. ఇటీవల పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అనకాపల్లి జిల్లాలో 2025 సంవత్సరంలో 220 మంది ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణించారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో సుమారు 50% మంది ద్విచక్ర వాహనదారులే ఉంటున్నారని, తలకు బలమైన గాయాలు కావడమే ఇందుకు ప్రధాన కారణమని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గణాంకాల ప్రకారం, హెల్మెట్ లేకపోవడం వల్ల ఏటా సగటున 2,500-3,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. హెల్మెట్ ధరిస్తే ఈ మరణాలను 80% వరకు నివారించవచ్చు. చట్టపరమైన నిబంధనలు- మీ భద్రత కోసమే పోలీసు తనిఖీలు, జరిమానాలు ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదని, ప్రతి వాహనదారుడు క్షేమంగా ఇంటికి చేరాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

## సుమతీ శతకం చిత్ర దర్శకుడు ఎంఎ నాయుడుకు సత్కారం



అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కోడూరు గ్రామానికి చెందిన ఔత్సాహిక దర్శకుడు, మైత్రి మూవీస్ వారి త్వరలో విడుదల కానున్న సుమతీ శతకం చిత్ర దర్శకుడు ఎం.ఎం. నాయుడు అనకాపల్లికి చెందిన ఆయన మిత్రులు, సినీ ప్రేక్షకులు మంగళవారం జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఫిబ్రవరి 6న దేశవ్యాప్తంగా విడుదల కానున్న సుమతీ శతకం చలనచిత్రానికి కథను అందజేసి చేసి దర్శకత్వం వహించారు. మైత్రి మూవీస్ సమర్పించిన ఈ చిత్రానికి సాయి సుధాకర్ కొమ్మలపాటి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లాకు వచ్చిన ఎం ఎం నాయుడు ను అనకాపల్లి లో ఆయన మిత్రులు, సినీ ప్రేక్షకులు బాల సూరిశెట్టి, అన్వర్, వర్మ, శ్రీరామ్, శంకర్, కిషోర్, దివాకర్ తదితరులు అభినందించి, సత్కరించారు. ఫిబ్రవరి 6 న విడుదలవుతున్న సుమతీ శతకం చలనచిత్రం ఘన విజయం సాధించాలని, మంచి దర్శకుడుగా ఎం.ఎం. నాయుడు గుర్తింపు పొంది, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారంతా ఆకాంక్షించారు. దర్శకత్వం చేయాలన్న ఆసక్తితో 20 ఏళ్ల పాటు చలనచిత్ర రంగంలో వివిధ హోదాల్లో పనిచేసిన ఎం.ఎం. నాయుడు తన దర్శకత్వ లక్ష్యాన్ని అందుకున్నారన్నారు. అలాగే తొలి చిత్రం కావడంతో తన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎంతో శ్రమపడి ఈ చిత్రాన్ని పూర్తి చేశారన్నారు. దీంతో సుమతి శతకం చలనచిత్రం ఘనవిజయం సాధిస్తుందని వారంతా ఆశాభావం వ్యక్తం చేశారు.

## నక్కపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ "తుహిన్ సిన్హా"

నక్కపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మంగళవారం నక్కపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, సిబ్బంది పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నక్కపల్లి మండలంలో భద్రతా చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నక్కపల్లి మండలం పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ఇక్కడ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రైమ్-ప్రోన్ ప్రాంతాల్లో జాతీయ రహదారి వెంబడి సీసీటీవీ కెమెరాల సంఖ్యను పెంచాలని, ఉన్న కెమెరాలను ఎప్పటికప్పుడు మరమ్మతు చేస్తూ నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. నేర పరిశోధనలో అధికారులు ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించాలని ఎస్పీ స్పష్టం చేశారు. తద్వారా కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, కోర్టుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవేపై వాహనాలను అనవసరంగా నిలిపివేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, నాటు సారా తయారీ అమ్మకాలపై కనికరం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిశిత నిఘా ఉంచాలని పేర్కొన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, నిరుపేదలతో మర్యాదగా ప్రవర్తించాలని చెప్పారు. త్వరితగతిన సమస్యలను పరిష్కరించి బాధితులకు అండగా నిలవాలని, పోలీసు రిస్పాన్స్ టైమ్ మెరుగుపరచాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ సీసీటీఎన్ఎస్ డేటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, డ్యూటీ రోస్టర్, బీట్ బుక్స్ మరియు నైట్ రౌండ్స్ నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని సిబ్బందిని హెచ్చరించారు. ఈ తనిఖీ రికార్డులు పరిశీలించిన ఆయన సీఐ జూ రెడ్డి మురళి నక్కపల్లి ఎస్సైలు సన్నీబాబు, మల్లేశ్వరరావు, షాహిబా అంజుమ్ ఇతర పోలీస్ సిబ్బందిలను అభినందించారు.

## సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి పిఓ ఇంద్ర దేవికి సమ్మె నోటీసు..



ఎలమంచిలి ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోనే సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 12న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మె నోటీసు అంగనవాడి పిఓ ఇంద్ర దేవికి సిఐటియు జిల్లా కార్యదర్శి, ఆశా కార్యకర్తలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ఆశ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మట్టి ఖర్చులు విడుదల చేయాలని, పని భారం తగ్గించి, భద్రత కల్పించాలని, దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## భావనాఋషి స్వామిని దర్శించుకున్న వైకాపా రాష్ట్ర నేత "వీసం"

(నక్కపల్లి, ప్రభాతవార్త)

పద్మశాలీల కులదైవం శ్రీ భావనాఋషి స్వామిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ దర్శించుకున్నారు. పలివెల వీధిలో ఉన్న ఆలయం వద్దకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడుగుల బంగా రాజు. సొసైటీ అధ్యక్షుడు గిడుతూరి నాగబాబు, మార్కెండేయ కమిటీ సభ్యులు మాడెం రాజు, తో పాటు సంఘ పెద్దలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భావనాఋషిస్వామిని దర్శించుకున్న వీసం రామకృష్ణ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉపసర్పంచ్ వీసం రాజులకు ఆలయ నిర్వాహకులు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. వైద్యులు కిషోర్ కుమార్, పలివెల శ్రీనివాస్, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, తదితరులు దర్శించుకొనగా, పూజారి మాడెం రాజు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శూళాల మహోత్సవ సంబరంలో పాల్గొన్నారు.







## జి.ఎఫ్.ఎల్.ఎన్.ను పరిశీలించిన డివైఈవో

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలో మంగళవారం ఎలమంచిలి జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పెన్నాడ అప్పారావు పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా దేవవరం ప్రాథమిక పాఠశాలలో అమలవు తున్న జి.ఎఫ్.ఎల్.ఎన్.ను పరిశీలించారు. 75 రోజులు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న ఈ కార్యక్రమంలో ప్రతీ విద్యార్థికి చదవడం, వ్రాయడంతో పాటు గణితంలో బేసిక్స్ ఖచ్చితంగాలి వచ్చితీరాలన్నారు.75 రోజులపాటు ప్రతీరోజూ పేర్కొనబడిన అంశాలను విద్యార్థులకు బోధించి ఎప్పటికప్పుడు వారి జ్ఞానాన్ని అంచనావేయాలన్నారు. అనంతరం దేవవరం ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు అమలవుతున్న వందరోజుల ప్రణాళికను ఆయన పరిశీలించారు. విద్యార్థుల నోట్ పుస్తకాలు అసెస్మెంట్ పుస్తకాలు పరిశీలించారు. చిన్నారులకు రాత అంశాలను ప్రతిరోజు ఎక్కువగా ఇచ్చేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు. ఉదయం సాయంత్రం సెలవు రోజులలో నిర్వహించే అదనపు తరగతులకు ప్రతి విద్యార్థి హాజరయ్యేలా చూడాలని, ఉపాధ్యాయులను ఆదేశించారు. పదవ తరగతిలో షైనింగ్ స్టార్స్ మరియు రైజింగ్ స్టార్స్ వివరాలను అడిగి వారితో ముఖాముఖి నిర్వహించారు. మార్చిలో నిర్వహించబోయే పదవ తరగతి పరీక్షలకు ఆత్మస్థైర్యంతో ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకుని పరీక్షలకు హాజరుకావాలని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వేమగిరి నూకరాజు, లచ్చుబాబు ప్రభావతిలతోపాటు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు వై వెంకట్రావు, డిఆర్ కె శాస్త్రి పాల్గొన్నారు.

## పాస్ పుస్తకాల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లి మండలం కాగితలో రీ- సర్వే చేసిన భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలను జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్ పంపిణీ చేశారు. మంగళవారం ఆమె కాగిత సచివాలయం సమీపంలో సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. సంబంధిత రైతులకు నేరుగా ఇంటి వద్దకే వెళ్లి పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ పాస్ పుస్తకాలు తీసుకునే రైతులకు కేవైసీ నిర్వహించి పాస్ పుస్తకాలను రైతులకు అందజేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కాగిత రెవెన్యూ పరిధిలో ఎన్ని పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చాయి ఎంతవరకు పంపిణీ చేశారు అనే వివరాలను కాగిత సచివాలయ సర్వేయర్ చందు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పట్టాదార్ పాస్ పుస్తకాలను సాయంత్రంలోగా పూర్తిస్థాయిలో పంపిణీ చేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. అవసరమైతే రైతుల ఇళ్ల వద్దకే వెళ్లి పుస్తకాల పంపిణీ కార్యక్రమం వేగవంతం చేయాలని అన్నారు. ఇంకా కాగిత రెవెన్యూ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పాస్ పుస్తకాలకు సంబంధించిన వివరాలను రైతుల నుండి సేకరించి త్వరత గతిన పట్టాదారు పాస్ పుస్తకాలను పూర్తిస్థాయిలో పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగిత వీఆర్వో సత్యనారాయణ, నాయకులు, రైతులు ఉన్నారు.

## నల్ల మారమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)

అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీ, పిసినిగాడ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలు రామాపురం రామభద్రపురం బి ఆర్ టి కాలనీలో మంగళవారం జరిగిన నల్లమారమ్మ వారి పండక మహోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, టిడిపి నాయకులు బోడి వెంకటరావు, కోట్ని రామకృష్ణ, కాంద్రేగుల సత్యనారాయణ, పొలిమేర నాయుడు దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు కోన శ్రీను వారధి గోవిందా ఎండి జిలాని తదితరులు నల్లమారమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల స్వీకరించిన అనంతరం నాగ జగదీష్ ను శాలువతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.

## దేవుడి ప్రసాదంపై రాజకీయం.. కూటమి ప్రభుత్వంపై కరణం ధర్మశ్రీ ధ్వజం..

### రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..

ఎలమంచిలి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



రాజకీయ ప్రయోజనాల కోసం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని సైతం వివాదాల్లోకి లాగడం అత్యంత దురదృష్టకరమని ఎలమంచిలి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో భక్తిని కూడా రాజకీయం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణములో భారీ ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతరం రూరల్ ఎస్సైకు ఫిర్యాదు అందజేశారు. ?ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, తిరుమల లడ్డూ తయారీలో జంతు కొవ్వు కలిపారంటూ గతంలో చేసిన ఆరోపణలు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన నెయ్యితోనే ప్రసాదం తయారైందని దర్యాప్తులో తేలినప్పటికీ, ప్రజలను కూటమి నాయకులు తప్పుదోవ పట్టించారని విమర్శించారు. అబద్ధపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన వారు, ఇప్పుడు నిజాలను ప్రశ్నిస్తున్న నేతలపై దాడులకు తెగబడటం సిగ్గుచేటని మండిపడ్డారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై పెట్రోల్ బాంబులు, కర్రలతో దాడులు చేయడం కూటమి ప్రభుత్వ పైశాచికత్వానికి పరాకాష్ట. పోలీసుల సమక్షంలోనే ఇంతటి అరాచకాలు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎక్కడున్నాయి?" అని ధర్మశ్రీ ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దౌర్జన్య పాలనకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని విమర్శించారు. ?రాజకీయాల్లో విషపు విత్తనాలు నాటితే, అవి రేపు మహావృక్షమై పాలకులనే దెబ్బతీస్తాయని హెచ్చరించారు. భక్తుల మనోభావాలతో ఆడుకున్న వారికి ఆ వేంకటేశ్వర స్వామి కచ్చితంగా శిక్ష విధిస్తారని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బొద్దపు ఎర్రయ్య దొర, బోదేపు గోవిందు, వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, దూది నరసింహమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధరావు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూముల నమోదులో లోపాలు ఉంటే సరిచేస్తాం



(రాంబిల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త)

రీ సర్వేలో భూముల నమోదులో ఎటువంటి లోపాలు జరిగిన రైతులు తెలియజేస్తే సరి చేస్తామని స్థానిక తహసిల్దార్ ఏ. శ్రీనివాసరావు చెప్పారు, రాంబిల్లి మండలంలో చాటిమట్ట రెవెన్యూలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు కూటమి నాయకులతో కలిసి ఆయన ప్రభుత్వ రాజముద్ర కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు, మొత్తం 290 పుస్తకాలు రాగా ఈ సమావేశంలో 220 పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు, పాసు పుస్తకాల్లో నమోదైన భూముల వివరాలు సక్రమంగా లేవని ఏ రైతు తమ దృష్టికి తీసుకువచ్చిన సరి చేస్తామని తహసిల్దార్ స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు లాలం భరత్, జనసేన మండల కమిటీ అధ్యక్షుడు పప్పల నూకన్న దొర, తెదేపా మండల కమిటీ మాజీ అధ్యక్షుడు వి. దినుబాబు, జనసేన నాయకుడు డిఎస్ఎన్ రాజు, ఆర్ఐ రవికుమార్, వీఆర్వో సూరిబాబు మరియు రైతులు పాల్గొన్నారు.

## అంబటి, జోగి రమేష్‌లపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోండి.. పోలీస్ స్టేషన్లో వైకాపా ఫిర్యాదు

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



మాజీ మంత్రులు జోగు రమేష్, అంబటి రాంబాబులపై దాడికి పాల్పడి టిడిపి నాయకులు కార్యకర్తలపై తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతూ నక్కపల్లి పోలీస్ స్టేషన్లో సిఐ జూరెడ్డి మురళికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఫిర్యాదు చేశారు. పాయకరావుపేట నియోజక వర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు నాయకత్వంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, తదితర నాయకత్వం కలిసి ఫిర్యాదు చేశారు. తక్షణమే దాడికి పాల్పడిన వారు పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినంపూడి మణి రాజు, పొడగట్ల పాపారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు ,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సూరకాసుల గోవిందు, జిల్లా పార్టీ నాయకులు గొర్ల గోవిందు ,కొప్పిశెట్టి హరిబాబు, సర్పంచులు పళ్ళ చిన్నబ్బాయి, పెట్టు గోళ్ళపల్లి శ్రీను ప్రకాష్ సిద్ధ బత్తుల జోగారావు, సోదరులు కుమారుడు పిక్కి తాతయ్యలు, సర్పంచ్ తల్లా భార్గవ్ ,కర్రీ సత్యనారాయణ ,మాజీ సర్పంచ్ వెంకన్న రమణ మాస్టారు, ఎస్. రాయవరం మండల పరిషత్ ఉపాధ్యక్షులు తదితరులు ధ్వంసం చేసిన సంఘటనపై ఫిర్యాదు చేశారు.




## మహిళల ఆర్థిక బలోపేతానికి చర్యలు

(రాంబిల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త)



మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని అందుకు అవసరమైన ఏర్పాట్లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఐబి, డీపీఎం వెంకటరమణ కోరారు, స్థానిక మహిళా సమాఖ్య భవనంలో మంగళవారం గ్రామైక్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శి లు, వివోఏ లకు విజన్ బిల్డింగ్ -3 పై శిక్షణ ప్రారంభించారు, నాలుగు రోజులు పాటు జరిగే ఈ శిక్షణలో జీవనోపాధి, అభివృద్ధి, ఆస్తులు ఏర్పాటు, సేంద్రీయ వ్యవసాయం, విద్యా, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు, ఈ శిక్షణ అనంతరం స్వయం సహాయ సంఘాలు (ఎస్ హెచ్ జి) మహిళలకు ఇవే అంశాలపై శిక్షణ అందిస్తామని వెంకటరమణ చెప్పారు, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్ గ్రేసి, ఏపిఎం పద్మ, సిసిలు మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి వార్షికోత్సవం



ఎస్ రాయవరం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఎస్ రాయవరం మండలం పెట్టుగోళ్ళపల్లి గ్రామంలో మంగళవారం అభయ ఆంజనేయ స్వామి వారి 25వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి గ్రామంలో భక్తులు ఆలయం నకు చేరుకొని అభయాంజనేయ స్వామి ప్రత్యేక పూజలు.అభిషేకాలు. తమలపాకులతో అర్చనలు పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వార్షికోత్సవంలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు. రేవు పోలవరం ఎంపిటిసి అప్పన్న. తిమ్మాపురం సర్పంచ్ సత్యనారాయణ. మాజీ సర్పంచ్ వియ్యపు వరహాలు. వైఎస్ఆర్సిపి నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు.

## సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్

ఎస్ రాయవరం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండలంలో సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఎలమంచిలి అగ్ని మాపక సిబ్బంది ప్రత్యేక మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం అగ్నిమాపక అధికారి బి.రాంబాబు ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదా లు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా విద్యుత్. గ్యాస్ ప్రమాదంలు జరిగినపుడు వాటి నుండి ఏ విధంగా బయటపడాలి తీసుకోవలసిన జాగ్రత్తలు. అంశాలపై సిద్ధాంతపరమైన శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డా.ఎన్.వాసంతి. ఆయుర్వేదిక్ డా.సుజాత, టి.నాగేశ్వరరావు. అగ్నిమాపక సిబ్బంది. ఎస్. కోటేశ్వరరావు బి.సతీష్. ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.



## నిర్వాసితుల ఆందోళన.!

(నక్కపల్లి ,ప్రభాతవార్త )

మండలంలోని మూలపర్ర గ్రామంలో గ్రామస్తులంతా కలిసి ప్రభుత్వ అధికారులు బలవంతంగా ఊరును ఖాళీ చెయ్యాలని జెసిపిని తీసుకొచ్చి ప్రయత్నిస్తున్న చర్యలకు వ్యతిరేకంగా మంగళవారం ఆందోళన నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ, బలవంతపు తొలగింపులను వెంటనే ఆపాలని, 2013 భూ సేకరణ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, వివాహమైన ఆడపిల్లలకు సంబంధించిన ప్యాకేజీని తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునరావాసం, పునర్నిర్మాణం కల్పించి, చట్టబద్ధంగా అన్ని సౌకర్యాలు అందించే వరకు తమకు 6 నెలలు సమయం ఇవ్వాలని కోరుతూ గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను నిలదీశారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తి కాకుండా ఎలాంటి చర్యలు చేపట్టినా సహించబోమని వారు స్పష్టం చేశారు. ఈ ఆందోళనకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఆర్. శంకర్రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి మనబాల రాజేష్ హాజరై గ్రామస్తులకు సంఘీభావం తెలిపారు. గ్రామస్తుల న్యాయమైన డిమాండ్లకు సిపిఎం పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని వారు ప్రకటించారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా " ఫుడ్ ఫెస్టివల్"

చోడవరం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్" కార్యక్రమం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇలాశీటి ఫుడ్ టెస్ట్ కార్యక్రమాలు విద్యార్థులలో నైపుణ్యాన్ని "ఎర్న్ అండ్ లెర్న్" చదువుతూ సంపాదించడం ఎలాగో వారి నైపుణ్యాన్ని వెలికి తీయడమే ఈ ఫుడ్ పేస్ట్ ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు, సిబ్బంది, విద్యార్థులు, జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, కళాశాల విద్యార్థులు స్వయంగా తయారు చేసి నిర్వహించిన 25స్టాల్స్‌లో ఉన్న ఆంధ్ర వంటకాలు రుచి చూసి ఆశీస్సులు తెలియ జేశారు. జూనియర్ కళాశాల విద్యార్థులు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, హై స్కూల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫుడ్ ఫెస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ రాధాకృష్ణ వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి రత్న భారతి ఇతర కమిటీ సభ్యులు ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డి.మాల్యాద్రి, బి.పిచ్చమ్మ, కళాశాల అధ్యాపకులు సమన్వయకర్త డా.నారాయణ మూర్తి,వి.అప్పలనాయుడు, సిహెచ్ సుధీర్,డాక్టర్ లక్ష్మీమంగమ్మ, డా. సూర్యవతి,డాక్టర్ సంధ్యశ్రీ,డా.కృష్ణారావు,డాక్టర్ రాధాకృష్ణ, డా.మళ్లీబాబు, వెంకటేష్, డా.వాసుదేవరాజు, ఆఫీస్ సూపర్డెంట్ శ్రీనివాసరావు, సరస్వతీ, రామలక్ష్మి,కోమల, కామర్స్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## స్టేట్ ఓపెన్ కరాటే పోటీలలో ఎలమంచిలి క్రీడాకారుల ప్రతిభ...

ఎలమంచిలి, ఫిబ్రవరి 03 ,ప్రభాతవార్త



విశాఖపట్నం అంబేద్కర్ భవన్లో ఆల్ ఇండియా మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కరాటే మాస్టర్ నక్కా వెంకటరమణ ఆధ్వర్యంలో సుమారు 40 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాలు సాధించిన ఎస్ కే ఆయేషా భాను, జస్రిత్, జి అజయ్ దీప్, కె చంద్రిక, వెండి పతకాలు సుమారు 25 మంది క్రీడాకారులు సాధించారని నక్కా వెంకటరమణ తెలిపారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారు ఈనెల 22వ తారీఖున రామచంద్రపురంలో జరిగే పోటీలకు ఎంపిక చేశారని తెలిపారు.

## ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో రైతు బజార్ షాపులు కొరకు దరఖాస్తులు ఆహ్వానం

అనకాపల్లి ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

జిల్లా వ్యవసాయ మార్కెట్ శాఖ ఆధ్వర్యంలో రైతుబజార్ కొరకు స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మిస్తున్న షాపులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ మార్కెట్ శాఖ అధికారి ఎల్ అశోక్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. షాపుల నిర్మాణం పూర్తయి త్వరలో ప్రారంభోత్సవం కానున్న నేపథ్యంలో షాపులు కేటాయించుటకు హరగత కలిగిన రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇందులో డ్వాక్రా సంఘాలకు 25 షాపులు, వికలాంగులు కోటాలో 3 షాపులు, అద్దె కొరకు 10 షాపులు కేటాయించినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీ నుండి 18 తేదీ వరకు డ్వాక్రా గ్రూప్ సభ్యుల నుండి, వికలాంగుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## పాడేరు గిరి కైలాస క్షేత్రం శివరాత్రి ఉత్సవాలకు-2026 జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు ఆహ్వానం



పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:

పాడేరు గిరి కైలాస్ క్షేత్రంలో నిర్వహించ నున్న శ్రీఉమా నీలకంఠేశ్వర స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్‌కు ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ ప్రతినిధులు అందజేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి ఉత్సవాల ఏర్పాట్లను వివరించి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామ శాస్త్రి ,ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం మాట్లాడుతూ గిరి కైలాస్ క్షేత్రంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వారు చెప్పారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఆలయ కమిటీ ముఖ్య నిర్వాహకులు, ఉపాధ్యక్షులు కొట్టగల్లి రామారావు, బొడ్డు ముకుందరావు, యాదగిరి శ్రీనివాసరావు,కోనే శివ, సిద్ధనాతి కొండలరావు, కొట్టగుల్లి పోతురాజు మరియు ఆధ్యాత్మిక సేవా బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయం భక్తులకు అన్న సమారాధన

పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:



గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగు బంగారం పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆల యంలో శాసనసభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆదివారం జేవి రమణ ఏపీఎస్పీ డి.కంపెనీ వారి బృందం ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుదీర్ఘ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి రొ బ్బా ఉషారాణి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు, ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ, భోనంగి వెంకటరమణ, లకే రత్నబయి, కొణతాల సతీష్ ,కిల్లు చంద్రమోహన్ కుమార్, పలాసి రమణమ్మ ,జంపరంగి సత్తిబాబు, మోద స్వరూప,గంట వెంకటేష్ కురుస లక్ష్మయ్య పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారి 1,2,చేతులమీదులుగా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం డైరీ ఆవిష్కరణ

### ఉపాధ్యాయులు వృత్తి పట్ల అంకితభావం, నిబద్ధతతో పనిచేయాలి -గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి -మండల విద్యాశాఖ అధికారి కోడా. కృష్ణమూర్తి



ముంచంగిపుట్టు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో మండల విద్యాశాఖ అధికారి 1, కోడా. కృష్ణమూర్తి, 2, బి.త్రినాధరావు చేతుల మీదుగా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం డైరీని మంగళవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా వృత్తి పట్ల అంకితభావం, నిబద్ధతతో పనిచేసి గిరిజన విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన విద్యను అందించాలని. సమయపాలన పాటించాలని, మండల విద్యాశాఖ అధికారి కోడా. కృష్ణమూర్తి ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయ సంఘం నాయకులు చర్చించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా సంఘం భలే ప్రయత్నం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్. రామారావు, మండల బాడీ సభ్యులు కే సూర్యనారాయణ, వల్లంగి. నాగేశ్వరరావు, ధనుర్ జాయ్, నా రాజీ రాంచందర్, పాల్గొన్నారు.

## పనుల పురోగతి కొరకు ఇంజనీరింగ్ శాఖలు 100 రోజుల ప్రణాళికలను తయారుచేసుకోవాలి

### జిల్లాలో ప్రతి గ్రామానికి రోడ్లను అనుసంధించాలి:జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



పాడేరు,ఫిబ్రవరి3, ప్రభాతవార్త

పీ యం జన్మన్ , అడవి తల్లి బాట కార్యక్రమాలలో భాగంగా అల్లూరి సీతారామరాజు , పోలవరం జిల్లాల పరిధి లోని ప్రతి గిరి శిఖర గ్రామానికి నవెళ్ళే విధముగా రోడ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ , పిఐయు , గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలవరం, రంపచోడవరం రెండు జిల్లాల ఇంజనీరింగ్ అధికారులతో జిల్లాల పరిధిలోని తారు రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యూ బి యం రోడ్లు , సి సి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయడంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఆయన మాట్లాడుతూ జిల్లాలను డోలి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ప్రతి గ్రామానికి అంబులెన్స్‌లు వెళ్ళే విధముగా గ్రామాలకు రోడ్లు అనుసంధిచాలన్నారు. రోడ్ల నిర్మాణాలకు మెటీరియల్ లభ్యత అందుబాటులో లేని యెడల జిల్లాలో దగ్గర క్వారీల నుండి మెటీరియల్ లభించేటట్లు క్వారీలకు అనుమతులు మంజూరు చేయాలనీ జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ వారిని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న రోడ్ల నిర్మాణాలకు అనుమతులు కొరకు ఫారెస్ట్ అధికారులతో సమన్వయం పనులు చేసుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ, రంపచోడవరం ఐటిడిఏ పివో స్మరన్ రాజ్ , జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారి విద్యాసాగర్ , పంచాయత్ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొండయ్య పడాల్, పిఐయు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రవి కుమార్ , గిరిజన సంక్షేమ అరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ , ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసు పుస్తకాలును సకాలంలో పంపిణీ చేయాలి

### రెవిన్యూ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి పెంచాలి : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు, ఫిబ్రవరి3,ప్రభాతవార్త:



ప్రతి వారం గ్రామ సభలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులపై ప్రజలకు అవగాహనా కల్పించడం ద్వారా తప్పులు దొర్లకుండా పారదర్శకంగా సేవలు అందిచగలుగుతామనిజిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలవరం , రంపచోడవరం రెండు జిల్లాల రెవిన్యూ అధికారులతో రెవిన్యూ సంబంధిత సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లడుతూ ఐవిఆర్ఎస్ ద్వారా ఫీడ్ బ్యాక్ సంతృప్తి కరంగా ఉండే విధముగా క్షేత్ర స్థాయిలో సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని , సమస్యను ఎందుకు పరిష్కరించ లేకపోతున్నమో అర్థమైయ్యేటట్లు వివరించాలన్నారు. మ్యుటేషన్లు, ఆర్ ఓ ఆర్ చేసేటప్పుడు సిబ్బంది ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా పని చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది పెండింగ్ లో ఉన్న ఆర్ ఓఆర్ ని త్వరితగతిన పూర్తి చెయ్యాలన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం చేసి ఆన్లైన్ నందు అప్లోడ్ చేయాలని, రేషన్ సకాలంలో పంపిణీ చేసినా ఐవిఆర్ఎస్ ద్వారా తీసుకోనే ఫీడ్ బ్యాక్ లో ఎందుకు వెనుకబడిపోతున్నమో గుర్తించి చౌక ధరల దుకాణం ద్వారా సంతృప్తి స్థాయి పెంచే విధముగా చర్యలు చేపట్టాలన్నారు. రేషన్ పంపిణీ పై, చౌక ధరల దుకాణంలో స్టాక్ నిల్వపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆర్డివో, మండల రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పాసుపుస్తకాలు పంపిణీ చేసేటప్పుడు పుస్తకాల్లో దొర్లిన తప్పులను సరిచేసి పంపిణీ కి చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే లో తప్పులు దొర్లకుండా మండల రెవిన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ, రంపచోడవరం ఐటిడిఏ పివో స్మరన్ రాజ్ , పాడేరు ఇంచార్జ్ ఆర్డివో ఎమ్ వివిఎస్ లోకేశ్వరరావు, మండల రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మహమ్మారి నుండి యువతను కాపాడుకుందాం!

### ముంచంగిపుట్టు యుటిఎఫ్ మండల శాఖ పిలుపు

ముంచంగి పుట్టు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త



యువత భవిష్యత్తును చిదిమేస్తున్న గంజాయి మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుం బించాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) పిలుపు నిచ్చింది. యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం ముంచంగిపుట్టు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ జోలాపుట్ మరియు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల లబ్బూరు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. మత్తుకు బానిసైతే భవిష్యత్తు అంధకారం అవుతుందని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమరెడ్డి రాజు, సీసా గోపి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ విలువైన ఆరోగ్యాన్ని, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఆరోగ్యం పాడు చేసుకోవడమే కాకుండా మత్తులో పడి సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారని వారు హెచ్చరించారు. గంజాయి, మద్యపానం వంటి దుర్వ్యసనాలను తరిమికొట్టే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది అని విద్యార్థులు తమ స్నేహితులకు, గ్రామాల్లోని యువతకు గంజాయి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు., వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన, నేర రహిత సమాజం సాధ్యమవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.భాస్కర రావు, యుటిఎఫ్ ఏఎస్ఆర్ జిల్లా కార్యదర్శి గల్లెల.ప్రసాద్, యుటిఎఫ్ మండల నేతలు దయానిధి, కె.సిద్దేశ్వర రావు తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌ని సన్మానించిన వైసీపీ నేతలు



కొయ్యూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొయ్యూరు తహసిల్దార్ పి.మురళి బాబును మండల వైసిపి అధ్యక్షులు బిడిజన అప్పారావు, మండల ఉపాధ్యక్షులుబి నర్శి కృష్ణ రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రటరీ గోవర్ధన్ గిరి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ముసిలి నాయుడు చేతులు మీదుగా మండల కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, దుస్సాలువా కప్పి సత్కరించారు. మండలంలో ఉన్న పలు సమస్యలపై మంచి నీటి,భూ సమస్యలు, పంచాయతీ పరిధిలోని ఉన్న సమస్య లపై వాటినీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెట్ల గాంధీ, ఉల్లి రాంమూర్తి,సురబొయిన సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల కల్పనలో జిల్లాలో ప్రధమస్థానం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 03, ప్రభాత వార్త



ఉపాధిహామీ పనుల కల్పనలో రాజవొమ్మంగి మండలం అల్లూరి సీతా రామరాజు జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నట్లు రాజవొమ్మంగి ఉపాధిహామీ ఎపిఒ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభాతవార్త తో ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ మండలంలో 1,457 మంది ఉపాధి పనులకు వస్తున్నారన్నారు. 67 శాతం మందికి పనిని కల్పిస్తున్నామని వివరించారు. 300 మంది వేతనదారులు వందరోజుల పనిని పూర్తి చేసుకున్నారన్నారు. మార్చి నెలాఖరుకు ఉపాధిహామీ నిధులతో జరిగే అన్ని శాఖల పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి జీ-రాంజీ ఉపాధి పథకం ద్వారా 125 రోజుల పని కల్పన జరుగుతుందన్నారు. ఏప్రిల్ నెలలో కొత్త పనులను నమోదు చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మామిడి, జీడిమామిడి, జాప్రా, డ్రాగన్ ఫ్రూట్ సాగు, అవకాడో సాగుకు కూడా అవకాశం ఉందన్నారు. మూడు సంవత్సరాల పాటు ఈ పంటలసాగుకు ప్రోత్సాహం ఇవ్వనున్నట్లు వివరించారు. పంట సాగు చేసుకునేవారు సచివాలయం ఫీల్డ్ అసిస్టెంట్ ను సంప్రదించాలన్నారు. కొండపల్లి, లబ్బర్తి, లాగరాయి, కింద్రా, చెరుకుంపాలెంలో ఫీల్డ్ అసిస్టెంట్ భర్తీ కావాలన్నారు.

## ముంబయి సంత్ గార్డియో అమరావతి యూనివర్సిటీకి మర్రిపాలెం డిగ్రీ కళాశాల విద్యార్థిని

కొయ్యూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని వెచ్చంగి ప్రియాంక ఆంధ్రా యూనివర్సిటీ జట్టు తరపున ఫిబ్రవరి 6,7 తేదీలలో ముంబాయి సంత్ గార్డియో అమరావతి యూని వర్సిటీలో జరుగుతున్న సాఫ్ట్ బాల్ అంతరాష్ట్ర యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనడానికి ఎంపికైనట్టు అధ్యాపకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం బయలు దేర నున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. కర్రి సుధ, వైస్ ప్రిన్సిపల్ డా. వికేటి మహాలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ ఎల్. రమణమ్మ, ఇతర అధ్యాపక బృందం ప్రియాంకకు శుభాకాంక్షలు తెలియచేసి ఈ పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవంపై విస్తృతంగా తెలుపండి: డా. పావని

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 03, ప్రభాత వార్త



ఈనెల 17 తేదీన జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవంపై విస్తృతంగా ప్రజలకు తెలుపాలని జడ్డంగి పి. హెచ్. సి డా. పావని వైద్య సిబ్బంది, ఆశ వర్కర్స్ కు సూచించారు. మంగళవారం జడ్డంగి పి. హెచ్.సిలో జరిగిన ఆశ డే సమావేశంలో డా. పావని మాట్లాడుతూ ఈనెల 17న జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవంలో భాగంగా 1సం. నుండి 19 లోపు వారికి ఆల్బెండజోల్ మాత్రలను పాఠశాలలు, అంగన్‌వాడీల వద్ద వైద్యసిబ్బంది పర్యవేక్షణలో మాత్రలను వేయించాల న్నారు. డా. నాగార్జున మాట్లాడుతూ గ్రామాల్లో కుష్ఠు వ్యాధి పై ప్రజలకు అవగాహనను కల్పించా లన్నారు. చర్మంపై తేలికపాటి లేదా ముదురు రంగు మచ్చలు, ఆ మచ్చల చుట్టూ స్పర్శ (సంచలనం) లేకపోవడం, నరాల వాపు, దట్టమవ్వడం, చేతులు, కాళ్ళలో తిమ్మిరి, కండరాల బలహీనత జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మల్టీడ్రగ్ థెరపీ ఉచితంగా లభిస్తుందన్నారు. చర్మంపై అనుమానాస్పద మచ్చలు ఉండి, అక్కడ స్పర్శ లేకపోతే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు తెలుపాలన్నారు. గర్భం దాల్చిన వారి వివరాలను రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డా. పావని, డా. నాగార్జున, యం. పి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, యం. టి. ఎస్. సోమరాజురెడ్డి, హెచ్. వి. లు నీలాద్రి లక్ష్మీ, భూముల వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, కొన్ల రాజబాబు, సింగిరెడ్డి పద్ధరాజు, యం. ఎల్. హెచ్. పి లు, 36 మంది ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సాగు భూముల్లో భూసార పరీక్షలు

### భూసార పరీక్షలు, మట్టిని భూమి నుండి సేకరించడంపై వ్యవసాయ శాఖ సిబ్బందికి అవగాహన -మండల వ్యవసాయ శాఖ అధికారి గిరడ. మురళీకృష్ణ

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో మంగళవారం అన్ని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ చేసే భూముల్లో భూసార పరీక్షలు .,మట్టి నీ ఏ విధంగా భూమి నుండి సేకరించాలి అనే విధానం పై వ్యవసాయ శాఖ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి గిరడ మురళీకృష్ణ తెలిపారు.నేషనల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫార్మింగ్( ఎన్ ఎం ఎన్ ఎఫ్)లో భాగంగా మండలం లో గల ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ లకు మంగళవారం మండలంలో గల జంగం సరియ గ్రామంలోశిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు. ముంచంగిపుట్టు మండలంలో 1300 భూసార పరీక్షలు చేయాలని.మట్టి నమూనాలు సేకరించిన తరువాత ల్యాబ్ కు పంపించటం,పరీక్ష ఫలితాల విశ్లేషణ,అనుగుణంగా ప్రకృతి వ్యవసాయం లో వాడే కాషాయాలూ.,ఏ విధంగా ఎంత వరకు వాడాలి అనేది సూచించడం జరుగుతుందని, ఎస్ హెచ్ సి అప్ నందు ఏ విధంగా నమోదు చెయ్యాలి.,ఆన్లైన్ వివరాలు ఏ విధంగా పొందు పరచాలి అనే విషయాలు సిబ్బంది కి వివరించటం జరిగిందని.,ఇది రైతులకి ఎంతో ఉపయోగ పడే కార్యక్రమమని మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు.,ఈ శిక్షణ కార్యక్రమం లో ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది.,వ్యవసాయ సిబ్బంది.,రైతులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5న మండల కార్యాలయాలలో జరిగే ధర్నాకు పాల్గొని విజయవంతం చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి కొర్రా. త్రినాధ్-బుసిపుట్టు వారపు సంతలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సిపిఎం బృందం




ముంచంగి పుట్టు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో ఫిబ్రవరి 5న మండల కార్యాలయంలో జరిగే ధర్నాలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ సిపిఎం మండల కార్యదర్శి కొర్రా. త్రినాధ్, గిరిజన సంఘం నాయకులు ఎం శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం బూసిపుట్టు వారపు సంతలో సిపిఎం బృందం విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం బలోపేతం చేసి నిధులు పెంచాలని,జి రాంజీ పథకం రద్దు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జీ రాంజీ జీ పథకం ప్రకారం 125 రోజులు పని దినాలు కల్పిస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం, ఇటీవల ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్లో కేవలం 95 వేల కోట్లు రూపాయలు మాత్రమే కేటాయించడం అంటే పేద ప్రజలను మోసం చేయడమే అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని,రోజు కూలి 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల కమిటీ సభ్యులు ఎంఎం శ్రీను,కె.నర్సయ్య మాట్లాడుతూ పీఎం జన్ మన్ ఇల్లులకు ధరలకు అనుగుణంగా ఇల్లు యూనిట్ కాస్ట్ పెంచాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు పోరాట ఫలితంగా పివిటిజి వారికి లక్ష,జనరల్ కేటగిరీకి 75 వేల రూ వెంటనే విడుదల చేయాలని,సక్రమంగా బిల్లు చెల్లించాలని డిమాండ్ చేశారు, ఇటువంటి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ మండల కార్యాలయాలలో జరిగే ధర్నాకు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు వి.సుబ్బారావు, కె.రాజారావు,కె.త్రినాధ్, సాధురాం,జంగ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పార్టీ ఏర్పాటు



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త

పేద ధనిక మధ్య తరగతి ప్రజల మధ్య విస్తరిస్తున్న అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో అందరికీ సమాన హక్కులు కలగాలని కోరుతూ కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు పార్టీ వ్యవస్థాపకులు మండలంలోని సొవ్వకు చెందిన మిస్టర్ యూనివర్స్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో కులమతాల నిర్మూలన, సైన్స్ సంస్కృతిని కల్పించడం, అందరికీ ఉచిత విద్య శాస్త్రమైన విద్యా ఉచితంగా కల్పించడం, ప్రపంచ టూరిజం ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు పేదరిక నిర్మూలన పర్యావరణంలోని అడవులను కాపాడటం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క గిరిజనుడికి ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. గంజాయి , మాదకద్రవ్యాలు నిషేధించడానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.




## మూలపేట పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

కొయ్యూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మండలంలోని మూలపేట పంచాయతీ, మూలపేట గ్రామంలో మంగళవారం నూతన పంచాయతీ భవనం నిర్మాణపనులను పంచాయతీ సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు నేతృత్వంలో ప్రారంభించారు. వైస్ సర్పంచ్ బుక్కు చిన్నబ్బాయి (చంటి), పెట్ల గాంధీ,పంచాయతీ కార్యదర్శి రవీంద్ర కుమార్, పీసా ఉపాధ్యక్షులు దేపూరి రాజబాబు, పాంగి దాసు, ఉల్లి రామూర్తి, కూటమి గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డు మెంబర్ అరిమెల చలపతిరావు,దేవోజీ వరాహలరావు, దుంప సింహాచలం, మాజీ ఎంపీటీసీ బిత్తర కళ్యాణం, మాజీ వైస్ సర్పంచ్ దుంప రాజుబాబు ,ఫీల్డ్ అసిస్టెంట్ సింహాచలం, కాంతమ్మ , వైస్సార్సీపీ, కన్వీనర్, గ్రామ పెద్దలు ,నీలాపు జోగి నాయుడు మారా నాగేశ్వరరావు నీలాపు కొండబాబు, దుంప తరుణ్ కుమార్, దేపూరి వెంగలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 12న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




డుంబ్రిగుడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న పిలుపునిచ్చిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారికే కార్యదర్శి,ఎస్ బి పోతురాజు పిలుపునిచ్చారు. మండలంలోని కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆశ కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మికులకు పని గంటలు పెంచి ఇబ్బందులు పెడుతున్నాయి అన్నారు తక్షణమే వీటిని ప్రతి ఒక్క కార్మికులు వ్యతిరేకించి ఉద్యమానికి ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి!

### యుటిఎఫ్ మండల శాఖ డిమాండ్. సమస్యల పరిష్కారం కోరుతూ మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించిన యుటిఎఫ్ మండల శాఖ

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)



మండలంలో నెలకొన్న విద్యారంగ సమస్యల ను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ ముంచంగిపుట్టు మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విద్యాశాఖ అధికారి కోడా. క్రిష్ణమూర్తి కి యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎస్. రాజు, జిల్లా కోశాధికారి యం. ధర్మారావు మరియు మండల నేతలు వినతి పత్రం సమర్పించారు. పాఠ్యపుస్తకాల పంపిణీ సమయంలో ఇవ్వవలసిన ట్రాన్స్ పోర్ట్ అలవెన్సు చెల్లించాలని, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సెలవు పెట్టినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు విద్యాశాఖ చూడాలని, ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, సంపాదిత సెలవులను సంబంధిత ఉపాధ్యాయులకు నగదు మార్చుకునే విషయంలో సహకరించాలని, మెగా డీఎస్సీ ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్స్ ప్రారంభించుటకు సహకరించాలని సిపిఎస్ ఉపాధ్యాయుల ఎరియర్ బిల్లులు చెల్లించే ఏర్పాటు చూడాలని వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తికి సమర్పించి సమస్యలను పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. జిల్లా కౌన్సిలర్ ఆర్ పుండరీ, కే సూర్యనారాయణ, ఏ గాసన్న, మండల కార్యవర్గం కే. దాసయ్య, ఏ రంజిత్ కుమార్, మహేష్ బాబు, కే తిరుపతిరావు, నాగేశ్వరరావు, వీరన్న, జి సుబ్బారావు, కె. క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంతలో ప్లాస్టిక్ వాడకంపై పంచాయతీ అధికారుల ఆకస్మిక దాడులు



అడ్డతీగల, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించిన నేపథ్యం లో, అడ్డతీగల వారపు సంతలో పంచాయతీ కార్యదర్శి రాంబాబు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గత వారం వార్త పత్రికలో వెలువడిన కథనానికి స్పందనగా చేపట్టిన ఈ దాడుల్లో ప్రతి దుకాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, నిషేధిత ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వ్యాపారులను హెచ్చరించడంతో పాటు ప్లాస్టిక్ రహిత కవర్లను మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ.. పర్యావరణానికి ముప్పుగా మారిన ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు వ్యాపారులు, వినియోగదారులు స్వచ్ఛందంగా సహకరించాలని, నిబంధనలు అతిక్రమించి ప్లాస్టిక్ కవర్లు వాడితే భారీ జరిమానాలతో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులోనూ ఇటువంటి ఆకస్మిక దాడులు కొనసాగుతాయని, ప్రజలు కూడా తమ వెంట గుడ్డ సంచులను తెచ్చుకుని ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పంచాయతీ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల భారీ ధర్నా - మా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

అడ్డతీగల, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త




తమ న్యాయమైన కోర్కెలను వెంటనే తీర్చాలని డిమాండ్ చేస్తూ అడ్డతీగల, వై.రామవరం మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు మంగళవారం భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. స్థానిక అడ్డతీగల ఐసిడిఎస్ కార్యాలయ ఆవరణ లో మధ్యాహ్నం 3 గంటలకు ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నిర్మల మాట్లాడుతూ, అంగన్వాడీల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జి. బేబీరాణి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు తమ నిరసనను వినూత్నంగా వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ రంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని, తక్షణమే తగిన బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ పత్రాలను దహనం చేయడం ద్వారా యూనియన్ నాయకులు తమ నిరసనను వ్యక్తం చేశారు. అంగన్వాడీల పెండింగ్ సమస్యలు మరియు న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. యూనియన్ కార్యదర్శి కే. లక్ష్మి, కోశాధికారి జి. పార్వతి, సెక్టర్ లీడర్లు కే. అమ్మాజీ, కే. రామలక్ష్మి, కే. బుల్లెమ్మ, జై. చంద్రకళ, విజయ మరియు రెండు మండలాల నుండి పెద్ద సంఖ్యలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెల్త్ అసిస్టెంట్ మృతి



కొయ్యూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండలంలోని కంటారం పిహెచ్సి పరిధిలో హెల్త్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మండలంలోని నడిం పాలెం పంచాయతీ నడింపాలెం గ్రామా నికి చెందిన తూబెరి బాలరాజు మంగళవారం మధ్యాహ్నం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. అప్పటివరకు సహచర ఉద్యోగుల తో విధులు నిర్వర్తించి, సరదాగా మాట్లాడిన హెల్త్ అసిస్టెంట్ బాలరాజు అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయి, క్షణాలలో మృతి చెందినట్లు సహచర ఉద్యోగులు తెలిపారు.

## జాతీయ రహదారి అసంపూర్తి పనులుతో కాలుష్యం బారిన ప్రయాణికులు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో జాతీయ రహదారి 516 ఈ నిర్మాణ పనుల్లో భాగంగా కొన్ని ప్రాంతాల్లో బి. టి. రహదారి పూర్తి చేయాల్సి ఉంది. మండలంలో మర్రిపాలెం, జడ్డంగి, వట్టిగడ్డ, సూరంపాలెం ప్రాంతాల్లో కొద్దిగా రహదారి పనులు పూర్తి కాక ఆప్రాంతాల్లో వాహనాలు వెళ్ళే సమయంలో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు వెళితే దుమ్ము కమ్మేస్తుంది. కళ్ళుతో బాటు శరీరమంతా దుమ్ము పట్టి శ్వాస, కళ్ళు సమస్యలు వస్తున్నాయని పలువురు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా చేరుకుంపాలెం సచివాలయం ప్రాంత జాతీయ రహదారి నుండి గ్రామంలోకి జాతీయ రహదారి కాంట్రాక్టర్ వేస్తారని ఆర్. అండ్ బి. డి. ఇ ప్రదీప్ అన్నారు. మంగళవారం శరభవరం గ్రామంలో ప్రజలు నిరసన చేసారు. జాతీయ రహదారి పనులు వల్ల గ్రామంలో రోడ్డు పాడయిందని గ్రామస్తులు నిరసనలో వెల్లడించారు. జడ్డంగి, సింగంపల్లి, వట్టిగడ్డ, దూసరపాము గ్రామాల్లో జాతీయ రహదారి ప్రక్కన వీధి లైట్లు వెలగక రాత్రి అయితే చీకటి మయంగా ఉంటుంది.

## పాడేరు పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



పాడేరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:

అల్లూరి జిల్లా కేంద్రం తలారిసింగి జంక్షన్ వద్ద పాడేరు పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్,పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,హైదరాబాద్ జోనల్ మేనేజర్ వందన పాండే,విశాఖ సర్కిల్ హెడ్ ఆనంద్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి పాడేరు పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్ ను ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభించి గిరిజనులకు సేవ చేయడానికి బ్యాంక్ ఏర్పాటు చేసిన బ్యాంక్ అధికారులను కలెక్టర్ అభినందించారు. ఇండియాలో అత్యధిక బ్యాంక్ లు ఎస్బిఐ ఉండగా రెండవ స్థానంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ విస్తరించి ఉందన్నారు. ఇండియాలో ఉత్తర రాష్ట్రాల్లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేవలు విస్తృతంగా ఉన్నాయని అయితే దక్షిణ భారత రాష్ట్రాల్లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్ లను విస్తరించేందుకు చర్యలు బ్యాంక్ చైర్మన్ చర్యలు చేపట్టారని కలెక్టర్ తెలిపారు.గిరిజనులకు సేవ చేయాలనే లక్ష్యంతో పాడేరులో బ్రాంచ్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు.ఏజెన్సీలో ఎల్టీఆర్ చట్టం వలన భూములపై బ్యాంక్ రుణాలు అవకాశాలు లేని కారణంగా బంగారంపై రుణాలు ఇవ్వడానికి బ్యాంక్ అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ బ్యాంక్ రైతులకు,గిరిజనులకు,వ్యాపారులకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ దినేష్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.అలాగే కాఫీ,మిరియాలు రైతులకు సహకరిస్తామని బ్యాంక్ అధికారులు అన్నారని ఆయన తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 27 వివిధ బ్యాంక్ బ్రాంచ్ లు ఉన్నాయని కొత్తగా ప్రారంభం అయిన పాడేరు పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్ తో 28 బ్యాంక్ లు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని బ్యాంక్ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపు నిచ్చారు.రానున్న రోజుల్లో జిల్లాలో ఆర్థిక పరిస్థితులు బట్టీ మరిన్ని బ్యాంక్ లు తీసుకురావడానికి కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాడేరు పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్ ఎన్.శ్రీకాంత్, క్యాషియర్ మత్స్యరాజు,ఎల్.డి.ఏం మోతినాయుడు, గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ బొర్రా నాగరాజు, స్థానిక సర్పంచ్ వంతల సీత, ఎంపీటీసి గిడ్డి విజయలక్ష్మి,బ్యాంక్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభం దశలోనే సికిల్ సెల్ అనీమియాను గుర్తించాలి

**ప్రతి విద్యార్థినీ, స్త్రీల ఆరోగ్య సమాచారం: ప్రాథమిక, సామజిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉండాలి: జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**

పాడేరు,ఫిబ్రవరి3, ప్రభాతవార్త:



సికిల్ సెల్ అనీమియాను నివారించే విధముగా జిల్లాలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలనీ, మలేరియా కేసులను తగ్గించే విధముగా చర్యలు చేపట్టాలనీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఇతర సంబంధిత జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలవరం, రంపచోడవరం రెండు జిల్లాల అధికారులతో జిల్లాల పరిధిలోనిగల పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఆయన మాట్లాడుతూ జిల్లా లో సికిల్ సెల్ అనీమియా ఉన్నందున జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలనీ క్షేత్ర స్థాయిలో రక్త పరీక్షలు నిర్వహించి కేసులని గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో మలేరియా నిర్మూలన కొరకు పరిసరాలను పరిశుభ్రముగా ఉంచి, దోమ తెరలను వాడాలన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే లో 38 ప్రశ్నలతో సర్వే నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారులు దానిని సకాలంలో పూర్తి చేయాలనీ, ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందించడం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత ఉన్న అందరికి అందేటట్లు సర్వే చేపట్టాలన్నారు. సిగ్నల్ సమస్యలను అధిగమించి సర్వేపూర్తి చేయాలన్నారు. పంపిణీ చేసిన టేక్ హోం రేషన్ సమాచారాన్ని సకాలంలో ఆన్లైన్ నందు అప్లోడ్ చేయాలనీ స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారులను , పి యం జన ఆరోగ్య యోజన పథకంలో భాగంగా ఈ కే వై సీ పూర్తి చేయాలనీ , గర్భిణీ స్త్రీల ను మొదటి ప్రాధాన్యత నిచ్చి పథకం అవగాహనా కొరకు కింది స్థాయిలో అవగాహనా సదస్సులు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖా అధికారులను ఆదేశించారు . జిల్లా లో ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించే విధముగా విద్యాశాఖ అధికారులు 100 రోజులు ప్రణాళికలు తయారు చేయాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ, రంపచోడవరం ఐటిడిఏ పివో స్మరన్ రాజ్ , జిల్లా పంచాయతీ అధికారి శేఖర్ , జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి నాయక్, స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారి ఝాన్సీ రామ్ పడాల్ , నీటి యాజమాన్య సంస్థ అధికారి విద్యాసాగర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 35 వేల మంది డ్వాక్రా మహిళలను అక్షరాస్యులు చేయడమే ఉల్లాస్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త



పోలవరం జిల్లాలో ఎంపిక చేసిన ఐదు మండలాల్లో 35 వేల మంది డ్వాక్రా మహిళలను అక్షరాస్యులను చేయడమే ఉల్లాస్ కార్యక్రమ లక్ష్యమని వెలుగు ఏపీడి దేగలయ్య అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండల మహిళా సమైక్య కార్యాలయంలో జరుగుతున్న విజన్ శిక్షణ కార్యక్రమానికి ఆయన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజవొమ్మంగి, వై.రామవరం, రంపచోడవరం, గంగవరం, చింతూరు మండలాల్లో ఉల్లాస్ కార్యక్రమం జరుగుతుందన్నారు. పదిమందికి ఒక స్వచ్ఛంద సేవలకు బోధన చేస్తారన్నారు. 120 రోజులు శిక్షణ అనంతరం పరీక్ష ఉంటుందన్నారు. వన్ ధన్ వికాస కేంద్రాల్లో డాక్టర్ గంగ రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం, వై.రామవరం, రంపచోడవరం, దేవీపట్నం మండలాల్లో 90 వీడి వి కెలు ద్వారా 27 వేల మంది జీడి పిక్కల నుండి పప్పు వేరు చేసి ప్యాకింగ్ మార్కెటింగ్ చేయడానికి ఏర్పాట్లు జరిగాయన్నారు. మహిళలు వ్యాపారం చేసే స్థాయి చేరడమే వన్ ధన్ వికాస కేంద్ర లక్ష్యమన్నారు. 30 వేల కిలోలు జీడిపిక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ఏడాది రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం, వై.రామవరం, రంపచోడవరం, దేవీపట్నం మండలాల్లో వెలుగు ద్వారా జీడిపిక్కలను కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏపిఎమ్ రామాంజనేయులు, మండల సమైక్య ప్రతినిధులు కోసూరి లక్ష్మి, సాగిన దేవి, సిసిలు లింగమ్మ, రామకృష్ణ, సూర్యనారాయణ, చిలకమ్మ, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, విజయరాజ్ పాల్గొన్నారు.

## ప్రయాణికుల సౌకర్యమే ముఖ్యం.. నిర్లక్ష్యం వద్దు..

**ప్రతి బస్సు స్టాపు వద్ద బస్సు ఆపాల్సిందే.. అనకాపల్లి ఆర్టీసీ డీఎం హనుమశ్రీ హెచ్చరిక**

ముంచంగిపుట్టు,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త

వార్త ప్రభావం

ఆర్టీసీ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని అనకాపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ కె.హనుమశ్రీ హెచ్చరించారు. ముంచంగిపుట్టులో సోమవారం ఆర్టీసీ డ్రైవర్, మహిళా ప్రయాణికుల మధ్య జరిగిన సంఘటనపై వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి ఆమె మంగళవారం సీరియస్‌గా స్పందించారు. ఆ సంఘటనపై విచారణ చేపట్టి అటువంటి సంఘటనలో పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత డ్రైవర్‌కు తెలియజేయడం జరిగిందని ఆమె ఫోన్ లైన్‌లో తెలియజేశారు. సోమవారం ముంచంగిపుట్టు పోలీస్ స్టేషన్ సమీపంలోని రిక్వెస్ట్ బస్ స్టాప్ వద్ద వేచి ఉన్న మహిళా ప్రయాణికులు.. అనకాపల్లి డిపోకు చెందిన బస్సు (నెం.ఏపీ 35 జెడ్ 0100)ను ఆపేందుకు ప్రయత్నించారు. అయితే, ప్రయాణికులను గమనించినప్పటికీ డ్రైవర్ బస్సు ఆపకుండా వేగంగా వెళ్ళిపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విషయం పత్రికలలో రావడంతో డిపో మేనేజర్ వెంటనే స్పందించారు. సంబంధిత బస్సు డ్రైవర్‌ను పిలిపించి ఘటనపై ఆరా తీశారు. ప్రతి బస్ స్టేజ్ మరియు రిక్వెస్ట్ స్టేజ్‌ల వద్ద ప్రయాణికుల కోసం బస్సును తప్పనిసరిగా ఆపాలని డ్రైవర్‌కు కౌన్సిలింగ్ ఇచ్చారు. అంతేకాకుండా, ప్రయాణికులతో మర్యాదగా ఎలా ప్రవర్తించాలనే విషయంపై సదరు డ్రైవర్‌కు కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని డిఎం హనుమశ్రీ వెల్లడించారు. ఈ ఘటన నేపథ్యంలో డిపోలో ప్రత్యేకంగా 'గేట్ మీటింగ్' నిర్వహించారు. డ్రైవర్లందరూ ప్రతి స్టేజీలోనూ బస్సు ఆపాలని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు.

## భావన రుషిని దర్శించుకున్న కొప్పిశెట్టి

నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త



పద్మశాలీల కులదైవం భవన ఋషి పండగ సందర్భంగా పలివెల వీధిలో ఉన్న స్వామివారిని టిడిపి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ వ్యాపారవేత్త సత్యనారాయణలు దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చి ఆయనకు స్వామివారి చిత్రపటం ఆలయ నిర్వాహకులు మాడెం రాజు, వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజు లతోపాటు పలువురు కమిటీ సభ్యులు పద్మశాలి కుల సంఘం పెద్దలు వారిని సత్కరించి అందజేశారు.

## దేశవ్యాప్త సమ్మెకు ఆశా కార్యకర్తలు పాల్గొనాలి - సిఐటియు పిలుపు

(రాంబిల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం దిమిలి పీహెచ్సీల డాక్టర్లకు, ఆశా కార్యకర్తలకు ఈనెల 12న దేశవ్యాప్త జరుగు సార్వత్రిక సమ్మె కు రావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దేవున్నాయుడు, మండల కన్వీనర్ చందక రామకృష్ణ కోరారు, ఈ సందర్భంగా దేవుడు నాయుడు మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ఆశ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పని భారం తగ్గించి భద్రత కల్పించాలని ఈ నెల 12 న జరుగు దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర బడ్జెట్ పట్ల అంగన్వాడీలు నిరసన



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్లో ఐసిడిఎస్‌కు అన్యాయం జరిగిందంటూ మంగళవారం సిఐటియు మండల నాయకులు తాటితూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజవొమ్మంగి ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. పోలవరం జిల్లా సహాయ కార్యదర్శి పి రామరాజు నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు కె.వెంకటలక్ష్మి మాట్లాడుతూ వేతనాలు పెంపు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో నిధులు ప్రత్యేకంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈనెల 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. తమ సమస్యలపై వినతిపత్రంను సూపర్ వైజర్ అమ్మిరాజుకు అందించారు. అంగన్వాడి యూనియన్ నాయకులు సునీత, నాగమణి, రమణి, నూకరత్నం, చిన్నమ్ములు, చిన్నతల్లి, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అంబటి రాంబాబుపై దాడినీ తీవ్రంగా ఖండిస్తున్నా

## వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ

పాడేరు,ఫిబ్రవరి3, ప్రభాతవార్త:



వైసిపి సీనియర్ నాయకులు,జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి అంబటి రాంబాబుపై దాడి ఆయన ఆస్తుల ధ్వంసం విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ సంఘట చూస్తే లా అండ్ ఆర్డర్ రాష్ట్రంలో దారి తప్పిందని ఆమె ఆరోపించారు.మరొక మాజీ మంత్రి జోగిరమేష్ ఇంటిపై దాడిని భాగ్యలక్ష్మి ఖండించారు. టిడిపి కార్యకర్తలు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడంతో సహనం కోల్పోయి అంబటి రాంబాబు దుధించడంతో దానికి క్షమాపణ చెప్పినా దాడులకు పాల్పడటం దారుణమని భాగ్యలక్ష్మి అన్నారు.

## స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు కేలండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

పాడేరు,ఫిబ్రవరి3, ప్రభాతవార్త



గ్రామ వార్డు సచివాలయ శాఖ పేరును స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు శాఖగా పేరు మార్చిన అనంతరం సదరు శాఖ ముద్రించిన 2026 వార్షిక కేలండర్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆవిష్కరించారు. సచివాలయ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియచేసారు. జిల్లా గ్రామ సచివాలయాల నోడల్ అధికారి కుమార్, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి జయప్రకాశ్, జిల్లా కోర్డినేటర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## 12న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి



చోడవరం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయా లని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కమిటీ సమావేశం అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజన పథకం రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉండాల్సిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని ఇవి కార్మికుల మెడకు ఉరితాడు వేసినట్టేనని అన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారని కానీ ఈరోజు ఎనిమిది గంటలకు పని దినంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఫిక్స్ ఎంప్లాయిస్ పేరుతో కార్మికులను పర్మినెంట్ చేయకుండా కుట్టిచాగా చెల్లించడం కనీస వేతనాలు అమలు చేయకపోవడం, గ్యారంటీ లేకుండా చేయడంతో పాటు స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఉద్యోగానికి భద్రత లేదని ఆమె అన్నారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం స్కీం వర్కర్లుగా పని చేస్తున్న మహిళలకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ప్రమాదం కల్పించాలని తదితరమాండ్లపై సమ్మెలోకి వెళుతున్నట్టుగా ఆమె అన్నారు. ఈ సందర్భంగా సమ్మె పుస్తకమును సిఐటియు ఆఫీసులో మధ్యాహ్న భోజన కార్మికులు కార్మికులు,శానిటేషన్ కార్మికుల ఆవిష్కరించారు. మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం శ్రీదేవి, కోశాధికారి ఎస్ కే బి బి, ఉమా, లక్ష్మి,శానిటేషన్ కార్మికుల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం జానకి, శివలక్ష్మి, రవి పాల్గొన్నారు.

## రైతులు బీమా పథకాలను తప్పక సద్వినియోగం చేసుకోవాలి

రాంబిల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



రైతులకు ప్రాథమిక వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ కల్పించే బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ ఎరిపిల్లి చిట్టిబాబు కోరారు. స్థానిక పిఎసిఎస్‌లో సభ్యత్వం కలిగి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన హరిపురం గ్రామానికి చెందిన ధూళి లోవరాజు పేరిట మంజూరైన ప్రమాద బీమా రూ.2 లక్షల చెక్కును అతని తండ్రి రామకృష్ణకు మంగళవారం అందజేశారు. చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ రైతులు తప్పకుండా బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, రైతులకు సకాలంలో పంట రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో ఎస్. రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శూలాల సంబరం





(నక్కపల్లి, ప్రభాతవార్త)

పద్మశాలీల కులదైవం శ్రీ భావనాఋషి స్వామి శూలాల సంబర మహోత్సవం ఘనంగా ముగిసింది. పట్టణంలోని పలివెలివెల వీధిలో సాగిన తీర్థంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆచార సాంప్రదాయాలు ప్రకారం శూళాలు ధరించి, నృత్యప్రదర్శనలు చేశారు. యువకులు మొదలుకొని, వృద్ధులు వరకు శూళాలు ధరించి విశిష్టతను చాటుకున్నారు. అన్నివీధులు సంబరంతో కళకళ లాడాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు మంగళవారం తెల్లవారుఝాము వరకు స్వామివారి సేవలో నిమగ్నమయ్యారు. ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో ఈ ఏడాది సంబరాన్ని నిర్వహించడానికి సహకరించిన ఉమ్మడి జిల్లాలు, ఉమ్మడి కోస్తా జిల్లాల నుంచి వచ్చిన పద్మశాలీ కులపెద్దలకు, నక్కపల్లి ప్రజలకు మార్కండేయ స్వామి ఉత్సవకమిటీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రముఖ పూజారి శ్రీపాద పండు లను ఘనంగా సత్కరించారు వీరితోపాటు బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, జిల్లా నాయకులు కోసూరు శ్రీనివాసరావులను సత్కరించారు. స్వామివారిని దర్శించుకోవడం ఎంతో భాగ్యమని వీరు అన్నారు.

## పేకాట శిబిరంపై దాడి.. భారీగా నగదు స్వాధీనం.. కేసు నమోదు

(నక్కపల్లి రూరల్ /అడ్డు రోడ్డు,ప్రభాతవార్త)



మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామ శివారులో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న శిబిరంపై మంగళ వారం సాయంత్రం సిఐ జూరెడ్డి మురళి వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ మల్లేశ్వరరావు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడుల్లో 12 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 73, 670 రూపాయలు నగదు తోపాటు 13 సెల్ ఫోన్లు స్వాధీన చేసుకున్నట్లు తెలిపారు. సీఐ మురళి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసామని ఎస్సై సన్నిబాబు తెలిపారు.

## సూపర్ బజార్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



సూపర్ బజార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, పత్రాల పరిశీలన, స్టాంప్ డ్యూటీ వసూలు విధానాలపై సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ, ప్రయివేటు భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనుసరిస్తున్న విధానాలు, అవలంబిస్తున్న పద్ధతులు, నిబంధనలు తదితర అంశాలపై కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు. సేవల్లో ఎలాంటి జాప్యం జరగకుండా, పారదర్శకంగా అందించాలని అధికారులను ఆదేశించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, నిబంధనల ప్రకారం పని చేయాలని, ప్రతి దరఖాస్తుదారుడికి సమానంగా సేవలు అందేలా చూడాలన్నారు. రికార్డుల నిర్వహణలో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని, సిబ్బంది హాజరు, పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వేచి ఉన్న పౌరులతో మాట్లాడిన కలెక్టర్ సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర, సబ్ రిజిస్ట్రార్ కనకరత్నం, ఇతర అధికారులు ఉన్నారు.

## ఘనంగా నిర్వహించిన శ్రీకృష్ణాంజనేయ తీర్థ మహోత్సవం

(రాంబిల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం గోవిందపాలెం గ్రామంలో శ్రీకృష్ణాంజనేయ తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు శ్రీకృష్ణ ఆంజనేయ స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు, ఉత్సవాల సందర్భంగా పలు ఆట పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు, రాంబిల్లికి చెందిన గొట్టుముక్కల వెంకట జగన్నాథ రాజు(ఇంజనీర్ రాజు) జ్ఞాపకార్థం కుమారులు గొట్టుముక్కల చంద్రశేఖర్ రాజు (విజయబాబు), వెంకట రమణమూర్తి రాజు (చినబాబు) భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు, వాడ నరసాపురం గ్రామస్తులు చోడిపల్లి నవీన్ కుమార్ జ్ఞాపకార్థం తండ్రి దారస్వామి ఆలయం వద్ద ప్రసాద వితరణ పంపిణీ చేశారు,గ్రామ సర్పంచ్ జోగా దేవుడు, మాజీ సర్పంచ్ కిల్లాడ. అప్పారావు, గ్రామ పెద్దలు జోగా చంటి, నానాజీ, ధూళి నరసింగరావు, కిల్లాడ అప్పలరాజు స్వామిని దర్శించుకున్నారు, ప్రధాన రహదారిలో ఉన్న ఈ ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మా టీవీలో నిర్వహించిన రేలా రే రేలా ప్రోగ్రాం విజేత జానకిరామ్ బృందంతో జానపద గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి, స్వర్గీయ జోగా దేవుడు కుమారులు చిరంజీవి మరియు వెంకట్రావు సహాయంతో "ఏంది బాబు సంగతి" అను నృత్య ప్రదర్శన ప్రజలను ఆకట్టుకోనుంది, ఉత్సవాల్లో తప్పెటగుళ్ళు, కోలాటాలు, భజనలు, మొదలగు సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. శ్రీకృష్ణాంజనేయ ఆలయాలు ప్రధాన రహదారిలో ఉండడం వలన ఎ టువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ బాద్యతల స్వీకారం నేడే

అనకాపల్లి,ఫిబ్రవరి 3:( ప్రభాత వార్త)



అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగుదేశం పార్టీ సంస్తాగత నిర్మాణంకు అత్యదిక ప్రాదాన్యత కల్పిస్తుంది.పార్టీని సంస్తాగతంగా మరింత బలోపేతం చేసే చర్యలలో బాగంగా అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం బుదవారం మద్నాహ్నం స్తానిక పెంటకోట కన్వెన్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులుగా బత్తుల తాతయ్యబాబు తిరిగి రెండవ పర్యాయం బాద్యతలు స్వీకరించ నున్నారు.పార్టీ ప్రధాన కార్యదర్శి గా లాలం కాశీనాయుడు ప్రమాణస్వీకారం చేస్తారు. వారు తోపాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చే ఈ కార్యక్రమానికి ప్రధాన అతిదిగా విచ్చేస్తున్న రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అద్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయిస్తారు. పార్టీకి చెందిన జిల్లాలోని ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి లు మాజీ పార్లమెంటు సభ్యులు.మాజీ శాసనమండలి సభ్యులు , మండల పార్టీ అద్యక్షులు ఇతర పార్టీ ముఖ్యనేతలు పాల్గొంటారు.

## వైభవంగా శ్రీ స్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం

గోపాలపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభ నడుమ జరిగింది. సింహగిరిపై వెలసిన స్వామివారి సన్నిధిలో జరిగిన ఈ దివ్య పరిణయ క్రతువు భక్తులకు కన్నుల పండువగా నిలిచింది. దేవస్థానంలో నిర్వహించే ఆర్జిత సేవల్లో అత్యంత విశిష్టమైనదిగా భావించే ఈ నిత్య కల్యాణాన్ని ఆలయ అర్చక స్వాములు పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో, సకల వైష్ణవ సంప్రదాయాలను అనుసరించి నిర్వహించారు. కల్యాణ మండపంలో వేద మంత్రాలు మార్మోగుతుండగా ఉభయ దేవేరులైన శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల సమేతంగా, ఉత్సవమూర్తి అయిన శ్రీ గోవిందరాజస్వామి వారిని మండపంలో దివ్యంగా అధిష్టింపజేశారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో ప్రారంభమైన ఈ క్రతువులోఅర్చక స్వాములు భక్తుల గోత్ర నామాలతో సంకల్పం చేసి అంకురార్పణ గావించారు. అనంతరం స్వామివారికి, అమ్మవార్లకు కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ వంటి వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరి గాయి. మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ అర్చక స్వాములు స్వామి, అమ్మవార్ల శిరస్సుపై జీలకర్ర-బెల్లం (మధుపర్కం) ఉంచిన సుముహూర్తాన భక్తులు భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. మాం గళ్యధారణ ప్రక్రియ అనంతరం, లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ స్వామి వారి తలంబ్రాల వేడుకను కనుల విందు గా జరిపించారు. ముత్యాల తలంబ్రాలు సింహగిరిపై కురుస్తుంటే భక్తులు ఆనంద డోలికల్లో తేలియాడారు. చివరగా మంత్రపుష్పం సమర్పించి, సర్వజన సంక్షేమాన్ని కాంక్షిస్తూ మంగళాశాసనాలు పలికారు.

## తల్లిదండ్రుల కన్నీళ్లకు ఖాకీ భరోసా

**తప్పిపోయిన బాలికను సురక్షితంగా కుటుంబానికి చేర్చిన ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తప్పిపోయిన కుమార్తె కోసం ఆందోళనలో గడిపిన తల్లిదండ్రుల కంట నిండి ఉన్న కన్నీళ్లకు మహారాణిపేట పోలీసులు భరోసాగా నిలిచారు. ఈ నెల ఒకటవ తేదీన బండి పూజిత (14) అనే బాలిక కనిపించట్లేదని ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు స్పందించి, సత్వర చర్యలతో బాలికను సురక్షితంగా గుర్తించారు. ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి, సీసీటీవీ ఫుటేజీలు, స్థానిక సమాచారం ఆధారంగా బాలిక ఆచూకీని గుర్తించారు. బాలిక భయభ్రాంతులకు లోనుకాకుండా మానవీయంగా వ్యవహరిస్తూ కౌన్సిలింగ్ ఇచ్చి, ఆత్మవిశ్వాసం నింపారు.మంగళవారం సురక్షితంగా బాలికను ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. కుమార్తెను క్షేమంగా చూసి తల్లిదండ్రులు భావోద్వేగానికి లోనవుతూ పోలీసుల సేవలను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా మహారాణిపేట పోలీస్ ఇన్స్పెక్టర్ దివాకర్ యాదవ్ మాట్లాడుతూ "చిన్నారుల భద్రత తమ బాధ్యత అన్నారు. సమాచారం అందిన క్షణం నుంచే సమయంతో పోటీపడి పని చేశాం అన్నారు. తల్లిదండ్రులు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదిస్తే, ప్రతి చిన్నారికి ఖాకీ భరోసాగా ఉంటుందని తెలిపారు. సమాజంలో పోలీసులపై నమ్మకాన్ని పెంచే విధంగా ఈ ఘటన నిలిచిందని స్థానికులు పేర్కొన్నారు. చట్టపరమైన బాధ్యతతో పాటు మానవీయ దృక్పథాన్ని ప్రదర్శించిన మహారాణిపేట పోలీసుల సేవలు ప్రశంసనీయం అని అభిప్రాయపడ్డారు.

## ప్రజాధనంతో కార్పొరేటర్లకు బడ్జెట్ గిఫ్ట్ కూపన్లు

**తిరిగి ఇచ్చేసిన సిపిఎం ఫ్లోర్ లీడర్ గంగారావు, జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్**

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

జీవీఎంసీలో ప్రతి ఏటా బడ్జెట్ సమావేశాలు సందర్భంగా కార్పొరేటర్లకు, ఎక్స్ అఫీషియ సభ్యులకు, కొంతమంది అధికారులకు గిఫ్ట్ కూపన్లు ఇవ్వడం ఆనవాయితీగా మారింది. మరో 45 రోజుల్లో పదవీకాలం ముగియనున్న సమయంలో గిఫ్ట్ కూపన్లు ఇవ్వటాన్ని సిపిఎం ఫ్లోర్ లీడర్ బి. గంగారావు, జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వ్యతిరేకించారు. మిగిలిన కార్పొరేటర్లతో పాటు వారికి అందజేసిన 25 వేల రూపాయల విలువ చేసే గిఫ్ట్ కూపన్లను తిరిగి జీవీఎంసీ అదనపు కమీషనర్ ఫైనాన్స్ ఎస్.ఎస్.వర్మ కు అందజేశారు. ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు సేవకులని అటువంటి వారికి ప్రజల సొమ్ముతో గిఫ్ట్ కూపన్లు ఇవ్వటం అంటే ప్రజల నుంచి పన్నులు వసూలు చేసి మరీ సేకరించిన ప్రజాధనాన్ని దుర్వినియోగపరచడమేనని విశాఖ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. తాము కట్టిన పన్నుల సొమ్మును వృధా చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రజాధనం దుర్వినియోగ పరిచే హక్కు లేదని భావిస్తూ 2026 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌కి జివిఎంసి ఇచ్చే గిఫ్ట్ కూపన్లను వీరు తిరస్కరించారు.

## ఉత్తమ సేవా పురస్కారం

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, లంకవానిపాలెం గ్రామానికి చెందిన గ్రామ సెక్రటరీ కె.విశాలాక్షి పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. అలాగే ఐవీఆర్ఎస్ - 100% సాధనకు గాను జిల్లా ఉత్తమ గ్రామపంచాయతీ సెక్రటరీగా కూడా ఆమెకు అవార్డు లభించింది. ఈ అవార్డును జిల్లా గ్రామపంచాయతీ అధికారి సందీప్ చేతుల మీదుగా జనవరి 26 సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా విశాలాక్షి మాట్లాడుతూ ఈ అవార్డులు అందుకోవడానికి సహకరించిన అధికారులకు ముఖ్యంగా లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ వి.దొరబాబుకి, గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. లంకవానిపాలెం గ్రామానికి ఉత్తమ పంచాయతీ అవార్డు ఐవిఆర్ఎస్ అవార్డు రెండూ ఒకేసారి దక్కడం ఇదే తొలిసారి కావడం విశేషమని పేర్కొన్నారు. ఈ అవార్డులు గ్రామానికి గర్వకారణంగా నిలిచాయని, మరింత నిబద్ధతతో ప్రజాసేవ కొనసాగిస్తానని ఆమె తెలిపారు.





## 2500 మట్టి నమూనాల సేకరణ లక్ష్యం

పాచి పెంట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ స్కీం కింద 2500 మట్టి నమూనాల సేకరణ లక్ష్యంగా పాచిపెంట మండలంలో మట్టి నమూనాల సేకరణ చేస్తున్నట్లు ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్ కుమార్ నాయుడు అన్నారు. మండలంలో మంగళ వారం కోస్ట్ వలస గ్రామంలో మట్టి నమూనాల సేకరణ ను వ్యవసాయ అధికారి కె తిరుపతిరావుతో కలిసి పరిశీలించారు. ఐదు సంవత్సరాలపాటు ఈ పథకం అమలవుతుందని ఈ ఐదు సంవత్సరాలలో ప్రకృతి సేద్య పద్ధతుల ద్వారా నేల స్వభావం ఎంతవరకు మెరుగుపడింది భూసారం ఎంత పెరిగింది నేలలో జీవ వైవిధ్యం ఎంత అభివృద్ధి చెందింది తెలుసుకోవచ్చని తద్వారా రసాయన ఎరువులపై భారం తగ్గుతుందని వ్యవసాయం లాభసాటిగా మారాలంటే దిగుబడి పెరగడంతో పాటుగా ఖర్చు కూడా తగ్గాలని ఈ క్రమంలో నేల స్వభావం మెరుగుపడాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. మట్టి నమూనాల సేకరణలో రైతులను కూడా భాగస్వామ్యం చేసినప్పుడే త్వరగా సేకరణ పూర్తవుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రమీల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెట్టపల్లి విద్యార్థులకు 14 బంగారు పతకాలు



చీపురుపల్లి ఫిబ్రవరి 3 ప్రభాత వార్త

చీపురుపల్లి మండలం మెట్టపల్లి పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీలలో బంగారు పతకలను సాధించారు.గ్రామానికి చెందిన జడ్పీ స్కూల్ మెట్టపల్లి విద్యార్థులు మదర్ తెరిసా ఫైన్ ఆర్ట్ అకాడమీ మండపేట ఈస్ట్ గోదావరి జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో పాఠశాల నుండి 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. హార్ట్ మరియు క్రాఫ్ట్ విద్యార్థులు పోటీలలో పాల్గొనగా డ్రాయింగ్ కు సంబంధించి 14 బంగారు పథకాలు, క్రాఫ్ట్ కు సంబంధించి ఒక గోల్డ్ మెడలను విద్యార్థులు సాధించారు. ఈ మేరకు మంగళవారం నాడు పథకాలు సాధించిన విద్యార్థులను డ్రాయింగ్ టీచర్ ఏ, కుమారిని, క్రాఫ్ట్ టీచర్ పి, వేదలక్ష్మిని, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్, శ్రీదేవి, మండల విద్యాశాఖ అధికారి ఆర్, విజయ్ కుమార్ పాఠశాల సిబ్బంది తదితరులు ప్రశంసించారు.

## చీపురుపల్లి.. బొబ్బిలి.. బస్సును పునరుద్ధరించాలి..



చీపురుపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

చీపురుపల్లి నుండి బొబ్బిలి వరకు గతంలో మాదిరిగానే ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. విజయనగరం డిపో నుండి తెల్లవారి 6 గంటలకు చీపురుపల్లి బస్టాండుకు చేరుకొని అక్కడనుండి గరివిడి, గర్భం, బైరిపురం, మెరక ముడుదాం గ్రామాల మీదుగా ఉత్తరావల్లి జంక్షన్ను చేరుకొని అక్కడనుండి తెర్లాం మీదుగా బొబ్బిలి గతంలో ఏర్పాటు చేసిన బస్సు స్థానికంగా ఎంతో మందికి ఉపయోగకరంగా ఉండేది అంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. నాలుగేళ్ల క్రితం చీపురుపల్లి రైల్వే వంతెన నిర్మాణ పనుల కారణంగా ఆ బస్సును రద్దు చేయడంతో ప్రస్తుతం ప్రయాణికులంతా రాజాం చేరుకొని అక్కడనుండి వయా తెర్లాం రాంబద్రపురం మీదుగా బొబ్బిలి చేరుకోవడానికి నానా అవస్థలు గురవుతున్నారు. స్థానికంగా ఉద్యోగ నిర్వహణ, వ్యాపారాలు తదితర కార్యక్రమాలకు బొబ్బిలి ప్రాంతానికి చేరుకునే పలువురు ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారు. ఆర్టీసీ అధికారులు పునరాలోచన జరిపి చీపురుపల్లి నుండి బొబ్బిలి వరకు పల్లె వెలుగు బస్సు ని ఏర్పాటు చేయగలిగితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. చీపురుపల్లి ప్రధాన కేంద్రం నుండి పలు ప్రాంతాలను కలుపుకుంటూ బొబ్బిలి చేరుకునే ప్రత్యేక ఆర్టీసీ బస్సు కారణంగా బహుళ ప్రయోజనాలు కలుగుతాయి అంటూ పలురు అభిప్రాయపడుతున్నారు. స్థానిక నాయకులతో పాటు ఆర్టీసీ అధికారులు కూడా చీపురుపల్లి నుండి బొబ్బిలి వరకు బస్సును ఏర్పాటు చేయుటకు కృషి జరపగలరని పలువురు కోరుతున్నారు.

## సీడ్ క్యాపిటల్ ద్వారా అభివృద్ధి సాధించాలి.. ఏపీఎం అప్పలనాయుడు

చీపురుపల్లి ఫిబ్రవరి 3 , ప్రభాతవార్త



ఆహార పదార్థాల తయారీ కోసం సీడ్ క్యాపిటల్ ద్వారా అప్పు తీసుకున్న లబ్ధిదారులు మరింత అభివృద్ధిని సాధించాలని చీపురు పల్లి మండల సమైక్య వెలుగు ఏపిఎం అప్పలనాయుడు లబ్ధిదా రులకు సూచించారు చీపురుపల్లి మండల సమాఖ్య కార్యాలయం లో మంగళవారం ఆహార పదార్థాలు తయారీ కోసం అప్పు తీసుకున్న లబ్ధిదారులు కి సీడ్ కేపిటల్ ద్వారా 40000 రూపాయలు అప్పు తీసుకున్న లబ్ధిదారులు కి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆహార పదార్థాలను తయారు చేయడంతో పాటు ప్యాకింగ్ నిల్వలను తయారు చేయడం ద్వారా మరిన్ని లాభాలను సాధించగలరని సూచించారు. లబ్ధిదారులు కి అవసరం అయిన సాంకేతిక సహాయం కూడ అందించడం జరుగుతుంది అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అదే విధముగా ఈ పథకంను సక్రమంగా వినియోగించుకున్న వారికి, మరింతగా వారి జీవనోపాదులు అభివృద్ధి చేసుకోవడానికి, జాతీయ మరియు రాష్ట్ర రూరల్ లైవ్లీ హుడ్ మిషన్స్ కలిసి ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ఎంటర్ ప్రైజస్ ద్వారా సబ్సిడీ తో కూడిన రుణాలను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లోమండల సమాఖ్య ఓబి సభ్యులు, సీసీలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.60 లక్షలతో కేదారిలంక - మాలిగడిగూడ రహదారి



కురుపాం, ఫిబ్రవరి4, ప్రభాతవార్త

కురుపాం మండలంలో డోలి మోతలకు స్వస్తి పలుకుతూ రహదారుల అభివృద్ధిలు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు. మంగళవారం కేదారిలంక నుండి మాలిగడిగూడ వరకు నూతనంగా నిర్మించనున్న రహదారికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ రహదారి నిర్మాణానికి రూ.1.60 లక్షల నిధులు మంజూరు చేయగా, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కొబ్బరికాయ కొట్టి రోడ్డు నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి నిర్మాణం పూర్తయితే కేదారిలంక, మాలిగడిగూడ గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభమవుతాయని, అలాగే గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచాలనే ఉద్దేశంతో ఏపి యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు

రామభద్రపురం, ఫిబ్రవరి4, ప్రభాతవార్త



రామభద్రపురం ఎంఆర్సీ వద్ద ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం ఊరి బడిని కాపాడు కుందాం అనే పోస్టర్‌ను ఎంఈఓ 1 తిరుమల ప్రసాద్, ఎంఈఓ 2 పెంటయ్య చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగినది. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ యుటియఫ్ ఈ రోజు ఒక సామాజిక స్పృహ కలిగిన సంఘంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడానికి ఒక రాబోయే 5 నెలల్లో తల్లి తండ్రులను కలిసి వారికి ప్రభుత్వ పాఠశాలల పట్ల, నాణ్యమైన విద్యా అందించే విషయంలో తల్లి దండ్రులకు భరోసా కలిగించడానికి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేరే విధంగా కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు ఉపాధ్యాయులు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కోసం చేపడుతున్న ఈ కార్యక్రమం అభినందనీయమని ఇద్దరు ఎంఈఓలు అభినందిం చడం జరిగింది. జిల్లా నాయకులు శశిభూషణ రావు, చంటి యుటియఫ్ మండల అధ్యక్షులు సుధాకరా రావు, ప్రధాన కార్యదర్శి శంకర రావు,కోశాధికారి వెంకటరావు మండల నాయకులు లక్ష్మి నాయుడు పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు

### మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు -సిమెంట్ రహదారులకు నిధులు మంజూరు

### -త్వరలోనే పనులు ప్రారంభం జేఈ గౌరీశంకర్రావు వెల్లడి



గరుగుబిల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

మండలశీలోని ప్రజా పరిషత్ ఆయా గ్రామాల పరిధిలోని రహ దారులను తారు రోడ్లుగా నిర్మాణం చేపట్టేందుకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు అయ్యాయని మండల ఇంజనీ రింగ్ అధికారి గోపి గౌరీ శంక రావు పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం స్థానిక విలేకరులకు రహదారుల మంజూరుకు సంబం ధించిన వివరాలను మండల ఇంజనీ రింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు తెలియజేశారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని రహదారులు పూర్తిస్థాయిలో మరమ్మతులు గురవడంతో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందన్నారు. దీంతో మండల పరిధిలోని ఆయా గ్రామాల రహదారులను తారు రోడ్లుగా మార్పు చేసేందుకు కురుపాం నియో జకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉద్దవోలు గ్రామము నుంచి గరుగుబిల్లి గ్రామం వరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు తారు రోడ్డు నిర్మాణము నిమిత్తం మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదే విధముగా మరుపెంట గ్రామము నుంచి సాంబన్నవలస గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం నిమిత్తం కోటి 60 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయన్నారు. లఖణా పురం గ్రామం నుంచి గడబవలస గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం నిమిత్తం కోటి 32 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిం దని మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు వెల్లడించారు. తారు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభానికి సంబంధించి కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేసిన అనంతరం ప్రారంభించడం జరుగుతుందన్నారు.

## రాష్ట్ర స్థాయి పరుగు పందెం పోటీల్లో అవంతీస్ విద్యార్థికి రజిత పతకం



గరివిడి ఫిబ్రవరి,3 ప్రభాతవార్త

తిరుపతి ఎస్వి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాల ల స్పోర్ట్స్, గేమ్స్ పోటీల్లో గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం పాలిటెక్నిక్ చదువుతున్న బి.షణ్ముఖన్ 800 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం లో నిలిచి రజిత పతాకాన్ని సాధించారు. మార్చి లో కేరళ లో జరగనున్న జాతీయ పోటీలకు ఈ విద్యార్థి ఎంపికయ్యారు. కాగా తమ కళాశాలకు చెందిన విద్యార్థి రాష్ట్ర స్థాయి పరుగు లో రజిత పతకం సాధించడం పట్ల అవంతి విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మన్, మాజీ మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.జ్ఞాపికను బహూకరించారు.అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కర రావు, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్,వ్యాయామ అధ్యాపకులు శంకర్రావు, హేమ, సోంబాబు తదితరులు విద్యార్థిని అభినందించి క్రీడల్లో ప్రతీఒక్కరూ రాణించాలని వారు ఆకాంక్షించారు.

## వైద్యాధికారులుకు సార్వత్రిక సమ్మె నోటీసును అందించిన సిఐటియు నాయకులు

పాచిపెంట ఫిబ్రవరి 3. ప్రభాతవార్త



పాచిపెంట, జి ఎన్వేట వైద్యాధికారులకు ఆశావర్కర్లుఉ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యం లో ఈనెల 12వ తేదీన సార్వత్రిక సమ్మెపై వినతిపత్రం అంద జేశారు. ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు మంజుల, నిర్మల పి నాగవేని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఆశా వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలి, కనీస వేతనం అమలు చేయాలి ,నాలుగు లేబర్ కోడ్ లనురద్దుచేయాలి పర్మెంటీచేయాలి ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

## పిఎసిఎస్ నూతన డైరెక్టర్ గోవిందరావుకు ఘన సత్కారం



నెల్లిమర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండలంలోని కొండవెలగాడ పీఏసీఎస్ డైరెక్టర్గా నియమితులైన కొండ గుంపాం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు పతివాడ గోవిందరావును ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి లెంక తౌడు, సచివాలయ సిబ్బంది దుస్సాలువతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. గోవిందరావు పిఎసిఎస్ డైరెక్టర్గా నియమితులైన సందర్భాన్ని పరిష్కరించుకొని వారంతా అదే గ్రామంలోని గోవిందరావు స్వగృహానికి మంగళవారం వెళ్లి అభినందించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి సంక్షేమానికి తమ కోటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకు సచివాలయం ఉద్యోగులు పట్టుదలతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపూజీ యువజన సంఘం ప్రతినిధి పతివాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ చట్టాలు వెంటనే రద్దు చెయ్యాలి : ఆశా వర్కర్లు

సాలూరు పిబ్రవరి 3 ప్రభాతవార్త



దేశంలో కార్మిక వర్గాన్ని ఇబ్బంది పెట్టేలా కేంద్ర ప్రభు త్వం తీసుకు వచ్చిన లేబర్ చట్టాలను రద్దు చేయాలని ఏపీ ఆశా సీహెచ్ డబ్ల్యూ సంఘం డిమాండ్ చేసింది. అందులో భాగంగా మంగళవారం మండలంలోని బాగవలస, మామిడి పల్లి,తోణం ఇంకా సాలూరు అర్బన్‌లోని పిపియూనిట్ మెడికల్ డా. శివకుమార్‌కు యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీస్ అందజేసారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం శ్రీను,సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వై నాయుడు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక చట్టాల మార్పు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అలాగే దేశంలోనే స్కీం వర్కర్లు అందరికీ కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని ఇంకా రిటైర్మెంట్ బెనిఫిట్ అలాగే రిటైర్ అవుతున్న వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.కూనేటి సరోజిని శ్రీదేవి త్రివేణి సంధ్య సుహాసిని అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణాభివృద్ధి

### బలిజిపేట మండలం పెదపెంకి గ్రామంలో

### 80 లక్షలతో 18 పక్కా కాలువలకు శంకుస్థాపన

బలిజిపేట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి గ్రామాభివృద్ధికి బాటలు వేస్తూ వస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బలిజిపేట మండలంలోని పెదపెంకి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు 80 లక్షలతో 11 వీధుల్లో 18 పక్కా కాలువల ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో మాట్లాడుతూ పెదపెంకి గ్రామంలో మురుగు కాలువల దుస్థితి వల్ల దోమలు గృహాల్లోకి చేరి ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తున్న అన్నారు. దీని వల్ల ఎక్కువమంది గ్రామ ప్రజలు బోద వ్యాధితో మంచం పట్టారన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెదపెంకి గ్రామంలో సత్వరమే మురుగు కాలువలను ఎత్తు చేసేందుకు నిధులు మంజూరుకు సిఫార్సు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఒకేసారి ఈ 18 కాలువల నిర్మాణ పనులు ప్రారంభించి సత్వరమే పనులు పూర్తిచేయించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కాలినడకన వెళ్లిన ఎమ్మెల్యేకు ఎక్కడికి అక్కడ మహిళలు కుంకుమ తిలకాలు దిద్ది హారతులిచ్చారు. మండల తెదేపా పార్టీ అధ్యక్షులు పెంకి వేణుగోపాల నాయుడు, రాష్ట్ర కొప్పల వెలమ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, నాయకులు, రామ్మోహన్ నాయుడు, పాపినాయుడు, అప్పారావు, ఆర్డబ్ల్యూఎస్ డిఈ హనుమంతరావు, జేఈ పవన్ కుమార్, ఎంపీడీవో వాణిశ్రీ, వివిధ గ్రామాల, పట్టణ టిడిపి నాయకులు, జనసేన, భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

### 80 మంది పశువైద్య విద్యార్థులు రక్తదానం



గరివిడి ఫిబ్రవరి,3 ప్రభాత వార్త

గరివిడి పశువైద్య కళాశాల లో మంగళవారం నిర్వహించిన ఉచిత రక్త దాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఉత్సహం గా 80 మంది పశువైద్య విద్యార్థులు రక్త దానం చేసి తమ సేవాగుణాన్ని చాటుకున్నారు. తరగతులు కే పరిమితమయ్యే విద్యార్థులు రక్త దానం చేసి రక్త దాన ప్రాధాన్యత ను తెలియజెప్పారు. గరివిడి పశువైద్య కళాశాల సౌజన్యం,ఏ పి స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ,గరివిడి పశువు వైద్యకళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పశువైద్య కళాశాల లో జరిగిన ఉచిత రక్తదాన శిబిరం లో 80 మంది విద్యార్థిని,విద్యార్థులు, అధ్యాపకులు ఇతర సిబ్బంది రక్తదానం చేసి స్ఫూర్తి దాతలు గా నిలిచారు. విద్యార్థులు,అధ్యాపకులు నుండి రక్తాన్ని చీపురుపల్లి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. ఝాన్సీ రాణి సేకరించారు.కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను నేతృత్వంలో, ఎన్ ఎస్ ఎస్ అధికారులు డాక్టర్ సి హెచ్ జ్యోతి శ్రీ ,డాక్టర్ ఎస్. గంగునాయుడు, డాక్టర్ వై. స్వాతి ల పర్యవేక్షణలో జరిగిన రక్త దాన శిబిరం లో రక్త దాతలకు అసోసియేట్ డీన్,తదితరులు ప్రశంసాపత్రాలు ప్రధానం చేశారు.కాగా ప్రొఫెసర్లు డాక్టర్ హరికృష్ణ,డాక్టర్ కెవి సుబ్రహ్మణ్యం, డాక్టర్ హరిణి, పరిపాలనా ధికారి డాక్టర్ బి.గిరీష్ బాబు రక్త దానం చేసి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు.విద్యార్థులను పలువురు అభినందించారు.

## విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయాలి..

### ఫుడ్ కమిషన్ సభ్యురాలు..



శృంగవరపుకోట,ఫిబ్రవరి3, ప్రభాతవార్త..

మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు అం దించే మెనూను సక్రమంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి తెలిపారు. మంగళ వారం ఎస్.కోటలోని పలు ప్రభుత్వ హైస్కూల్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ముందుగా ఆమె విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం పథకంలో ఏమైనా లోటు పాట్లు ఉన్నాయా తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ నీరును సక్రమంగా అందిస్తున్నారా లేదా ఇతర సమస్యలు గురించి ఆరా తీశారు. కమీషన్ సభ్యురాలు దేవి మాట్లాడుతూ ప్రతీ స్కూల్లు అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల్లో ఎటువంటి కొరత లేకుండా చూడాలని పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఆమె విద్యార్థులకు నేరుగా భోజనం వడ్డించారు.డీఈవో,జిల్లా ఆహార భద్రత అధికారి నాగూర్ మీరా, తహశీల్దార్ శ్రీనువాసరావు,ఎంఈఓ నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలను సిడిపిఓ పరిశీలన

దత్తిరాజేరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండల పరిధిలోగల దత్తి గ్రామంలో ఉన్న మూడు అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం.రాజేశ్వరి పరిశీలించారు మంగళ వారం అంగన్వాడి కేంద్రాలను ఆకస్మాకంగా సందర్శించారు ముందుగా కేంద్రాల్లో ఉన్న పిల్లలు హాజరు రికార్డులు చూసి పిల్లలతో హాజరు పలికించారు. గర్భిణీ బాలింతలు పిల్లల గ్రోత్ రికార్డులు తనిఖీ చేశారు స్టాక్ రికార్డులు పరిశీలించారు ప్రీ స్కూల్ పిల్లలుతో కొంతసేపు గడిపారు. ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల పనితీరు బాగుండాలని కార్యకర్తలకు సూచించారు సమయానికి కేంద్రాలను తెరవాలన్నారు. సూపర్వైజర్ ఇందిరా భవాని పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25



## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై సమీక్ష.

మెరకముడిదాం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

మండలంలో 29 పంచాయతీల్లో ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్ట నున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై సమీక్ష డిడిఓ హేమ సుందర్ రావు ఆధ్వర్యంలో మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ భవనంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి డిజిటల్ యాప్ లో 38ం ప్రశ్నలతో నివాసుతుల సామాజిక ఆర్థిక విద్య ఆరోగ్య వివరాలను ఆధార్ లింక్ ఈ కేవైసీతో సేకరించే ప్రక్రియ ఈ సర్వే ద్వారా చేయడం జరుగుతుంది అన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యముతో పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించేందుకు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీ చేస్తారని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను తొందరగా పూర్తి చేయాలని డిడివో హేమ సుందర్‌రావు పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లుకు, జేఎల్ఎంలుకు, పంచాయతీలో ఉన్న క్లస్టర్లు వారిగా సమీక్ష నిర్వహించారు. అంతేకాకుండా ఇంటి వద్దకే సేవలు ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సజావుగా అందడం మరియు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డును ప్రభుత్వం జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సర్వేలో ప్రతి ఒక్కరు తమ ఇంటి వివరాలను కచ్చితంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ పట్నాయక్, డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## శేష సాయినాధుని వార్షికోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



మెరకముడిదాం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

మండలంలో సోమలింగాపురంలో శేష సాయినాధుని 21 వార్షికోత్సవ వేడుకలు గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సిరువూరు వెంకటరమణ రాజు (పెదబాబు) మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. శేష సాయినాధుని కి క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు, అన్న సమారాధన కార్యక్రమం చేస్తామని తెలిపారు. భక్తులు యావన్మంది శేష సాయినాధుని దర్శించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



## డిఎఫ్ఓ ఆకస్మిక సందర్శన

మక్కువ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా ఫారెస్ట్ అధికారిని ప్రసూన మంగళవారం దుగ్గేరు బీటును, లొద్ద వాటర్ ఫాల్స్ ను ఆకస్మికంగా సందర్శించారు. దుగ్గేరులో ఉన్న ప్లాంటేషన్ను లొద్దలో జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించారు. పర్యాట కంగా అభివృద్ధి చెందుతున్న లొద్ద వాటర్ ఫాల్స్ వద్ద ఏర్పాటుచేసిన ఫుడ్ బ్రిడ్జిలను, వ్యూ పాయింట్లను చెక్‌పోస్ట్‌లను ఆమె పరిశీలించారు. గురువారం పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి లొద్ద వాటర్ ఫాల్స్ ను సందర్శించే అవకాశం ఉన్నందున ముందుగా ఆమె బ్యూటిఫికేషన్ పనులను నూతనంగా ఏర్పాటుచేసిన రహదారులు పరిశీలన చేశారు. స్థానిక ఫారెస్ట్ సిబ్బంది ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను ఆమెకు వివరించారు.

## నలుగురు వీఆర్వోలుకు పదోన్నతులు

దత్తి రాజేరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

మండలంలోని నలుగురు వీఆర్వోలకు పదోన్నతులు సాధించారని మండల తాసిల్దార్ హరి కిరణ్ తెలిపారు మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో పత్రిక సమావేశం ద్వారా తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాచలవలస గ్రామ సచివాలయంలో వీఆర్వోగాపని పనిచేసిన కర్రీ భానుకి గడసాశీ గ్రామ సచివాలయంలో వీఆర్వోగా పనిచేసిన అగురుతల్లి.రాము చిన్నకాద పెదకాద గ్రామ సచివాలయంలో విఆర్వోలుగా పనిచేసిన భవాని సత్యవతి పదోన్నతులు పొందారని తెలిపారు.

## ఇంటర్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో సత్తా చూపిన ఎల్‌కోట శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియశీ స్కూల్ విద్యార్థులు

లక్కవరపుకోట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త)



లక్క వరపు కోట మండల కేంద్రం విశాఖ అరకు ప్రధాన రహదారి ప్రక్కన గల శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విశాఖపట్నం మెట్రో సిటీ లో గల స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో జనవరి 30,31 అలాగే ఫిబ్రవరి 1వ తేదీలలో నిర్వహించిన 9వ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో విజయనగరం జిల్లా నుంచి పాల్గొని కాంశ్య పథకం సాధించి తమ సత్తా చాటారు ఈ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు పాల్గొనగా వీరికి కటావిభాగంలో బ్రాంజ్ మెడల్ వచ్చింది ఆని. విద్యార్థులు శుభం కుమార్ 5 వ తరగతి మరియు లక్ష్ దీప్ సింగ్ 3వ తరగతి చదువుతున్నారు ఆని తెలిపారు పాఠశాల డైరెక్టర్ .విలాసిన్ విద్యార్థులను మంగళవారం పాఠశాల లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లోడైరెక్టర్ విలా సిన్ తో పాటు కరెస్పాండెంట్ విష్ణు , ప్రిన్సిపాల్ రాజీవ్ తదితరులు అభినందించారు ,చీఫ్ కోచ్. లక్ష్మణరావు ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ రిఫరీగా వ్యవహరించారు. ఆని ఈ పోటీలలో మొత్తం 10 దేశాలకు చెందిన కరాటే క్రీడా కారులు పాల్గొన్నారు ఆని ఇంతటి గట్టి పోటీలలో తమ స్కూల్ విద్యార్థులు పథకం సాధించి స్కూల్ కి జిల్లా కి మంచి పేరు తేవడం ఆనందం గా ఉందని డైరెక్టర్ అలాగే కరెస్పాండంట్ లు తెలిపారు తమ పాఠశాలలో ఉత్తమ విద్యా విధానం తో పాటు ఎక్స్ట్రా కర్రీక్యూలర్ ఆక్టివిటీస్‌కి ప్రాధాన్యత ఇస్తూ శారీరక మానసిక వికాసంకి ఉపయోగ పాడే ప్రణాళికలతో బోధన చేస్తున్నట్టు వారు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులకు పథకం సాధించేలా తయారు చేసిన కరాటే కోచ్‌ని అభినందించారు.



## ఆరోగ్య సేవలు ప్రజలకు చేరువ చేయాలి

కొమరాడ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ప్రతి ఆశ కార్యకర్త ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలని డిఐఓ విజయమోహన్ అన్నారు మంగళవారం కొమరాడ పీహెచ్సీలో నిర్వహించిన ఆశా దే సందర్భంగా ఆశా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం డిఐఓ విజయమోహన్ పలు సూచనలు చేశారు .నేషనల్ డి వార్మింగ్ డే ఆన్ ఫిబ్రవరి 17 కోసం పిహెచ్సి పరిధి పరిధిలో ఉన్న అందరి పిల్లలకి ఆల్బెండజోల్ టాబ్లెట్ వేసుకునేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఆశలకి గర్భిణీ సేవలను పూర్తిస్థాయిలో గ్రామంలో అవగాహన పరచాలని చెప్పారు. పీహెచ్సీలో అన్ని రిజిస్టర్స్‌ను పరిశీలించారు. కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ దేవేంద్రకు పలు సూచనలు చేశారు.

## వజెన్ బిల్డింగ్‌పై శిక్షణ...



కొత్తవలస ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

కొత్తవలస మండల వెలుగు కార్యాలయంలో ఎ.పి.మ్. వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులకు విజన్ బిల్డింగ్పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో పి ఎమ్ మాట్లాడుతు..వ్యక్తిగత కుటుంబం, గ్రామ సంఘం పరంగా మార్పు అంశాలను, కలలను క్రోడీకరించుట, ఉపయోగాలు, మార్పు సిద్ధాంతం చిత్రపటం ద్వారా వివరణ, బాటిల్ గేమ్ – విలువలు ప్రదర్శన ద్వారా విజన్ బిల్డింగ్‌లో శిక్షణ జరిగింది. శిక్షణకార్యక్రమంలో లక్ష్యం ఏర్పాటు ప్రాధాన్యత గురించి మాట్లాడుతూ గ్రామాల్లో కుటుంబాల వద్ద అభివృద్ధి ఏ విధంగా ఉంది, ఇంక ఏ మైనా మార్పు చేసినట్లయితే ఎటువంటి మార్పు జరిగినది అని దానిని విశ్లేషణ చేసి గ్రామ సంఘాలలో జుజ సభ్యులను అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు ప్రసన్న, సి సి లు అప్పలస్వామి, భారతి, అప్పలనాయుడు, పద్మావతి, విఓఏ లు పాల్గొన్నారు.

## మారు జాతరకు పోటెత్తిన భక్తులు

### అమ్మవారిని దర్శించుకున్న శాసనసభ్యులు -అమ్మవారి దర్శనానికి క్యూలైన్లో బారులు తీరిన భక్తులు

మక్కువ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రాష్ట్ర గిరిజన జాతర సంబర పోలమాంబ అమ్మవారి మారు జాతరకు మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. మొదటివారం కు ఏమాత్రం తక్కువ లేకుండా మారుజాతరకు అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. చదురు గుడి వనం గుడిల వద్ద భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహక అధికారి బి శ్రీనివాసరావు ఏర్పాట్లను చేశారు. పోలీస్ బందోబస్తు జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏ ఎస్ పి వి మనీషా రెడ్డి పోలీసు బందోబస్తును ఏర్పాట్లను పరిశీలించారు. పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నైదాన చిన్న తిరుపతిరావు ఆలయ సిబ్బంది విజయ్ చంద్రకు వేద మంత్రాలతో స్వాగతం పలికి అమ్మవారి ఫోటోను ప్రసాదాలను బహూకరించారు.

## భక్తిశ్రద్ధల మధ్య రాధాకృష్ణుల వార్షిక వేడుకలు



కొత్తూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : మండలంలోని కల్లెమ్మ పంచాయతీ పరిధిలోని మాసింగి గ్రామంలో వెలసిన శ్రీ రాధాకృష్ణ స్వామి వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. భక్తిశ్రద్ధల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మరియు బోర శ్రీరాములు హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న వారికి గ్రామస్తులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా లోతుగెడ్డ మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల మధ్య ఐకమత్యం, శాంతి నెలకొంటాయని పేర్కొన్నారు. స్వామివారి కృపాకటాక్షాలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ వారు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. లోతుగెడ్డ ఇందిరారామ్, పడాల వెంకటకృష్ణ, బుడ్డ ఆదినారాయణ, టొంపల వెంకట్రావుతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## తులసమ్మ లగేజ్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: తులసమ్మ లగేజీ ఆటో యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ప్రెసిడెంట్‌గా ఉప్పాడ ధర్మరాజురెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా మరిడి వాసు, నీలాపు సత్యం (సెక్రటరి) ఉమ్మడి ఢిల్లీరావు (జాయింట్ సెక్రటరీ) ఇసురు గిరిధర్ (క్యాషియర్)లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా కాళ్ళ బైరాగి, సుగ్గు ఛత్రపతిరెడ్డి, దాడి శ్యామ్, దోబ జోగారావు (జగన్), ఫైల బయరాం, నరసింగ్ బేహరాలను నియమించారు. నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్ అభినందించారు.

## నడవలేని రోగులకు అందుబాటులో వీల్ చైర్లు

**-ఏరియా ఆసుపత్రి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**



సీతంపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: సీతంపేట ఏరియా ఆసుపత్రికి వచ్చిన నడవలేని రోగులకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆస్పత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులు గంటల తరబడి క్యూలో నిలబడకుండా బెంచీలు ఏర్పాటు చేయాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవకుల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. వార్డులను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. గిరిజన ప్రాంతాల్లో మాతా శిశు మరణాలు తగ్గించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యులకు సూచించారు. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని, అత్యవసర కేసులను వెంటనే స్పందించి చికిత్స అందించాలని స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావు, ఆర్ఎంఓ డాక్టర్ డి.శ్రీనివాసరావు, ఏపీ ఓ చిన్న బాబు, డిడి అన్నదొర, తహసిల్దార్ శ్రీకన్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని దేవుడు క్షమించినా ప్రజలు క్షమించరు

**-జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్**



ఆమదాలవలస, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ప్రభుత్వ హయంలో శ్రీవారి లడ్డు తయారీలో నెయ్యికి బదులు రసాయానాలతో కూడిన సింథటిక్ కలిగిన నెయ్యి తయారు చేసి కల్తీ లడ్డూలను తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వైసీపీ నాయకులు వ్యవహరించిన తీరును ఖండిస్తూ జనసేన పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన టీటీడీ స్వామివారి లడ్డుప్రసాదం కల్తీ చేసి, అక్రమ సంపాదన లక్ష్యంగా, హిందువుల పవిత్రతను దెబ్బతీసే విధంగా రసాయనంతో కూడిన నెయ్యి సరఫరా చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల సిట్ దర్యాప్తులో లడ్డు తయారీలో పూర్తిగా నెయ్యిని వినియోగించలేదని కుండబద్దలు కొట్టినట్టు చెబుతున్నప్పటికీ, వైసీపీ శ్రేణులు దీన్ని తప్పుదోవ పట్టించేందుకు రాష్ట్రంలో అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, కుల, మత పరమైన విద్వేషాలను కలిగిస్తూ ప్రజలను మభ్యపెడు తున్నారని వాపోయారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పేదలకు చేసిన పాపాలకు ఫలితంగా 150 యొక్క సీట్ల నుండి 11 సీట్లకు దిగజారి పోయారని అన్నారు. రాష్ట్రంలో వైసిపి చేస్తున్న దిగజారుడు రాజకీయాలను ప్రజలంతా గమనిస్తున్నారని, దేవుడు క్షమించినా ప్రజలు క్షమించరని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఇన్‌చార్జ్ కణితి కిరణ్ కుమార్, నరసన్నపేట ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పాత్రుని పాపారావు, భూపతి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



కంచిలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కేసరిపడ ఆర్ఎస్‌కె పరిధి ఎక్కల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భూసార పరీక్షల యొక్క ఉపయోగాలు, మట్టి నమూనాల సేకరణ విధానం, ఈ పంట యొక్క ఉపయోగాలను సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు టి.భవాని శంకర్ పర్యవేక్షణలో రైతులకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి తెలియజేయడం జరిగింది. 2025-26 సంవత్సర కాలానికి మట్టి నమూనాల సేకరణ లక్ష్యం 1696 గా నిర్ణయించడం వలన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ముందుగా నిర్ణయించిన రైతుల పొలాల్లో జియో కో ఆర్డినేట్స్ ద్వారా క్యూఆర్ కోడ్ ఉపయోగించి మట్టి నమూనాలు ఆన్లైన్ లో నమోదు చేసి సేకరించిన నమూనాలను మట్టి పరీక్ష కేంద్రం ఆముదాలవలసకి పంపించవలసి ఉంటుందని తెలిపారు. ప్రతి రైతు తమ యొక్క పంటను ఈ పంటలో నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న రైతులకు నమోదు వివరాలు మూడు సార్లు సూక్ష్మ సందేశాల రూపంలో పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ పంట వెబ్ లింక్ ద్వారా ఈ పంట నమోదు వివరాలు పరిశీలించుకోవడంతో పాటు ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్లే స్టోర్ ద్వారా ఏపీఎఐఎంఎస్ అనే రైతు యాప్ పొందిన యెడల వ్యవసాయ సమగ్ర సమాచారాన్ని తెలుసుకోవచ్చని మరియు కిసాన్ డ్రోన్ యాప్ ద్వారా డ్రోన్ సేవలు సులభంగా పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కొంకేన సురేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఫీల్డ్ మాస్టర్ ట్రైనర్ శివానందం, వీఏఏ సంగీత, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మాటలే భవిషత్‌కు బాటలు పెంచాలి



కంచిలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త మండలం బూరగాం గ్రామం ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధించి పది సంవత్సరాల కష్టాలను తీర్చిదిద్దేందుకు అనేక మెలకువలతో కూడిన అంశాలను బోధించి వెనుకబడిన విద్యార్థులకు సైతం ఉత్తీర్ణత చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రమించి ఉన్నత విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయులకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఉద్దేశంతో ఈ వీడ్కోలు సభ జరుపుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు చివరి సందేశాలను భయాన్ని పోగొట్టే విధంగా సందేశాలను ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు ఆకట్టుకున్నారు. 90 శాతం దాటిన విద్యార్థులకు బహుమతులు ప్రకటింపజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రోజా రాణి, కాంతారావు, చలపతి, నిరంజన్, సోమేష్, ఎంవి రమణ, గణేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రాష్ట్రంలో శాంతి భద్రతల విఘాతం కలిగిస్తున్న తెలుగు దేశం పార్టీ గూండాలపై చర్యలు తీసుకోవాలని ఇచ్ఛాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఇచ్ఛాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఫిర్యాదు చేసారు. అనంతరం వైకాపా శ్రేణులు బస్టాండులోని రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆంధ్రప్రదేశ్‌లో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నిర్మూలించాలని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని పునరుద్దరించాలని నినాదాలు చేసారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బి.సి విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట ఎంపిపిలు బోర పుష్ప, పైల దేవదాసురెడ్డి, ఎన్.దాసు, కవిటి ఎంపిపి ప్రతినిధి, కవిటి మండల పార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాశ్, సోంపేట జడ్.పి.టి.సి తడక యశోద జోగారావు, ఇచ్ఛాపురం, సోంపేట మండల పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖరరెడ్డి, శిలగాన భాస్కరరావు, జిల్లా వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ఉలాల భారతి దివ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక దేవరాజు (సంతు), వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, ఇచ్ఛాపురం నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు నర్తు ప్రేమ్ కుమార్ జిల్లా పార్టీ ప్రతినిధులు రామపత్ని చిట్టిబాబు, బుద్దాన శ్రీకృష్ణ, పొడుగు కామేశు, ఆశి పురుషోత్తం, రాష్ట్ర మున్సిపల్ విభాగం కార్యదర్శి సుగ్గు ప్రేమ్ కుమార్, రాష్ట్ర ఎస్.సి విభాగం కార్యదర్శి సల్ల దేవరాజు, క్రిస్టియన్ మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి ప్రత్తి అన్వేష్, మాజీ సోంపేట ఎ.ఎం.సి చైర్మన్ బదకల మోహనరావు, మాజీ జడ్.పి.టి.సి దక్కత నూకయ్య రెడ్డి, మాజీ ఎంపిపి కారింగి మోహనరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, దుర్గాశి ధర్మారావు, సర్పంచ్‌లు కారింగి త్రినాథరెడ్డి, నర్తు వరప్రసాద్, పలికల జయరాం, కొనపల సురేష్, ఇసురు తులసీ రాం, నీలాపు సారథి రెడ్డి, ఇచ్ఛాపురం వైస్ ఎంపిపి దువ్వు వివేకానంద రెడ్డి, ఎంపిటిసి ప్రతినిధి పిట్ట విశ్వనాథం, సాలిన గాంధీ, ఆశి కృష్ణారెడ్డి, నర్తు భానోజీరావు, యలమంచి నీలయ్య, అనపాన శ్రీరాం రెడ్డి, సప్ప వంశీ, సాడి జయరాం, బదకల భాస్కరరావు, నగిరెడ్ల చిరంజీవి, తలగాన తిరుపతి, లడ్డు కేశవ మహాపాత్రో, బాకి లక్ష్మీనారాయణ, జుత్తు కామేశు కార్యకర్తలు ప్రతినిధులు పాల్గొన్నారు.

## రేణుకను ఆశీర్వదించిన మండల నాయకులు



వీరఘట్టం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : మండలంలోని కొట్టుగుమడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త గురాన శంకరరావు, మోహిని దంపతుల ముద్దుల కుమార్తె రేణుక (లాస్య) పుష్పాలంకరణ వేడుకలు మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మండలంలోని కూటమి నాయకులు భారీగా హాజరై రేణుకను ఆశీర్వదించారు. బాగా చదువుకొని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుతూ వారంతా దీవించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, సీనియర్ తెలుగుదేశం నాయకులు పొన్నాడ నాగేశ్వరరావు, వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తూముల రమేష్ , నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్ తో పాటు కూటమి నాయకులు మత్స వెంకటరమణ, శశిభూషణరావు, జంపు శేఖర్, చుక్క శ్రీనివాసరావు, కొంచాడ రామకృష్ణ, వారాడ భాస్కరరావు, వారాడ పారినాయుడు, గుణుపూరు వెంకట నాయుడు, జనసేన జానీ, ఉదయాన మన్మథరావు, ఆవాల రాము, ఉదయాన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా 'చింతాడ'



ఆమదలవలస, జనవరి 3 (ప్రభాతవార్త) కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్క రైతుకు అందే విధంగా తన శక్తివంచన లేకుండా పని చేస్తానని కిషన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతాడ అప్పారావు అన్నారు. మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చింతాడ అప్పారావు మాట్లాడుతూ రైతే రాజు అనే నానుడిని నరేంద్ర మోడీ చేతల్లో చూపిస్తున్నారని, రైతులకు అవసరమైన ప్రతి ఒక్క దానిని మోడీ రైతులకు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. శ్రీకాకుళం జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా బాధ్యత ఇచ్చినందుకు గాను భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావుకు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కిల్లి లక్ష్మణరావు, పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావుకు, సహకరించిన బిజెపి జిల్లా పెద్దలందరికీ చింతాడ అప్పారావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రవికుమార్



సరుబుజ్జిలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త మండలంలో లోద్దల కాగితపల్లి గ్రామంలో మంగళవారం భూమి యాజమాన్యపు హక్కులు కల్పిస్తూ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస ఎమ్మెల్యే మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన రైతులకు భూమి యాజమాన్యపు హక్కు పత్రాలు, పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ గత సైకో వైసీపీ ప్రభుత్వంలో రైతులు పాస్ పుస్తకాలపై జగన్ రెడ్డి పబ్లిసిటీ ఇచ్చి తన బొమ్మలతో వందల కోట్లు ప్రభుత్వ ధనం నాశనం చేశాడని అన్నారు. రైతుకు భూమిపై స్పష్టమైన హక్కు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. భూమి సంబంధిత సమస్యల వల్ల సంవత్సరాల తరబడి రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులకు ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు శాశ్వత పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. భూమి హక్కులు కేవలం పత్రాలు కాదు – రైతుకు భరోసా, భవిష్యత్తుకు భద్రత అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యం, మండల అధ్యక్షులు అంబల్ల రాంబాబు, పల్లి సురేష్, కూన గణపతిరావు, పైడి మురళీమోహనరావు, నూక కోటేశ్వరరావు, మండల తహసిల్దార్ మధుసూదన్ రావు, ఎంపీడీవో ఎం.పావని,స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సూర్యనారాయణ స్వామి రథం కోసం రూ.లక్ష విరాళం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామంలో నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం కోసం పలువురు దాతలు ముందుకొచ్చి తమ వంతు సాయం అందిస్తున్నారు. దాదాపు రూ 60లక్షల తో నిర్మాణం చేపట్టిన ఆలయం కోసం ఇప్పటికే పలువురు దాతలు ముందుకొచ్చి కమిటీ సభ్యులకు రూ.30 లక్షలు ధన, వస్తూ రూపంలో సాయం అందించగా, తాజాగా సంతబొమ్మాళి గ్రామానికి చెందిన కొన్న నాగ భూషణ రావు స్వామి రథం కోసం లక్ష రూపాయలు కమిటీ అధ్యక్షులు పప్పు రాజుకు అందించారు. ఓఎన్జిసి కంపెనీలో పని చేస్తున్న కొన్న రాములు కుమారుడు నాగభూషణరావు తను తల్లి స్వర్గీయ కొన్న కన్నమ్మ జ్ఞపకార్థం లక్ష రూపాయలు విరాళంగా అందించారు. తాను పుట్టి పెరిగిన గ్రామంపై ఇంతటి ప్రేమాభిమానాలు చూపించినందుకు వారికి శ్రీ సూర్యమారుతీ సేవాసంఘం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఆ సూర్యభగవానుని ఆశీస్సులు ఆ కుటుంబానికి సదా ఉండాలని ఈ సందర్బంగా వారు కోరారు.

## లోపాలు తెలుసుకునేందుకు మట్టి నమూనాలు సేకరించడం జరుగుతోంది



పాతపట్నం, ఫిబ్రవరి 3 ప్రభాతార్త: మండలంలోని గంగువాడ గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి కే.సింహాచలం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ సంవత్సరానికి గాను 16 వందలు మట్టి నమూనాలు సేకరించి వాటి లోపాలను తెలుసుకునేందుకు ఆముదాలవలస పరీక్ష కేంద్రానికి పంపిస్తామని, వచ్చిన ఫలితాలను సకాలంలో రైతులకు అందించి లోపాలకు అనుగుణంగా ఎరువులు యాజమాన్యం చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా మట్టి నమూనాలను సేకరించేటప్పుడు రైతులకు ఏ పొలంలో పంట సరిగా లేదు అనిపిస్తే ఆయా పొలాల నుంచి మట్టి నమూనాలు సేకరించే విధంగా చూడాలని కోరారు. అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న పంట నమోదులో పంట వేసిన రైతు వివరాలు సరిగా నమోదు అయ్యాయో లేదో కూడా స్థానిక రైతు సేవా కేంద్రం ద్వారా తెలుసుకోవాలని సూచించారు. ఆరుతడి పంటలపై రైతులు మరింత కృషి చేసి ఆర్థిక సుస్థిరత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గంగాధర్, గిరి ధర్మారావు, మధుసూదన రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు మహేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వ్యాపారులంతా బాధ్యతగా వ్యవహరించాలి : డెప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్



రణస్థలం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : వ్యాపారులంతా రోడ్డుపై చెత్త వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని రణస్థలం డెప్యూటి ఎంపీడీఓ ప్రసాద్ కోరారు. మంగళవారం మండల కేంద్రం జేఆర్‌పురం జాతీయ రహదారికి ఇరువైపుల షాపుల యజమానులతో ఆయన మాట్లాడారు. ఫ్లైఓవర్ల పనులు జరుతున్నందున సర్వీస్ రోడ్డుపైనే రాకపోకలు సాగుతున్నాయని వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని సూచించారు. పంచాయతీ ఆదేశాలను ధిక్కరించి బాధ్యత రహితంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన వ్యాపారులకు హెచ్చరించారు. ఈయనతో పాటు జేఆర్‌పురం పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, శానిటేషన్ మేస్త్రి వి.పాణికుమార్ ఉన్నారు.

**ప్యారులంతా లైసెన్స్ ఫీజు చెల్లించాలి :**

మండల కేంద్రంలో వ్యాపారులంతా పంచాయతీ కార్యాలయం లైసెన్స్ ఫీజు చెల్లించాలని డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్ తెలిపారు. పంచాయతీశాఖ ఆదేశాలను ప్రతీ వ్యాపారి తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించని యెడల జరిమానాతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని అందువలన సకాలంలో లైసెన్స్ ఫీజులు చెల్లించి గ్రామ పంచాయితీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## వైసీపీ నేతలపై దాడులు అప్రజాస్వామికం : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి రాంబాబు, భూమన కరుణాకర్ రెడ్డి, విడదల రజిని, బ్రహ్మనాయుడు, జోగి రమేష్‌లపైన నీచమైన ఆలోచనలు కొనసాగిస్తూ దాడులకు తెగబడుతూ ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యను సృష్టించడానికి, మరొపక్క వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అప్రతిష్టపాలు చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ముఖ్యమంత్రి మరియు కూటమి నేతలు చేసిన అబద్ధపు ఆరోపణలపైన మరియు పోస్టర్లపైన ఎవరి పేరు లేని వైనం, ప్రింటింగ్ సంస్థ పేరు లేకపోవడం, ఎవరు ఈ ఫ్లెక్సీలను ఆయా ప్రదేశాలలో ఏర్పాటు చేశారో తెలియని పరిస్థితులలో అబద్దపు ప్రచారం చేసిన కూటమి నేతలపైన మరియు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పాతపట్నం పోలీస్ స్టేషన్లో రెడ్డి శాంతి నాయకులతో కలసి ఫిర్యాదు చేశారు.

## టిడ్కో గృహాల నిర్మాణాలను పరిశీలించిన కమిషనర్ రామచంద్రరావు



రాజాం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త రాజాం మండలం పరిధిలో ఉన్న కంచరం దగ్గరలో గల టిడ్కో గృహాలను సందర్శించడం జరిగింది. అసంపూర్తిగా ఉన్న గృహాలను పూర్తి చేయడం కోసం, లబ్ధిదారులు మెటీరియల్ తీసు కొని వెళ్లడానికి మరియ వాళ్ల రాకపోకలు జరుగుటకు వీలుగా జెసిబీ సహాయం తో రహదారిని ఏర్పాటు చేయించారు.

# శ్రీకాకుళం వార్త



## సచివాలయాలలో మెరుగైన సేవలు అందివ్వాలి



కవిటి, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) స్వర్ణ గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ విప్ క్యాంపు కార్యాలయంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం సంబంధించి స్వర్ణ గ్రామ పంచాయతీలకు ప్రింటర్లను అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించవలసిన బాధ్యత స్వర్ణ గ్రామ పంచాయతీలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కవిటి ఎంపీడీవో ఎల్.త్రినాథ్, ఏవో శ్రీనివాసరెడ్డిలతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలు ముస్తాబు కావాలి



సీతంపేట, జనవరి 3 ప్రభాతవార్త : పాఠశాల పరిసరాలు ముస్తాబు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యా ప్రమాణాల పెంపునకు మరింత కృషి చేయాలని పది పరీక్షల్లో శత శాతం ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఎంఈఓలు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాల్లో ఎలాంటి లోపాలు ఉండరాదని, ఏవైనా సమస్యలుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, ఎంఈఓ ఆనందరావు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం ఆశాల ఆవేదన

**-వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కోసం పోరుబాట ..ఖురిగాం పీహెచ్‌సీ వైద్యులకు సమ్మె నోటీసు అందజేత**



కొత్తూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆశా వర్కర్లు మరోసారి పోరుబాట పట్టారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నట్లు ఏపీ ఆశా వర్కర్ల యూనియన్ ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం కొత్తూరు మండలం ఖురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పెద్దిన ప్రసన్న కుమార్‌కు యూనియన్ నాయకులు సమ్మె నోటీసును అందజేశారు. యూనియన్ నాయకులు కె.జ్యోత్స్న, ఎస్.గౌరమ్మ, పి.జయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసించారు. ప్రభుత్వం తక్షణమే ఆశా వర్కర్ల వేతనాలను పెంచి, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, విధి నిర్వహణలో ఉన్న వర్కర్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ఉద్యోగ భద్రత కల్పిస్తూ కార్మిక హక్కులను రక్షించాలని డిమాండ్ చేస్తూ, దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఈ పోరాటంలో ఆశా వర్కర్లందరూ స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు జగదాంబ, లక్ష్మి, సుశీలమ్మ, రమణమ్మ, పద్మ, నిర్మల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కళాకారునికి బాసటగా లావణ్య రెడ్డి



కవిటి, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) అనారోగ్యంతో బాధపడుతున్న తోటి కళాకారునికి బాసటగా నిలిచింది ఇచ్ఛాపురం కళాకారుని లావణ్య రెడ్డి. మండలం నెలవంక పంచాయతీ బైరెడ్ల పుట్టుక గ్రామానికి చెందిన బైరెడ్ల రాజారావు కళాకారుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పరిస్థితిని తెలుసుకున్న తోటి కళాకారులు స్పందించారు. ఇచ్ఛాపురం చెందిన తోటి కళాకారిణి లావణ్య రెడ్డి రాజారావుకు బైరెడ్ల పుట్టుక గ్రామానికి వెళ్లి ఆర్థిక సహాయంతో సరిపడే నిత్యావసర వస్తువులను అందించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి గానకలాసంతి సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీఎంకు అంబటి బహిరంగ క్షమాపణ చెప్పాలి : రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాము



రణస్థలం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త వైసీపీ నేత అంబటి రాంబాబు తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై ఆయన మండి పడుతూ ఆయన ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకుగాను ఆయన వెంటనే బహిరంగంగానే సీఎం చంద్రబాబు నాయుడుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా దూషించే వారికి, దోసిపెట్టే వారికి మనుగడ ఎదుగుదల అనే సంస్కృతిలో వైసీపీ వాళ్ళు ఉన్నారని మండిపడ్డారు. బాధ్యతాయు తమైన పదవుల్లో ఉన్నవారు సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడడం సరికాదని రాము హితవు పలికారు.

## వ్యవసాయ సాగులో మెలుకువలు పాటించండి : ఏవో జక్కు సౌజన్య



వీరఘట్టం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : వ్యవసాయం సాగు చేయడంలో రైతులు మెలుకువలు పాటించాలని మండల వ్యవసాయశాఖ అధికారి జక్కు సౌజన్య అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని బిటివాడ, రేగులపాడు గ్రామాలలో నిర్వహించిన సమావేశాలలో ఆమె పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ, అనుబంధ శాఖలైన పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖల పథకాలను రైతులకు ఈ సందర్భంగా వివరించారు. ఫీల్డ్ విజిట్ లో భాగంగా వరి మొక్క జొన్న మినుము పంటలను స్వయంగా చూసి రైతులకు సలహాలు సూచనలు అందించారు. వరిలో రబీ సీజన్లో జింక్ లోపం ఎక్కువగా ఉన్నట్లు గమనించమన్నారు. దీనికిగాను చిలేటేడ్ జింక్ 12 ఈ డిటిఏను ఎకరాకు 100 గ్రాములు చొప్పున పిచికారి చేయాలని ఆమె సూచించారు. దీనితోపాటు కాండం తొలుచు పురుగు అధికంగా ఉన్నట్టు గుర్తించగా దీనికిగాను కాటాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రామ్స్ పర్ లీటర్ చొప్పున మొక్క తడిచే విధంగా పిచికారి చేయవలసిందిగా రైతులకు సూచించడం జరిగిందన్నారు. గ్రామ వెటర్నరీ అసిస్టెంట్లు వీఏఏలు గ్రామ పెద్దలు, అగ్రికల్చర్ ఆఫీసర్, రైతులు పాల్గొన్నారు.

## రంకిణి గ్రామంలో 400 కోళ్లకు కొక్కెర తెగులు టీకాలు : డాక్టర్ అనిల్



పాతపట్నం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: న్యూకాజిల్ అనే వైరస్ వల్ల కోళ్లలో వచ్చే కొక్కెర తెగులు వ్యాధి రాకుండా మంగళవారం టీకాల కార్యక్రమాన్ని మండలంలోని రంకిణి గ్రామంలో కొరసవాడ పశు చికిత్సాలయం పశువైద్యాధికారి అనిల్ నిర్వహించారు. కొక్కెర తెగులు వ్యాధి వల్ల కోళ్లలో ఆకుపచ్చని విరేచనాలు, మెడ తిరగడం, శ్వాసకోస ఇబ్బందులు కలిగి అధిక మరణాలు సంభవిస్తాయని, వ్యాధి రాకుండా టీకాలు వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రంకిణి సర్పంచ్ బి సింహాచలం, పశు వైద్య సిబ్బంది స్వరూప, యశ్వంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం వినతి



కంచిలి, ఫిబ్రవరి 3 ప్రభతవార్త: కంచిలి మండలంలో 31 పంచాయతీలలో విద్యుత్ సమస్యలు కోసం కంచిలి మండల ఏఈతో టీడీపీ కంచిలి మండలం అధ్యక్షులు మాదిన రామారావు, ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, సర్పంచ్ జగబంద్ దోలాయి చర్చించి సమస్యలు పరిస్కారం చెయ్యాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏఈ స్పందించి తప్పకుండా నేను సర్వే చేసి సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంకి వివిధ పంచాయతీల నుండి వచ్చిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

